


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం | 7 మే 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 194

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ శుద్ధ దశమి మ.12.38, పుబ్బ రా.8.21 వరకు, వర్జ్యం తె.4.06 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.30 నుంచి 12.21 వరకు



## ఉగ్రదాడి గురించి మోడీకి ముందే తెలుసు

● దాడి గురించి ఇంటెలిజెన్స్ నివేదికలు ఉన్నాయి ● కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి గురించి ప్రధాని నరేంద్రమోడీకి ముందే సమాచారం ఉందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీకి మూడు రోజుల ముందే ఇంటెలిజెన్స్ సమాచారం ఉందని, ఆ తర్వాత ఆయన జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి తన పర్యటనను రద్దు చేసుకున్నారని మంగళవారం ఆరోపించారు.

6లో

## నేడు కేంద్ర కేబినెట్ భేటీ

● త్రివిధ దళాల అధిపతులు, ఎన్ఎస్ఏ అజిత్ ధోవల్‌తో ప్రధాని సమావేశాలు ● భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత నడుమ కీలక నిర్ణయాలకు చాన్స్ ● ఇప్పటికే దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌కి ఆదేశాలు జారీ



6లో

# యుద్ధానికి సన్నద్ధత

● నేడు దేశవ్యాప్తంగా సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ● 3 కేటగిరీలుగా మాక్ డ్రిల్స్ ప్రాంతాలు విభజన ● పాకిస్థాన్‌తో సరిహద్దు రాష్ట్రాలు గుజరాత్, పంజాబ్, హరియాణా, జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక సూచనలు జారీ ● (ఐఏఎఫ్)తో హాట్‌లైన్, రేడియో-కమ్యూనికేషన్ లింక్‌ల కార్యాచరణ ● కంట్రోల్ రూమ్‌లు, షాడో కంట్రోల్ రూమ్‌లు ● కేంద్రం హోమ్ శాఖ కార్యదర్శి సమీక్షా సమావేశం ● హాజరైన సివిల్ డిఫెన్స్ డీజీ, ఎన్డీఆర్ఎఫ్ డీజీ

పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకునే నిర్ణయాలు పాక్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దౌత్యదాడికి దిగిన భారత్ మరో వైపు యుద్ధానికి సన్నద్ధమవుతున్నట్లు సంకేతాలు ఇస్తుండడంతో పాక్ కు వెన్నులో వణుకు పుడుతుంది.



6లో

# నిధులు కేటాయించండి

● పునరుత్పాదక ఇంధన రంగంలో రాణిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి సౌర పంపు సెట్లకు భారీగా నిధులు కేటాయించండి ● న్యూఢిల్లీలో నూతన, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ● తెలంగాణ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని కోరుతూ కేంద్ర మంత్రికి మూడు ప్రత్యేక వినతులు



2లో

## కార్మికులతో చర్చలు సఫలం : మంత్రి పొన్నం

3లో

## ప్రజావాణి పని తీరు భేష్

..2లో

● బీహార్ గ్రూప్-1 అధికారుల బృందం ● సీఎం ప్రజావాణి గురించి వివరించిన ఇంచార్జ్ చిన్నారెడ్డి, దివ్య

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 100 డ్రోన్లతో మాస్కోపై దాడి



6లో

● విరుచుకుపడ్డ ఉక్రెయిన్ ● మాస్కోలో విమానాశ్రయాల మూసివేసిన రష్యా

యుద్ధం ముగించేందుకు ఓవైపు అమెరికా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రష్యా- ఉక్రెయిన్ పరస్పర దాడులు కొనసాగిస్తున్నాయి. ఉక్రెయిన్పై రష్యా భారీస్థాయిలో విరుచుకుపడడంతో..కీవ్ పెద్ద ఎత్తున ప్రతీకార దాడులు చేస్తోంది.

## కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు
# పటిష్ఠ ఏర్పాట్లు

● లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి ● రవాణా, శానిటరీ, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి ● గతంలో సమ్మక్క - సారక్క ఇతర దైవ కార్యాల అనుభవాలతో ఏర్పాట్లు చేయాలి ● చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు రావొద్దు ● అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబులు ఆదేశం

భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే అంతర్వాహిని సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగ్ హైదరాబాద్ సెక్రటేరియట్ లోని ఎండోమెంట్ మంత్రి కార్యాలయంలో జరిగింది. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షలాది భక్తులు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు.



2లో

## కేసీఆర్ హయంలో
# అవినీతి హవా

● అప్పుల కుప్పగా తెలంగాణ ● కేసీఆర్ చేసిన అప్పులే సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు ● ఉద్యోగ సంఘాలను బీఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారు ● ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంది ● ప్రజల కోసమే పని చేసే ప్రజా ప్రభుత్వం ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ. 8 నుంచి రూ.19 వేల కోట్లకు పైగా అప్పు చేసిందని ఆరోపణలు చేశారు. వడ్డీకి అప్పు తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రం మీద కేసీఆర్ గుదిబండ పెట్టిందని ఆరోపించారు. ఆ అప్పులు తీర్చుకుంటూ తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఉద్ఘాటించారు.



3లో

## అంతా ఇంతే!




ఏ బోగీలో ఎక్కాల్సిన వాళ్లు ఆ బోగీలోనే ఎక్కాలేమో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



● 155 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 81 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● 3 శాతానికిపైగా నష్టపోయిన టాటా మోటార్స్

వివరాలు-5లో

# సంక్షేమానికి సంకెళ్లు

● హాస్టళ్ళు మూసివేస్తుంటే కూడా మెస్ బిల్లు చెల్లించరా? ● కాలేజీ పరీక్షలు బహిష్కరిస్తుంటే కూడా ఫీజుల బకాయిలు చెల్లించరా? ● చీఫ్ సెక్రటరీతో బీసీ నాయకులు చర్చలు. వెంటనే బకాయిలు చెల్లించాలని బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్

ప్రజా పాలనలో సంక్షేమానికి సంకెళ్లు ఏమిటని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు., ఎంపీ ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 7 నెలలుగా బీసీ కాలేజీ హాస్టల్లో మెస్ బిల్లులు బకాయిలు చెల్లించడం లేదు. దీనితో హాస్టల్లో మూసివస్తామని అదికారులు నోటీసులు ఇచ్చారు. అయినా ప్రభుత్వం ఇంకా బడ్జెట్ ఇవ్వలేదు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల పరిధిలో 600 డిగ్రీ కాలేజీలలో చదివే 6 క్షల మంది విద్యార్థుల పరీక్షలు బహిష్కరిస్తుంటే పీజుల బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో భవిష్యత్తుతో చెలగాటం అడుతున్నారని ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో మంగళవారం సచివాలయంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుతో చర్చలు జరిపారు.



2లో

## కాంగ్రెస్ ఖేల్ ఖతం...
# దుకాణ్ బంద్

● సీఎం వ్యాఖ్యలే నిదర్శనం ● రైతుల హామీలన్నీ గాలికొదిలేసినట్లే ● వృద్దులకు రూ.4 వేల ఫించన్ ఇక ఇయ్యరు ● నేటీ నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను నిలదీస్తాం ● రాహుల్ సమాధానం చెప్పి తీరాల్సిందే ● కేంద్ర మంత్రి బండి సంజయ్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, పైసా అప్పు కూడా పుట్టడం లేదని, ఢిల్లీకి పోతే చెప్పులెత్తుకుపోతారేమనని దొంగలాగా చూస్తూ అపాయిట్ మెంట్ కూడా ఇవ్వడం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇగ అమలు చేయలేనని సీఎం తేల్చేశారు.



3లో



## సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశ్యం ఏమిటి?

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రం దివాళా తీసిందని పదేపదే చెప్పడం వెనుక అసలైన ఉద్దేశ్యం ఏమిటి అని బి జె ఎల్ పి నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది ఓ పకడ్బందీ స్కెచ్లా కనిపిస్తోంది. ఒకవైపు ప్రజలను ప్రిపేర్ చేస్తున్నట్టు, మరోవైపు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల మీదకు ప్రజలను ఉసిగొల్పుతున్నట్లుగా పకడ్బందీ ప్లాన్ చేసినట్లు కనపడుతోంది.

ఇచ్చిన హామీలను తప్పించుకునే కుతంత్రంగా.. ఒకవైపు ఉద్యోగులను భయపెడుతూ, బ్లాక్ మెయిల్ చేస్తూ.. మరోవైపు ప్రజలలో ఆర్థిక సంక్షోభ భయం రేకెత్తించి సంక్షేమాన్ని తుంగలో తొక్కేందుకు ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను తుంగలో తొక్కేందుకు ఈ ధోరణి భాగమని స్పష్టంగా కనిపిస్తోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం ఇదే విధంగా మాట్లాడుతున్నరు. అధికారం కోసం అనేక హామీలిచ్చి.. ఈరోజు ఏదోరకంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. దివాళా తీసింది.. సంక్షేమ పథకాలను ఇవ్వలేమనట్లుగా ప్రజలను ప్రిపేర్ చేస్తున్న పరిస్థితి చూస్తే దీని వెనుక పెద్ద కుట్రే ఉంది. సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రానికి భరోసా కల్పించాల్సింది పోయి.. ప్రజల్ని ఉద్యోగస్తుల మీదకు ఉసిగొల్పే ప్రయత్నం చేస్తున్నడు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని రాష్ట్ర ప్రజల పరువు తీయాలని చూస్తున్నడు.బడా కాంట్రాక్టర్లకు వేలకోట్ల రూపాయలతో బి–ట్యాక్సులు తీసుకొని బిల్లులు పాస్ చేసినప్పుడు కనపడలేదా ఈ సమస్య..? రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్.. రైతు భరోసా ఏది కట్ చేయాలా అని అడుగుతుండటం సిగ్గుచేటు.ఉద్యోగులకు జీతభత్యాలు, పెండింగు బిల్లులు, రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వకుండా, ప్రజల ఇచ్చే సంక్షేమ కార్యక్రమాలకు అడ్డుపెడుతుండమంటే.. ఇంతకంటే మోసం, దగా మరొకటి లేదు. పీసీసీ నాయకులుగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి తో పాటు ఆ పార్టీ నాయకులు ఉత్తమ్, భట్టి విక్రమార్కలు రాష్ట్రంలో రూ. 5.29 లక్షల కోట్ల అప్పులున్నాయని చెప్పారు.



# నిధులు కేటాయించండి

- పునరుత్పాదక ఇంధన రంగంలో రాణిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి సౌర పంపు సెట్లను భారీగా నిధులు కేటాయించాలి
- న్యూఢిల్లీలో నూతన, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- తెలంగాణ రాష్ట్ర అవసరాలను అనుగుణంగా చర్యలు చేపట్టాలని కోరుతూ కేంద్ర మంత్రికి మూడు ప్రత్యేక వినతుల సమర్పణ
- వ్యవసాయరంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు సహకారం అందించాలి
- కుసుం-ఎ పథకం కింద రాష్ట్రానికి మరిన్ని కేటాయింపులు ఇవ్వాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పునరుత్పాదక ఇంధన రంగాన్ని బలోపేతం చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణను అమలుచేస్తున్నది. ఇందులో భాగంగా నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు నేడు కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి గారిని కలిసి మూడు ముఖ్యమైన వినతిపత్రాలు అందజేశారు.

దేశంలోనే అత్యంత వేగంగా పురోగమిస్తూ, అన్ని రంగాల్లో సత్తా చాటుతున్న తెలంగాణ రాష్ట్రానికి తగు రీతిలో కేంద్రం సహాయ, సహకారాలు అందించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర మంత్రిని కోరారు.

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమర్పించిన వినతుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముందే నిర్ణయించిన విధంగా పిఎం కుసుం కంపోనెంట్ ఎ కింద 500 కే డబ్ల్యు నుండి 2 ఎండబ్ల్యూ ల సామర్థ్యం కలిగిన మొత్తం 4 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన కోసం విజ్ఞప్తి చేశారు.

ఎంఎన్ఆర్ఈ ముందే నిర్ణయించినట్లుగా పిఎం కుసుం కంపోనెంట్ ఎ కింద 500 కే డబ్ల్యు నుండి 2 ఎండబ్ల్యూ ల సామర్థ్యం కలిగిన మొత్తం 4 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి విన్నవించారు.

ఎంఎన్ఆర్ఈ ఈఓఐ పీరియడ్ ప్రకారం పునః సమీక్ష అనంతరం కేటాయింపులను 4000 మెగావాట్ల నుండి 1000 మెగావాట్లకు తగ్గించి ఇవ్వాలని సమాచారం అందిందని అలా తగ్గించి ఇస్తే రాష్ట్రం నిర్ధారించుకున్న లక్ష్యాల పై తీవ్ర ప్రభావం పడే పరిస్థితులున్నందున కేంద్రం ఆచుతూచి వ్యవహరించాలని కోరారు. పునరుత్పాదక ఇందన రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ఫలితాలను దృష్టిలో వుంచుకుని కేటాయింపులు చేయాలని డిప్యూటీ సీఎం కేంద్రమంత్రిని కోరారు.

2. పిఎం కుసుం కంపోనెంట్ (బి) కింద ఒక లక్ష సౌర పంపు సెట్ల కేటాయింపుల కోసం వినతి. రాష్ట్రంలోని వ్యవసాయరంగానికి సాగునీటి కల్పనకు శాశ్వత పరిష్కారంగా సౌర పంప్సెట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్రం భావిస్తున్నదనీ ఈ నేపథ్యంలో పిఎం కుసుం కంపోనెంట్ బి కింద 1 లక్ష సౌర పంపు సెట్లను స్థాపించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కోరారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ను ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని తెలిపారు.

రాష్ట్ర వాటా నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్రమంత్రికి వివరించారు. గిరిజనుల సాగు భూముల్లో విద్యుత్ లైన్ల స్థాపనకు అటవీ చట్టాలు ఆటంకంగా వున్నందున ఈ దిశగా కేంద్రం సహృదయంతో సహకరించాలని ఉప ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు.

పిఎం కుసుం కంపోనెంట్ సి కింద 2 లక్షల పంపు సెట్ల కేటాయింపు కోసం వినతి. పిఎం కుసుం కంపోనెంట్ సి కింద తెలంగాణ రాష్ట్రానికి 2 లక్షల పంపు సెట్లన కేటాయించాలని ఉప ముఖ్యమంత్ర భట్టి విక్రమార్క కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో 28 వ్యవసాయరంగ సాగునీటి అవసరాల కోసం లక్షల పంపు సెట్లు వినియోగంలో వున్నందున సాంప్రదాయ విద్యుత్ రంగం పై భారాన్ని నివారించేందుకు గాను వీటి అవసరాన్ని కేంద్రమంత్రికి వివరించారు. వ్యవసాయరంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యుత్తమ వార్షిక వురోగతి రేటును సాధించడంతో పాటు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో రైస్ బౌల్ ఆఫ్ ఇండియా గా అవతరించిన విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. రైతు భరోసా వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తూ, వ్యవసాయరంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా నిబద్ధతతో పనిచేస్తున్న రాష్ట్రానికి కేంద్ర సహకారం తోడైతే మరిన్ని అద్భుతాలు చేసేందుకు వీలవుతుందని వివరించారు.

## సీఎం ప్రజావాణి పని తీరు భేష్

- బీహార్ లోనూ ఇదే తరహా పద్ధతి అమలుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తాం
- బీహార్ గ్రూప్-1 అధికారుల బృందం
- సీఎం ప్రజావాణి గురించి వివరించిన ఇంచార్జ్ చిన్నారెడ్డి, దివ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీహార్ రాష్ట్ర గ్రూప్ -1 అధికారులు మంగళవారం హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా వూలే ప్రజా భవన్ లో సీఎం ప్రజావాణి ని సందర్శించారు. సీఎం ప్రజావాణి అమలు జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. సీఎం ప్రజావాణి గురించి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి గారు, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ వారికి వివరించారు. సీఎం ప్రజావాణి పని తీరు పట్ల బీహార్ అధికారులు చాలా ఇంప్రెస్ అయ్యారు. సీఎం ప్రజావాణి అమలు బాగుందని, ఇలాంటి మంచి కార్యక్రమం ఏ రాష్ట్రంలోనూ లేదని బీహార్ గ్రూప్–1 అధికారుల బృందం అభిప్రాయపడింది. బీహార్ రాష్ట్రంలోనూ ఇదే తరహా పద్ధతులు అమలు చేసేందుకు అక్కడి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ సీఎం ప్రజావాణిలో నమోదయ్యే పిటిషన్స్ లో 68 శాతం పరిష్కారం అవుతున్నాయని, ప్రస్తుతం ఫస్ట్ క్లాస్‌లో ఉన్న పరిష్కార శాతం రానున్న రోజుల్లో డిస్టింక్షన్ స్థాయికి చేరుకుంటుందని అన్నారు.

### కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు

# పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

- లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి
- రవాణా, శానిటరీ, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి
- గతంలో సమ్మక్క - సారక్క ఇతర దైవ కార్యాల అనుభవాలతో ఏర్పాట్లు చేయాలి
- చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు రావొద్దు
- పెండింగ్ ఇంజినీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబులు ఆదేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే అంతర్వాహిని సరస్వతీ నదీ వుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ వుష్కరాల రివ్యూ మీటింగ్ హైదరాబాద్ సెక్రటేరియట్ లోని ఎండోమెంట్ మంత్రి కార్యాలయంలో జరిగింది. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షలాది భక్తులు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు. సరస్వతి నది వుష్కరాలు బృహస్పతి మిథున రాశి ( మిథునరాశి )లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు ఆచరిస్తారని, ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన వుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో వుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి వుష్కర వుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఈ వుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి వుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ వుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రా రంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ వుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్టు ఇరువురు మంత్రులు తెలిపారు. కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయని... అవి కూడా వుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా అయిపోతాయని అధికారులకు మంత్రులు నివేదించారు.

ఈ వుష్కరాలు విజయవంతం నిర్వహించేందుకు తమ ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ వుష్కరాలు కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తాము సంకల్పిస్తున్నట్టు చెప్పారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్లు, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరంకు సంబంధించిన వివరాలన్నీ ఆయా వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియజేయాలన్నారు.



ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం చేకూరినట్టు మంత్రి కొండా తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ చెప్పారు. వుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ వుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు.

పీఠాధిపతులో పవిత్ర వుష్కర స్నానం

సరస్వతి వుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ వుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. వుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి వుష్కరాలను ప్రారంభిస్తారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీఎస్ రామకృష్ణరావు, డీజీపీ జితేందర్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవరాజన్, ఎండోమెంట్ కమిషనర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, ఆలయ ఈఓ మహేశ్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

### సీఎం రేవంత్ మాటలతో

## సమాజం తలదించుకుంటుంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు యావత్ తెలంగాణ ప్రజలు తలదించుకునేలా, వారి ఆత్మస్థైర్యం దెబ్బతినేలా ఉన్నాయని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి నీకు చేతకాకపోతే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్న. ఎన్నికలప్పుడు నువ్వు పలికిన ప్రగల్భాలు, ఇచ్చిన హామీలు నేను నెరవేర్చలేనని బేషరతుగా క్షమాపణ చెప్పు. ముక్కు నేలకు రాసి తప్పుకో. చేతనైన వారు వస్తారు చేస్తారు. లేదు సిగ్గుమాలిన పద్ధతిలో అలానే కొనసాగుతా అంటే సందర్భం వచ్చినప్పుడు ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారు. నిన్ను గెలిపించిన ఖర్మానికి అప్పటివరకు భరిస్తారు. నీ మాటలవల్ల తెలంగాణ సమాజం తలదించుకుంటుంది. దేశంలో మన పరువుపోయింది. తెలంగాణ ప్రజలు, ఉద్యోగులు భయపడేవారు కాదు. ప్రేమకు లొంగుతారు బెదిరింపులకు కాదు. మాయచేసుడు మత్తరించుడు తెలంగాణ ప్రజల రక్తంలో ఉండదు బిడ్డా.. ఎస్మా ప్రయోగించిన వారి గతమేయ్యిందో తెలుసుకదా. దసరా పండుగే వద్దు తెలంగాణ కావాలని కొట్లాడిన గొప్పవారు ఆర్టీసీ కార్మికులు అని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి దివాలా కోరు ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి అబద్దాలకోరని తేలిపోయింది. 2014 లో 30 వేల కోట్ల ఓన్ టాక్స్ రెవెన్యూ ఉన్న రాష్ట్రం 11 ఏళ్లలోలక్ష 30 వేల కోట్ల ఆదాయంకు చేరుకుంది అంటే ఇది దివాలా రాష్ట్రమా ? లక్షకోట్ల బడ్జెట్ మూడు లక్షల కోట్లకు పెరగడం దివాలా నా ? నిన్ను సీఎం చేసిన ఖర్మానికి నువ్వు ధ్వంసం చేస్తున్నది తెలంగాణ సమాజాన్ని, తెలంగాణ రాష్ట్ర గొప్పతనాన్ని. ఇది నీ సిగ్గు మాలినతనానికి, నీ బుద్ధిలేనితనానికి, అనుభవలేమికి నిదర్శనం.ఇంత చేతకానితనంతో ఎందుకు ప్రజల దగ్గరికి వచ్చి ఓట్లు వేయమని అడిగావు. దేశ చిత్రపటం మీద గొప్పగా వెలుగొందిన తెలంగాణ, అభివృద్ధి చెందుతున్న తెలంగాణ.. ప్రపంచంలోనే అమెరికా వంటి దేశంలో గొప్ప పాత్ర నిర్వహిస్తున్న తెలంగాణ బిడ్డల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి.మొత్తం తెలంగాణ సమాజమే దిగజారిపోయేందనేలా ఆత్మన్యూనతా భావంతో మాట్లాడుతున్నారు.తెలంగాణ ఎన్నడూ కూడా పేదది కాదు.. తెలంగాణ పేదరికంలో ముంచబడింది.నిజాం కాలం నాడే తెలంగాణలో రైల్వే వ్యవస్థ, ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థ, రామప్ప, లక్నవరం లాంటి కాకతీయులు కట్టిన చెరువులతో.... దేశంలోనే అత్యధిక చెరువులు కలిగి వరి పండించే ప్రాంతంగా, సన్న అన్నం తినే ప్రాంతంగా వెలుగొందిందన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1969లో ఉద్యమం వచ్చింది. నిధులు మావి.. సొమ్ము మాది.. సోకు మీది అయిందని... ఉద్యోగాలు మావి.. మీరు అనుభవిస్తున్నారంటూ తెలంగాణ ప్రజలు ఉద్యమించారు. తెలంగాణ ఉద్యమం కొనసాగుతున్నపుడు అనేక సందర్భాల్లో తెలంగాణ స్వయంగా వ్యవసాయ రంగం, మౌలిక వసతుల రంగంలో, ఐటీ రంగంలో అభివృద్ధి చెందిందిగా,.. తెలంగాణను, హైదరాబాద్ ను మించిందేదీ లేదంటూ ఆనాడు చెప్పినం. తెలంగాణకు 50 శాతం పైబడి ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోందని చెప్పినం అని అన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

- తక్షణమే పార్లమెంట్‌లో చర్చించి ఆమోదించాలి
- ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 9వ షెడ్యూల్ ప్రధాన ఉద్దేశం భూసంస్కరణలు మరియు ఇతర సామాజిక– ఆర్థిక చట్టాలను రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులను ఉల్లంఘించారని చెప్పి కోర్టుల్లో ఈ జాబితా లోని 284 చట్టాలను సవాలు చేయడం చెల్లదు అని రాజ్యాంగం చెప్తున్నదని ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మెజారిటీ ఉత్పత్తి కులాలు బిసి కులాలు, ఈ దేశ సంపద సృష్టించడంలో కీలక పాత్ర బీసీ కులాలదే అని కొనియాడారు. ప్రజాస్వామ్యం, సంపూర్ణ సామాజిక న్యాయం వర్ధిల్లాలి అంటే రాజ్యాంగంలో బీసీలను 9 షెడ్యూల్ చేర్చాలని విద్యార్థి, యువతరం ఉద్యమించడం సామాజిక బాధ్యత అని అన్నారు . భారతదేశం ప్రజాస్వామ్య, గణతంత్ర,అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అని ప్రపంచ చరిత్రలో గుర్తింపు ఉన్నది అన్నారు. అయితే ఈ ప్రజాస్వామ్యం లో మేమెంతో మా వాటా అంత ,లేదని దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. కానీ ఈ దేశ పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు లోక్సభ, రాజ్యసభలో 77 సంవత్సరాలు గా రాజ్యాంగ విరుద్ధంగా ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్లకు దోచిపెడుతున్నారన్నారు . 77 ఏళ్ల పాలన ఫలితాలు చూస్తే ప్రభుత్వ రంగం కుదించకపోయి, ప్రవేట్ రంగం రోజు రోజుకు పెరుగుతూ మీడియా, రియల్ ఎస్టేట్, పెద్ద పెద్ద ఆసుపత్రిలు, కాలేజీలు, సినిమా థియేటర్లు, ఇన్ఫ్రా కంపెనీలు,ఇంజనీరింగ్– మెడికల్ కాలేజీలు అగ్రవర్ణాలే వ్యాపారస్తులుగా చలామణి అవుతున్నారు. బడుగు బలహీన వర్గాల కు నిరుద్యోగం, ఆకలి చావులు, అవమానాలు, సామాజిక వివక్షత కళ్ళకు కొట్టొచ్చినట్లు కనబడుతున్నాయన్నారు. తమిళనాడు రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగం అయినప్పుడు అక్కడ బీసీ లు 30 సంవత్సరాలుగా 69% శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. రిజర్వేషన్ల వ్యతిరేకులు కోర్టుల్లో సవాలు చేసిన ఇది రాజ్యాంగ విరుద్ధమని,9వ షెడ్యూల్ ను కోర్టుల్లో సవాళ్లు చేయరాదని, రాజ్యాంగం పొందుపరిచారని జడ్జీలు తీర్పులు తమిళనాడు బీసీ లకు అనుకూలంగా ఇస్తున్నారు . కానీ ఆధునిక ప్రభుత్వాలు ప్రజల ఆర్థిక పరమైన అంశాలలో రిజర్వేషన్లు ఇవ్వద్దని , రాజ్యాంగం,సుప్రంకోర్టు ధర్మాసనాలు చెప్తున్నాయి. 2019 లో ఎన్డీఏ ప్రభుత్వం అగ్రకుల జనాభా లేకున్నప్పటికీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కోర్టుల లను ఖాతరు చేసి ,దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల రిజర్వేషన్లు పెంచడానికి అవకాశం ఉన్న మొసలి కన్నీరు కార్చుతున్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల, బీసీ సమాజం పట్ల వివక్షతను ఎందుకు చూపుతున్నారని ప్రశ్నించారు. రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వ పరిధి, బీసీల జీవన స్థితిగతుల పెరుగుదలకు,అభివృద్ధికి, తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి చట్టం చేయడమే దీర్ఘకాలిక పరిష్కారం అన్నారు . లేనిపక్షంలో బీసీ ల రిజర్వేషన్ల ను తక్షణమే పార్లమెంట్లో బిల్లు పెట్టి 9వ షెడ్యూల్ ద్వారా చట్టం చేయాలని, రిజర్వేషన్లు శాశ్వత పరిష్కారం కొరకు 50% క్యాప్ ను తొలగించి బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు 80 రిజర్వేషన్లు, భవిష్యత్ బీసీ సమాజా పరిరక్షణ కొరకు , తెలంగాణ రాష్ట్ర సాధన మాదిరిగా విద్యార్థి, యువత ఉద్యమించాలని పిలువునిచ్చారు.

### ఉపాధ్యాయ, విద్యారంగ

## సమస్యలను పరిష్కరించాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించిన టీపీటీఎఫ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సచివాలయంలో నూతనంగా నియామకం కాబడిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు గారిని టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ కలిసి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోగలరని టీపీటీఎఫ్ పక్షాన రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నారాయణమ్మ, ఎం.లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.విజయ్, దామెర రాజయ్యలు ప్రాతినిధ్యం చేశారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు రూల్సు రూపొందించి పాఠశాల విద్యారంగంలో ఖాళీగా ఉన్న పర్యవేక్షణ పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని, అన్ని యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ను వేసవి సెలవుల్లో విడుదల చేసి వెంటనే ప్రక్రియను ప్రారంభించాలని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలను సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని, రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలన్నింటికి ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక తరగతులకు అనుసంధానం చేయాలని, పెండిరగ్లో ఉన్న ఉపాధ్యాయుల, పెన్షనర్ల వివిధ రకాల ఆర్థిక బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పెండిరగ్లో ఉన్న 5 డి.ఎ.లను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను బహిర్గతపరిచి వెంటనే అమలు చేయాలని, గురుకుల, మోడల్ స్కూల్, కెజిబివి, ఎయిడెడ్ టీచర్ల, ఉద్యోగులందరికీ ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని, 317 జి.ఓ. అమలు ద్వారా స్థానికత కోల్పోయి నష్టపోయిన టీచర్లకు స్థానికత ఆధారంగా బదిలీ చేయాలని, 01'09'2004 కంటే ముందు నోటిఫికేషన్ జారీ చేసి, ప్రభుత్వ సాంకేతిక కారణాల వల్ల ఆ తర్వాత నియామకాలు పొందిన 2003 డి.ఎస్.సి. ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని, విద్యాశాఖలో విలీనం చేయాలని, విద్యారంగంలో కొనసాగుతున్న కాంట్రాక్టు వ్యవస్థను రద్దు పరిచి, కెజిబివి మరియు సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయిలను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగులకు నగదు రహిత వైద్య విధానాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు.

# సంక్షేమానికి సంకెళ్ళు..

- హాస్టళ్ళు మూసివేస్తుంటే కూడా మెస్ బిల్లు చెల్లించరా?
- కాలేజీ పరీక్షలు బహిష్కరిస్తుంటే కూడా ఫీజుల బకాయిలు చెల్లించరా?
- చీఫ్ సెక్రటరీతో బీసీ నాయకులు చర్చలు. వెంటనే బకాయిలు చెల్లించాలని బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజా పాలనలో సంక్షేమానికి సంకెళ్లు ఏమిటని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు., ఎంపీ ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

7 నెలలుగా బీసీ కాలేజీ హాస్టల్లో మెస్ బిల్లులు బకాయిలు చెల్లించడం లేదు. దీనితో హాస్టల్లో మూసివస్తామని అదికారులు నోటీసులు ఇచ్చారు. అయినా ప్రభుత్వం ఇంకా బడ్జెట్ ఇవ్వలేదు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల పరిధిలో 600 డిగ్రీ కాలేజీలలో చదివే 6 క్షల మంది విద్యార్థుల పరీక్షలు బహిష్కరిస్తుంటే పీజుల బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో భవిష్యత్తుతో చెలగాటం అడుతున్నారని ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో మంగళవారం సచివాలయంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

కూరగాయలు, మాసం, గుడ్ల బిల్లులు గత పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 5 నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు కూరగాయలు, పప్పులు, గుడ్లు తదితర వస్తువులు సరఫరా చేసి కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వేశారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేస్ పరిస్థితి ఏర్పడింది. హాస్టల్ అద్దెలు 3 సంవత్సరాలు, ఒక సంవత్సరం కరెంట్ బిల్లులు పెండింగ్ లో ఉన్నవి. ఇంజనీరింగ్, పార్మసీ, మెడిసెన్, డిగ్రీ, పీజీ కోర్సులు చదివే ఎసిసి / ఎస్టి / బిసి/ మైనారిటీ విద్యార్థులకు ఫీజు మినహాయింపు స్క్రీము ప్రవేశ పెట్టింది. అంటే కోర్సులలో అడ్మిషన్ల సమయంలో ఫీజులు వసూలు చెయ్యరాదని స్పష్టంగా యుంది. కానీ ప్రభుత్వం సకాలంలో బడ్జెటు విడుదల చేయకపోవడంతో గత 3 సంవత్సరాలుగా నాలుగు శాఖలలో కలిపి 4,000 కోట్ల బకాయిలు పేరుక పోయాయి. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర కాలేజీ కోర్పులు చదివే బిసి/ ఈబిసి/ఎస్ సి/ఎస్టి విద్యార్థుల 4,000 కోట్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీనితో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.రాష్ట్రంలో 12 యూనివర్సిటీలలోని అనుబంధ కాలేహా విద్యార్థుల డిగ్రీ పరీక్షలు బహిష్కరించాలని పిలువునిచ్చారు. రెండు సార్లు బహిష్కరించారు. దీని మూలంగా సకాలంలో పరీక్ష నిర్వహించకపోవడంతో పీజీసెట్, లా సెట్, ఇతర పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారు. ఏప్రిల్ నెలలో జరగాల్సిన డిగ్రీ పరీక్షలను కాకతీయ. శాతవాహన, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికీ నిర్వహించకపోవడం ప్రభుత్వ చేతగాని తనమే. మరోవైపు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు డిగ్రీ పరీక్షలు నిర్వహించకుండా నిరసనలు తెలువుతున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తున్నదని దుయ్యబట్టారు. ప్రభుత్వం పీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. కళాశాల ఆ. యాజమాన్యాలు అప్పులు తెచ్చి బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న పరిస్థితి. అద్దెలు, అప్పులు పెరిగిపోవడంతో ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లను నిలిపివేయగా, కొన్నిచోట్ల కళాశాలలకుతాళం వేసి ఇప్పటికి సెలవులు ప్రకటించాడు. ఇంత జరుగుతుంటే తమకేమీ పట్టినట్లు సీఎం, మంత్రులు వ్యవహరిస్తుండడం సిగ్గుచేటు అని తప్పుపట్టారు.

చీఫ్ సెక్రటరీ హామీ : బీసీ హాస్టల్ మెస్ బిల్లులు రెండు రోజులలో క్లియర్ చేస్తామని, ఆ తర్వాత దశలవారీగా ఫీజుల బకాయిలు చెల్లిస్తామని చీఫ్ సెక్రటరీ హామీ ఇచ్చారు.ఈ చర్చలలో బి.సి సంఘాల నాయకులు గోరేగే మల్లేశ్ యాదవ్, నీల వెంకటేష్, జిల్లాపల్లి అంది, సి. రాజేందర్, పగిళ్ళ సతీష్, అల్లంపల్లి రామకోటి, అనంతుల రామమూర్తి గౌడ్, మోదీ రాందేవ్ యాదవ్, యస్. రవి కుమార్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులతో చర్చలు సఫలం : మంత్రి పొన్నం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. రేపటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది..తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా వుంజుకుంటున్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. తమ డిమాండ్లకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను వాయిదా వేసుకున్నాయి.
ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు సచివాలయం మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు. ప్రభుత్వంతో సుదీర్ఘంగా జరిపిన చర్చలు సఫలమయ్యామని ప్రకటించారు. పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావులతో అనేక అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షల తొలగింపు, అన్ని కేటగిరీల్లో ఖాళీ భర్తీ, గుర్తింపు ఎన్నికల నిర్వహణ, కారుణ్య నియామకాలు , ఉద్యోగ భద్రతపై సర్క్యులర్, నేరుగా ఆర్టీసీకే ఎలక్ట్రిక్ బస్సులు, 2025 నుంచి రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులు, 2017లో రిటైర్ అయిన వారికి వేతన సవరణ ప్రకారం బెనిఫిట్స్ వంటి డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అలాగే 2019 లో సమ్మె కాలంలో ఉద్యోగులపై వేసిన పోలీస్ కేసులను మాఫీ, ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం చేయాలని కోరినట్లు వెల్లడించారు. తమ అని డిమాండ్లను విడతల వారీగా పరిష్కరిస్తామని సర్కార్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.



# కేసీఆర్ హయంలో అవినీతి హవా

● అప్పుల కుప్పగా తెలంగాణ ● కేసీఆర్ చేసిన అప్పులే సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు ● ఉద్యోగ సంఘాలను బీఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారు ● ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంది ● ప్రజల కోసమే పని చేసే ప్రజా ప్రభుత్వం ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ. 8 నుంచి రూ.19 వేల కోట్లకు పైగా అప్పు చేసిందని ఆరోపణలు చేశారు. వడ్డీకి అప్పు తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రం మీద కేసీఆర్ గుదిబండ పెట్టిందని ఆరోపించారు. ఆ అప్పులు తీర్చుకుంటూ తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఉద్ఘాటించారు. నిజాన్ని తప్పుగా మార్చుతూ ప్రజలను బీఆర్ఎస్ నేతలు తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పెద్ద మహా వృాఎక్షం.. ఆ మహా వృాఎక్షం కింద ఎన్ని కోట్ల మంది అయినా సేద తీర్చుకోవచ్చని చెప్పారు. ఇవాళ మంగళవారం కూసుమంచిలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఎత్తు పల్లాలు సహజమని అన్నారు. బ్యాంకులను జాతీయం చేసి పేదవారికి ప్రభుత్వ ఆస్తులను కాంగ్రెస్ పంచి ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీనే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గుర్తుచేశారు. ప్రాంతీయ పార్టీలు తారాజువల్ల ఎగిరి కిందపడతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్లో పనిచేస్తున్నామని తాము గర్వంగా చెప్పుకుంటామని అన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు జాతీయ, రాష్ట్ర నాయకులు కృాఎషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల కృాఎషి ఎంతో ఉందని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ కలిసే ఉంటారని అన్నారు. ఉద్యోగ సంఘాలను బీఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. మాయమాటలు చెప్పడం ఇందిరమ్మ ప్రభుత్వానికి రాదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అప్పు ఉందని చెప్పకపోతే ప్రజలను మోసం చేసినట్లు అవుతుందని చెప్పారు. ఎనిమిదో వింత కాళేశ్వరం అని విమర్శలు చేశారు. ఆ ప్రాజెక్ట్ మూడేళ్లలోనే నెర్రలు వచ్చిందని అన్నారు. అబద్ధాలను నిజాలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు తాపత్రయ పడుతున్నారని అన్నారు. వరంగల్ సభను ఆపడానికి ఇందిరమ్మ ప్రభుత్వం చూసిందని బీఆర్ఎస్ నాయకులు అబద్దాలు చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దుయ్యబట్టారు. తాము ఆ సభను అపాలంటే బస్సులు ఎందుకు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. ఖమ్మంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభను బీఆర్ఎస్ నేతలు గతంలో అడ్డుకున్నారని ధ్వజమెత్తారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

మూసాపేట్ డివిజన్ - 23
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.07/GHMC/MPT/EE/2025-26, తేది: 05-05-2025
పని పేరు: సివిల్ పనుల సంఖ్య (2). **అంచనా వ్యయం: 38.80 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 06-05-2025 ఉ॥ 10.30 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 15-05-2025 ఉ॥ 10.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** E.U. రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట్ సర్కిల్- 23, సెల్: 9849906750. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tendereprocurementgov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మూసాపేట్ డివిజన్ - 23, GHMC
DIPR.RO.No.1396-PP/CL/Advt/1/2025-26 , Dt: 06-05-2025

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంతోష్ నగర్ సర్కిల్ - 7, ఛార్మినార్ జోన్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.02/EE-7/(4B)/CRZ/GHMC/2025-26, తేది: 05-05-2025
**పనుల సంఖ్య: 1 నుండి 4.** పని పేరు: మెయింటెనెన్స్ వర్క్స్. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 47.87 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 07-05-2025 మ॥ 2.00 గం॥ల నుండి **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 14-05-2025 మ॥ 2.15 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** జి ఏకాంబరం, EE, (FAC), సంతోష్ నగర్ సర్కిల్ - 7, ఛార్మినార్ జోన్, మస్కటి గ్రౌండ్, దరబ్ జంగ్ కాలనీ, సంతోష్ నగర్, హైదరాబాద్, ఫోన్ నెం. 7673951166. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్, సంతోష్ నగర్ సర్కిల్ - 7, ఛార్మినార్ జోన్, GHMC
DIPR.RO.No.1440-PP/CL/Advt/1/2025-26 , Dt: 06-05-2025


# కాంగ్రెస్ ఖేల్ ఖతం...దుకాణ్ బంద్

● సీఎం వ్యాఖ్యలే నిదర్శనం ● రైతుల హామీలన్నీ గాలికొదిలేసినట్లే ● వృద్దులకు రూ.4 వేల ఫించన్ ఇక ఇయ్యరు ● మోసాల కాంగ్రెస్‌ను వదిలిపెట్టబోం ● రేపటి నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను నిలదీస్తాం ● సంవిధాన్ చేత పట్టి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలేమైనయ్ ● రాహుల్ సమాధానం చెప్పి తీరాల్సిందే... ● కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, పైసా అప్పు కూడా వుట్టడం లేదని, ఢిల్లీకి పోతే చెప్పులెత్తుకుపోతారేమనని దొంగలాగా చూస్తూ అపాయిట్ మెంట్ కూడా ఇవ్వడం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇగ అమలు చేయలేనని సీఎం తేల్చేశారు. ఇక వృద్దులకు రూ.4 వేల ఫించన్ ఇగ ఇయ్యరు. మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం ఒట్టిమాటేనని తేలింది. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇయ్యనట్లే. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇయ్యరని తేల్చేసినట్లే. రైతులకిచ్చిన హామీలను గాలికొదిలేసినట్లేఅని వ్యాఖ్యానించారు. ఇగ తెలంగాణలో కాంగ్రెస్ ఖేల్ ఖతం... దుకాణం బంద్ అయినట్లేనని అన్నారు. సంవిధాన్ వుస్తకం పట్టుకుని తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేస్తానని గతంలో హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ ఇప్పుడెం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సీఎం వ్యాఖ్యలపై మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో భయం పట్టుకుందన్నారు. ఇచ్చిన మాట తప్పి చేతులెత్తేసిన కాంగ్రెస్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజలతో కలిసి రేపటి నుండి మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుని తీరుతామని చెప్పారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ స్థానిక ప్రెస్ క్లబ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రమనే కుటుంబానికి పెద్దగా ఉండాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాతో ఏం కాదు. ఏమీ చేయలేని స్థితిలో ఉన్నా. రాష్ట్రం దివాళా తీసింది. అని మాట్లాడటం సిగ్గు చేటు. ఇప్పటికే కాంగ్రెస్ పట్ల ప్రజలకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నరు. నిన్న సీఎం మాటలతో కాంగ్రెస్ పనైపోయింది. ఖేల్ ఖతం దుకాణ్ బంద్.సీఎం వ్యాఖ్యలతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా మా భవిష్యత్తు ఏమిటనే భయంతో ఉన్నరు. ఇంటికి ఏదైనా సమస్య వస్తే ఇంటి పెద్ద కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ సమస్యను అధిగమించేందుకు యత్నిస్తరు. కానీ రాష్ట్రానికి పెద్దగా ఉన్న ముఖ్యమంత్రి అందుకు భిన్నంగా మాట్లాడి రాష్ట్రం పరువు తీసిండు. దేశం ముందు తలదించుకునేలా చేసిండు. యావత్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం నిన్న పూర్తిగా మంట కలిపారు. 4 కోట్ల తెలంగాణ ప్రజలకు ఇంతకంటే అవమానం మరొకటి లేనేలేదు..సీఎం వ్యాఖ్యలను పరిశీలిస్తే.... ఆయన పూర్తిగా చేతులెత్తేశారు. హామీలను అమలు చేయలేం. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించలేం. ఇచ్చిన హామీలను అమలు చేయలేమని చెప్పిండు... ఇగ ప్రజలే ఆలోచించాలి. ఎన్నికలకు ముందు ఇదే రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్పిండు. అయినా వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తానని హామీ ఇచ్చిండు. ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నడు. హామీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ కూడా రాసిచ్చారు. కానీ సీఎం సీటెక్కంగనే చేతులెత్తేసిండు. ఇగ మీ ఖర్మ అని చేతులెత్తిసిండు. ఓట్లేసి గెలిపించినందుకు మీ తీట మీది అని అంటున్నడు. ఇకపై రైతులకిచ్చిన హామీలను అమలు చేయడు. వృద్దులకు రూ.4 వేల ఫించన్ ఇయ్యడు. మహిళలకు రూ.2500లు ఇయ్యరు. తులం బంగారం ఇయ్యరు. నిన్న ఓ మంత్రి రాజీవ్ రహదారిని 6 లేన్ చేయాలని కేంద్రానికి లేఖ రాస్తడు. ఇదేం పద్ధతి? అరే.. రాజీవ్ రహదారిని నిర్మించింది నాటి కాంగ్రెస్ పార్టీయే. ఆ కాంట్రాక్టర్ తో కలిసి కమీషన్లు కక్కుర్తి పడి రోడ్డును అడ్డదిడ్డంగా నిర్మించింది కాంగ్రెస్సే. భారీ ఎత్తున కమీషన్లు దండుకుంది కాంగ్రెస్సే.... అట్లాంటి పార్టీ నేతలు ఇయాళ ఏమంటున్నరు? రాజీవ్ రహదారిని 8 (ఎయిట్) లేన్ రోడ్డుగా మార్చండి... కేంద్రం పట్టించుకోవడం లేదని నిందలేస్తున్నరు. ఇంతకంటే సిగ్గు చేటు ఇంకొకటి ఉందా? 2036 దాకా ఆ కాంట్రాక్ట్ కొనసాగేలా ఒప్పందం చేసుకుందే కాంగ్రెస్ పార్టీ. అయినా సరే... తెలంగాణ ప్రజలపై మోదీ ప్రభుత్వానికి ఉన్న అభిమానంతో రాజీవ్ రహదారిని 6 లేన్ జాతీయ రహదారిగా మార్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఇప్పుడే కాదు. 2022లోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి కూడా ఇదే మాట చెప్పింది. ఇదిగో ఆధారం(3.6.2022న కేంద్రం విడుదల చేసిన ఉత్తర్వు కాపీని చూపిస్తూ....). హైదరాబాద్ నుండి కరీంనగర్ మీదుగా మంచిర్యాల వరకు ఉన్న రాజీవ్ రహదారినికి 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ కాంట్రాక్టర్ తో చేసుకున్న ఒప్పందం దృష్ట్యా ఆ సమస్యను పరిష్కరించుకోండి. ఆ కాంట్రాక్టర్ కు ఇవ్వాల్సిన డబ్బులను సెటిల్ చేసుకోండి. అవసరమైతే గ్రీన్ ఫీల్డ్ అలైన్ మెంట్ కింద లేదా జాతీయ రహదారిగానైనా విస్తరిస్తాం అని చాలా స్పష్టంగా పేర్కొంది. ఆ కాపీలను కూడా మీకు పంపిస్తా... చెక్ చేసుకోండి. ఇదే కాదు... తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం పూర్తిస్థాయిలో సహకరించేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే 10 ఏళ్లలో 12 లక్షల కోట్లు ఖర్చు చేసినం. రాబోయే 2 ఏళ్లలో రోడ్లు, మౌలిక సదుపాయాల కోసమే మరో 2 లక్షల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధమైనం. కలిసి పనిచేసేందుకు మేమెప్పుడూ సిద్ధమే. ఇకనైనా కేంద్రంపై బురద చల్లడం మానుకొని ప్రజల బాధలను అర్థం చేసుకుని సమస్యను పరిష్కరించే దిశగా కాంగ్రెస్ నేతలు దృష్టి పెట్టాలని సూచించారు.


**Muthoottu Mini Financiers** MUTHOOTTU M MATHEW
**Registered Office: 65/623-K, Muthoottu Royal Towers, Kaloor, Kochi, Kerala - 682017**
CIN: U65910KL1998PLC012154 GSTIN: 36AABCM5994M1ZS

**GOLD AUCTION NOTICE**

సంబంధిత రుణగ్రహీతలందరికీ, ముఖ్యంగా, శాఖలలో బంగారు రుణ సంఖ్యల ద్వారా తమ ఆభరణాలను తాకట్టు పెట్టిన వారి సమాచారం కోసం నోటీసు ఇవ్వబడింది.
పదే పదే గుర్తు చేసిన తర్వాత మరియు రిజిస్టర్డ్ లేఖల ద్వారా తెలియజేయబడిన తర్వాత కూడా వారి గడువు ముగిసిన ఖాతాలను రీడీమ్ చేయడంలో విఫలమైన డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాల కోసం వేలం జరుగుతుంది. 22.05.2025న ఉదయం 10 గంటల నుండి సంబంధిత శాఖలలో వేలం నిర్వహించబడుతుంది. నోటిఫైడ్ తేదీన శాఖ వేలం విఫలమైతే, బకాయి మొత్తాన్ని తిరిగి పొందడానికి, ఆమోదించబడిన వేలందారుల సమక్షంలో, కింది తేదీలలో సంబంధిత జిల్లా వేలం కేంద్రాలలో బహిరంగ వేలం/ఈ-వేలం ద్వారా నిర్వహించబడుతుంది. ఏదైనా సందర్భంలో వేలం ప్రక్రియ ఈ షెడ్యూల్ ప్రకారం పూర్తి కాకపోతే, తదుపరి నోటీసు లేకుండా అదే నిబంధనలు మరియు షరతులపై తదుపరి తేదీన కొనసాగుతుంది. వేలం తేదీలో ఏదైనా మార్పు సంబంధిత శాఖలు/వేలం కేంద్రాలలో ప్రదర్శించబడుతుంది.

**BHADRADRI KOTHAGUDEM DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LTD,ROOM NO 12-2-110/2,GROUND FLOOR, BUST STAND ROAD, OPPOSITE VIJAYA BHASKARA THEATRE MAIN ROAD BHADRACHALAM, ,BHADRADRI-KOTHAGUDEM-507111 **AUCTION DATE: 26.05.2025**
**APR-BHADRACHALAM:** 512615024, 512615614, 512615695, 512615798, 512615806, 512615828, 512615831, 512615836, 512615865, 512615869, 512615895, 512615925, 512615927, 512615942, 512615943, 512615945, 512615947, 512615949, 512615953, 512615961, 512615962, 512616291, 512616595, 512616735, 512616748, 512616886, 512616955, 512617031, 512617077, 512617082, 512617099, 512617256, 512617399, 512617590, 512617659, 512617660, 512617661, 512617662, 512617867, 512618252. **APR-PALONCHA:** 35164, 35165, 35636, 35668, 35827, 35859, 36011, 36232, 36465, 36487, 36493, 36502, 36524, 36590, 36697, 36740, 36942, 36995. **TLG-KOTHAGUDEM:** 6198, 6204, 6206, 6228, 6245, 6453, 6454, 6457, 6541, 6588, 6589, 6590, 6630.
**HANUMAKONDA DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LTD 2-11-314 GOPALAPURAM ROAD HANAMKONDA WARANGAL **AUCTION DATE: 27.05.2025**
**APR-DABALA CROSS RD:** 33653, 33690, 33821, 33824, 33865, 33904, 33917, 33998, 34023, 34052, 34055, 34066, 34230, 34241, 34283, 34300, 34346, 34478, 34522, 34792, 34856, 35715, 35728, 36118, 36592. **APR-GOPALAPURAM RD:** 22013, 22130, 22507, 22565, 22601, 22602, 22613, 22701, 22720, 22724, 22774, 22778, 22868, 22916, 22924, 22950, 22970, 22971, 22975, 22976, 22977, 22978, 22979, 22980, 23020, 23029, 23063, 23086, 23093, 23103, 23124, 23125, 23129, 23131, 23162, 23163, 23202, 23203, 23223, 23224, 23225, 23226, 23230, 23231, 23237, 23240, 23242, 23262, 23291, 23314, 23321, 23334, 23373, 23381, 23436, 23450, 23454, 23458, 23467, 23471, 23474, 23478, 23528, 23529, 23549, 23576, 23581, 23584, 23587, 23589, 23592, 23597. **APR-MULAGU ROAD:** 13916, 13950, 14071. **APR-NAIM NAGAR:** 42152, 42236, 42273, 42348, 42380, 42493, 42545, 42579, 42594, 42690, 42691, 42706, 42719, 42864, 42924, 42979, 43023, 43227, 43233, 43268, 43553, 43563, 43634, 43648, 43696, 43717, 43761, 43815, 43816, 44144, 44145, 44199, 44230, 44276, 44313, 44424, 45280, 45307, 45360. **APR-NAKAL GUTA RD:** 17964, 18034, 18129, 18155, 18185, 18331, 18469, 18494, 18670, 18689, 18694, 18700, 18710, 18731, 18741, 18745, 18752, 18790, 18796, 18816, 18817, 18818, 18831, 18834, 18845, 18859, 18861, 18862, …

**YADADRI BHUVANAGIRI DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LTD,DOOR NO: 14-186/2, MAIN ROAD, NEAR BUS STAND, ALERU, YADADRI BHUVANAGIRI DISTRICT.TELANGANA-508101 **AUCTION DATE: 24.05.2025**
**TLG-ALERU:** 421, 509.

మరిన్ని వివరాలకు, నిబంధనలు మరియు షరతులకు మరియు వేలంలో పాల్గొనడానికి నమోదు చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారులు ముత్తూట్టు మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్ యొక్క వేలం విభాగాన్ని auction@muthoottumini.com అనే మెయిల్ ఐడి ద్వారా నేరుగా సంప్రదించవచ్చు.
గమనిక: - 1. బిడ్డర్‌లు పాల్గొనడం కోసం కంపెనీ ఖాతాకు రూ.200000/- EMDతో గుర్తింపు కార్డు/ఆథరైజేషన్/పాన్ కార్డ్ నెం./GST సర్టిఫికేట్ సమర్పించాల్సిందిగా కోరడమైనది.
2. విజయవంతమైన బిడ్డర్లు RTGS ద్వారా పూర్తి మొత్తాన్ని బదిలీ చేయాలి.

Place: Kaloor,
Date: 07/05/2025.
Authorised Officer,
Muthoottu Mini Financiers Ltd


## 60 ఏళ్ల ఆంధ్రుల అగ్రకుల ఆధిపత్య పాలనలో
# ఉండలేకపోయాం

● వేల సంవత్సరాల అగ్ర కుల ఆధిపత్యాన్ని ఎలా భరిస్తున్నారు మన బీసీ ప్రజలు ? ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి. చిరంజీవులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 60ఏళ్ల ఆంధ్ర ఆధిపత్య ,అగ్ర కులాల పాలన సహించని మనం వేల సంవత్సరాలుగా అగ్రవర్ణా ఆధిపత్య కులాల దోపిడీని ఎలా సహిస్తున్నదితెలంగాణ బిసి సమాజం అని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాలు చెప్పితేనే మనం ఉద్యమాలు చేస్తామా? మన రాజ్యాదికారం కొరకు మనం ఉద్యమం చేయ కూడదా?బిసి ఇంటెలెక్చ్యువల్ ఫోరమ్ చైర్మన్ చిరంజీవులు అన్నారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ వివిధ పార్టీలలో ఉన్న బీసీలారా, బీసీల అభ్యున్నతి కోరే నాయకులారా జరుగుతున్న అన్యాయాలను తెలంగాణ బీసీ సమాజం ముందల పెడదాం రండి కదలండి.
అగ్రకులాల కాడ జిందాబాద్ లు కొట్టే కార్యకర్తలు గా కాకుండా, బీరు,బిర్యాని ,నోట్ కు ఓటు ను అమ్ముకోకుండా మన ఓటు మనకే వేసుకుందాం రాజ్యాధికారం సాధిద్దాం.మన ఇస్సా, ఇజ్జత్, హుక్ మత్ కొరకు పోరాడుదాం .మే మెంతో మా వాటా అంత ,ఓట్లు మావే,సీట్లు మావే అనే నినాదంతో ఉద్యమించాలని ఆయన స్పష్టం చేశారు. బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన బీసీ ప్రజలను చైతన్యం చేసి బీసీ ఉద్యమాన్ని మరింత ఆరోగ్యదాయకంగా, తీవ్రతరంగా ఉద్యమించి బీసీలకు రావాల్సిన రాజ్యాంగ వాటా సాధించుకునేంతవరకు నిరంతరం పోరాటం చేస్తామన్నారు.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**
**Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.**
**CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427**

దిగువ శాఖలనుండి up to 30.06.2024 & MSGL, SPL 16, One Plus, Guide prepaid, Super value, ADGL and all other 6 months tenure gold loans up to 30.09.2024 and MSGB, SME Suvarna & EMI due upto 31.03.2025. Also those gold loans where interest is due and not paid up to 31.03.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు వలుసార్లు నోటీసులు వంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 10-06-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 10-06-2025 - MEDAK DISTRICT - CHEGUNTA:** 402101546, 402101568, 402101574, 402101583, 402101589, 402101594, 402101603, 402101631, 402101647, 402101660, 402101670, 402101678, 402101684, 402101687, 402101714, 402101728, 402101734, 402101759, 402101764, 402101770, 402101782, 402101800, 402101814, 402101823, 402101835, 402101836, 402101842, 402101859, 402101872, 402101887, 402101894, 402101907, 402101909, 402101910, 402101911, 402101918, 402101920, 402101927, 402101928, 402101934, 402101940, 402101945, 402101948, 402101954, 402101958, 402101966, 402101968, 402101971, 402101976, 402101987, 402101991, 402102007, 402102010, 402102034, 402102050, 402102063, 402102100, 402102116, 402102129, 402102166, 402102171, 402102177, 402102179, 402102184, 402102244, 402102245, 402102256, 402102285, 402102286, 402102306, 402102332, 402102334, 402102339, 402102343, 402102352, 402102359, 402102367, 402102373, 402102375, 402102377, 402102381, 402102388, 402102389, 402102390, 402102391, 402102394, 402102395, 402102413, 402102419, 402102432, 402102436, 402102441, 402102453, 402102454, 402102461, 402102468, 402102489, 402102493, 402102504, 402102509, 402102515, 402102524, 402102526, 402102530, 402102538, 402102570, 402102573, 402102574, 402102578, 402102580, 402102583, 402102590, 402102593, 402102595, 402102600, 402102601, 402102603, 402102605, 402102609, 402102612, 402102618, 402102619, 402102622, 402102630, 402102640, 402102650, 402102652, 402102654, 402102661, 402102668, 402102684, 402102687, 402102692, 402102693, 402102698, 402102703, 402102704, 402102705, 402102706, 402102707, 402102715, 402102719, 402102722, 402102724, 402102730, 402102734, 402102736, 402102737, 402102742, 402102745, 402102752, 402102754, 402102764, 402102771, 402102795, 402102796, 402102800, 402102810, 402102811, 402102825, 402102832, 402102833, 402102834, 402102835, 402102837, 402102838, 402102849, 402102865, 402102870, 402102888, 402102889, 402102902, 402102912, 402102923, 402102934, 402102947, 402102954, 402102978, 402102989, 402102993, 402103017, 402103038, 402103055, 402103057, 402103062, 402103066. **MEDAK:** 185900656, 185901053, 185901098, 185901111, 185901119, 185901136, 185901140, 185901147, 185901193, 185901211, 185901232, 185901235, 185901237, 185901250, 185901252, 185901263, 185901268, 185901269, 185901283, 185901323, 185901326, 185901341, 185901345, 185901352, 185901356, 185901370, 185901371, 185901384, 185901399, 185901401, 185901406, 185901414, 185901419, 185901427, 185901443, 185901471, 185901495, 185901497, 185901542, 185901544, 185901574, 185901577, 185901600, 185901625, 185901641, 185901651, 185901652, 185901669, 185901684, 185901697, 185901703, 185901716, 185901722, 185901740, 185901749, 185901756, 185901779, 185901781, 185901783, 185901795, 185901810, 185901813, 185901819, 185901822, 185901826, 185901843, 185901847, 185901853, 185901881, 185901887, 185901892, 185901902, 185901909, 185901920, 185901922, 185901930, 185901933, 185901948, 185901953, 185901957, 185901968, 185901979, 185901980, 185901994, 185902001, 185902017, 185902018, 185902025, 185902034, 185902037, 185902038, 185902039, 185902049, 185902053, 185902068, 185902069, 185902077, 185902078, 185902085, 185902088, 185902093, 185902094, 185902095, 185902096, 185902104, 185902108, 185902109, 185902112, 185902119, 185902120, 185902121, 185902125, 185902126, 185902131, 185902133, 185902137, 185902139, 185902141, 185902142, 185902151, 185902157, 185902163, 185902165, 185902169, 185902170, 185902178, 185902190, 185902193, 185902209, 185902211, 185902216, 185902217, 185902218, 185902219, 185902223, 185902224, 185902227, 185902228, 185902236, 185902257, 185902263, 185902264, 185902274, 185902283, 185902288, 185902293, 185902298, 185902309, 185902317, 185902319, 185902339, 185902359, 185902365, 185902375, 185902376, 185902384, 185902387. **RAMAYANPET:** 3261001242, 3261001247, 3261001282, 3261001291, 3261001332, 3261001338, 3261001349, 3261001357, 3261001365, 3261001371, 3261001383, 3261001386, 3261001388, 3261001402, 3261001412, 3261001416, 3261001430, 3261001435, 3261001444, 3261001447, 3261001450, 3261001464, 3261001546, 3261001548, 3261001567, 3261001604, 3261001619, 3261001629, 3261001635, 3261001639, 3261001650, 3261001654, 3261001687, 3261001695, 3261001697, 3261001698, 3261001699, 3261001709, 3261001728, 3261001753, 3261001756, 3261001774, 3261001776, 3261001780, 3261001789, 3261001809, 3261001815, 3261001817, 3261001818, 3261001826, 3261001840, 3261001843, 3261001855, 3261001860, 3261001863, 3261001865, 3261001867, 3261001870, 3261001872, 3261001881, 3261001888, 3261001892, 3261001897, 3261001902, 3261001911, 3261001924, 3261001925, 3261001939, 3261001945, 3261001949, 3261001955, 3261001962, 3261001964, 3261001969, 3261001970, 3261001971, 3261001980, 3261001985, 3261001986, 3261001987, 3261001994, 3261001998, 3261002018, 3261002036, 3261002037, 3261002054, 3261002057, 3261002062, 3261002068, 3261002073, 3261002074, 3261002079, 3261002088, 3261002101, 3261002102, 3261002105, 3261002113, 3261002136, 3261002143, 3261002148, 3261002159, 3261002161, 3261002195, 3261002231, 3261002234, 3261002240, 3261002243, 3261002247, 3261002264, 3261002269, 3261002274, 3261002282, 3261002292, 3261002299, 326100334, 326100342, 326100358, 326100359, 326100363, 326100365, 326100374, 326100384, 326100396, 326100412, 326100422, 326100424, 326100445, 326100448, 326100463, 326100465, 326100469, 326100471, 326100490, 326100493, 326100495, 326100508, 326100513, 326100539, 326100543, 326100545, 326100548, 326100553, 326100562, 326100582, 326100590, 326100594, 326100599, 326100601, 326100612, 326100616, 326100622, 326100647, 326100655, 326100666, 326100673, 326100682, 326100683, 326100693, 326100699, 326100700, 326100714, 326100720, 326100725, 326100726, 326100739, 326100740, 326100793, 326100803, 326100809, 326100810, 326100818, 326100822, 326100827, 326100832, 326100833, 326100834, 326100837, 326100847, 326100848, 326100850, 326100854, 326100855, 326100856, 326100858, 326100863, 326100864. **TUPRAN:** 4250000004, 4250000025, 4250000042, 4250000074, 4250000079, 4250000080, 4250000083, 4250000088, 4250000099, 4250000112, 4250000150, 4250000159, 4250000161, 4250000169, 4250000172, 4250000179, 4250000181, 4250000186, 4250000194, 4250000211, 4250000215, 4250000297, 4250000312, 4250000354, 425000714, 425000762, 425000774, 425000822, 425000835, 425000917, 425000968, 425000970, 425000975, 425000991, 425001010, 425001046, 425001072, 425001089, 425001095, 425001110, 425001116, 425001124, 425001128, 425001137, 425001159, 425001160, 425001174, 425001187, 425001188, 425001197, 425001216, 425001219, 425001226, 425001237, 425001256, 425001266, 425001270, 425001271, 425001281, 425001282, 425001284, 425001285, 425001299.
**Auction Date: 10-06-2025 - VIKARABAD DISTRICT - PARGI:** 258801764, 258801769, 258801802, 258801857, 258801859, 258801867, 258801875, 258801890, 258801893, 258801896, 258801897, 258801904, 258801910, 258801914, 258801932, 258801936, 258801943, 258801961, 258801975, 258801976, 258801990, 258801996, 258802009, 258802013, 258802014, 258802020, 258802023, 258802029, 258802038, 258802046, 258802050, 258802059, 258802080, 258802083, 258802084, 258802098, 258802101, 258802103, 258802104, 258802112, 258802113, 258802116, 258802118, 258802121, 258802127, …
… 3961000072, 3961000076, 3961000086, 3961000090, 3961000097, 3961000129, 3961000133, 3961000141, 3961000151, 3961000154, 3961000166, 3961000172, 3961000184, 3961000189, 3961000191, 3961000194, 3961000207, 3961000208, 3961000211, 3961000216, 3961000217, 3961000230, 3961000236, 3961000257, 3961000260, 3961000263, 396101354, 396101373, 396101452, 396101454, 396101462, 396101485, 396101501, 396101507, 396101509, 396101515, 396101544, 396101582, 396101619, 396101621, 396101622, 396101627, 396101635, 396101643, 396101648, 396101652, 396101653, 396101656, 396101657, 396101660, 396101680, 396101687, 396101692, 396101693, 396101695, 396101696, 396101697, 396101698, 396101716, 396101732, 396101741, 396101743, 396101749, 396101750, 396101751, 396101755, 396101756, 396101759, 396101762, 396101764, 396101772, 396101773, 396101777, 396101779, 396101782, 396101788, 396101796, 396101798, 396101804, 396101808, 396101813, 396101827, 396101828, 396101831, 396101868, 396101869, 396101874, 396101882, 396101885, 396101894, 396101908, 396101911, 396101918, 396101922, 396101932, 396101939, 396101945, 396101950, 396101952, 396101953, 396101958, 396101961, 396101962, 396101964, 396101970, 396101984, 396101985, 396101986, 396102007, 396102014, 396102016, 396102022, 396102027, 396102034, 396102036, 396102058, 396102081, 396102091, 396102109, 396102123, 396102125, 396102127, 396102130, 396102131, 396102137, 396102144, 396102154, 396102161, 396102163, 396102176, 396102189, 396102190, 396102195, 396102199, 396102212, 396102218, 396102222, 396102230, 396102235, 396102238, 396102245, 396102248, 396102251, 396102253, 396102258, 396102286, 396102293, 396102295, 396102299, 396102300, 396102303, 396102307, 396102308, 396102321, 396102323, 396102324, 396102325, 396102334, 396102337, 396102339, 396102341, 396102343, 396102344, 396102345, 396102348, 396102352, 396102364, 396102366, 396102374, 396102376, 396102378, 396102379, 396102381, 396102389, 396102390, 396102392, 396102393, 396102396, 396102398, 396102399, 396102402, 396102403, 396102407, 396102409, 396102410, 396102413, 396102414, 396102418, 396102423, 396102424, 396102425, 396102429, 396102432, 396102433, 396102438, 396102440, 396102445, 396102453, 396102461, 396102463, 396102464, 396102470, 396102472, 396102474, 396102476, 396102491, 396102506, 396102509, 396102515, 396102517, 396102520, 396102522, 396102525, 396102528, 396102533, 396102536, 396102549, 396102556, 396102558, 396102567, 396102576, 396102587, 396102589, 396102596, 396102610, 396102611, 396102618, 396102627, 396102631, 396102642, 396102650, 396102653, 396102662, 396102666, 396102668, 396102672.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 20-06-2025 ఉ.10.00 గం.లకు **PARGI:** FIRST FLOOR, MUTHOOTFINCORP LTD, DOOR NO:7 ABOVE HERO SHPWROOM OPP:VIGNAN JR COLLAGE, BIJAPUR HIGHWAY ROAD PARGI VIKARABAD DIST TS, TOWN, TELANGANA, 501501, **CHEGUNTA:** FIRST FLOOR, DURGAM SRINIVAS RAO BUILDING, 31533, MAIN ROAD, ABOVEMRF SHOWROOM, CHEGUNTA, TELANGANA , 502255. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.
**ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**

సూర్య
హైదరాబాద్
బుధవారం
7 మే 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# అందాల పోటీతో తెలంగాణ చిత్రం మారేనా ?

మిస్ వరల్డ్ పోటీ ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాల్లో ఒక టి. తెలంగాణ రాష్ట్రం 2025లో మిస్ వరల్డ్ పోటీకి ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణం మాత్రమే కాదు, ఒక చారిత్రక ఘట్టం కూడా. ఇప్పటివరకు భారతదేశంలో ముంబయి, ఢిల్లీ లాంటి నగరాలకే ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు పరిమితమయ్యాయి. కానీ ఇప్పుడు హైదరాబాద్ వంటి అభివృద్ధి చెందుతున్న మెట్రో సిటీకి ఇలాంటి ప్రపంచ స్థాయి ఈవెంట్ రావడం అంటే అది ఆర్థికాభివృద్ధికి, అంతర్జాతీయ గుర్తింపుకు బలమైన సూచన. ఇది కేవలం ఒక అందాల పోటీ మాత్రమే కాదు – తెలంగాణ రాష్ట్రానికి ఇది ఆర్థిక, సామా జిక, సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడే శక్తివంతమైన వేదికగా మారనుంది. ఈ కార్యక్రమం వల్ల వివిధ దేశాల నుండి వచ్చే దేశదౌత్య ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, పోటీదారులు మరియు ఇతర ప్రముఖులతో తెలంగాణ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది. ఇది మౌలిక వసతుల అభివృద్ధికి కూడా దోహదపడుతుంది.

ప్రపంచంలోని 140కిపైగా దేశాల నుంచి వచ్చిన ప్రాతినిధ్యం ద్వారా తెలంగాణ పేరు అంతర్జాతీయ స్థాయిలో వినిపిస్తుంది. టూరిజం ప్రచారంలో "విజిట్ తెలంగాణ" అనే క్యాంపెయిన్‌కు ఇది బలాన్ని ఇస్తుంది. గూగుల్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో కోట్లాదిమంది ఈ కార్యక్రమాన్ని చూసే అవకాశం ఉంది. ఈ సందర్భంగా వందల కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాట్లు జరుగుతాయి. ఇది కాంట్రాక్టర్లకు, కార్మికులకు, హోటల్ రంగానికి ప్రత్యక్ష లాభం. ఇది స్థానిక ప్రజలకు ఉద్యోగ అవకాశాలను కలిగిస్తుంది.

మిస్ వరల్డ్ పోటీ సందర్భంగా రాష్ట్రాన్ని సందర్శించేందుకు వివిధ దేశాల నుండి పర్యాటకులు వస్తారు. హైదరాబాదు నగరంలోని చార్మినార్, గోల్కొండ కోట, హుస్సేన్ సాగర్, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి ప్రముఖ ప్రదేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. టూరిజం రంగంలో హోటల్స్, రిసార్ట్స్, గైడ్‌లు, ట్రావెల్ ఏజెన్సీలు భారీ ఆదాయం పొందుతాయి. హోటల్ మరియు హాస్పిటాలిటీ, స్టేజ్ డెకరేషన్ , సౌండ్ లైటింగ్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి రంగాల్లో ఉపాధి ఏర్పడుతుంది ఈ పోటీలు జరిగే సమయంలో. స్థానిక హస్తకళా ఉత్పత్తులు, టెక్స్టైల్, జ్యువెలరీ, హ్యాండ్‌లూమ్, పర్ల్ వర్క్ వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ఎస్ఎంఈలు తమ సేవలు ప్రదర్శించేందుకు కార్యక్రమాన్ని వేదికగా మలుచుకుంటాయి. గతంలో జీ 20, ఫార్మాసిటీ, టెక్ హబ్ బ్రాండ్‌గా ఎదిగిన తెలంగాణకు ఇది మరో మైలురాయి.

ఈ అందాల పోటి ద్వారా ప్రభుత్వం పన్నులు, లైసెన్సులు, వేదిక అద్దె, టికెట్ అమ్మకాలు, ప్రైవేట్ స్పాన్సర్‌షిప్‌లు వంటి మార్గాల్లో భారీ ఆదాయం పొందగలదు. మిస్ వరల్డ్ పోటీ ద్వారా రాష్ట్రం అంతర్జాతీయంగా ఒక బ్రాండ్‌గా ఎదుగుతుంది. దీనివల్లవిదేశీ పెట్టుబడిదారుల దృష్టి తెలంగాణపై పడుతుంది. స్టార్ట్‌అప్స్, టెక్ కంపెనీలు, ఫిల్మ్ ఇండస్ట్రీలు తెలంగాణలో స్థిరపడాలనే ఆలోచన చేస్తాయి. ఈ పోటీ మహిళల వ్యక్తిత్వాన్ని, సామాజిక బాధ్యతను, సామర్థ్యాన్ని ప్రదర్శించే వేదిక. ఇది యువతలో మహిళల సాధికారతపై అవగాహన పెంచుతుంది. మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా దీని ద్వారా ప్రోత్సాహాన్ని పొందుతాయి. మిస్ వరల్డ్ వేదికపై తెలంగాణ సాంప్రదాయ నృత్యాలు, సంగీతం , హస్తకళలు ప్రదర్శించబడతాయి.

మిస్ వరల్డ్ పోటీ సోషల్ మీడియా, లైవ్ స్ట్రీమింగ్, ఏ ఆర్ లేదా వి ఆర్ ప్లాట్‌ఫాంలపై ప్రసారం చేయడం వలన రాష్ట్రానికి డిజిటల్ గుర్తింపు కలుగుతుంది. యువతలో డిజిటల్ పరిశ్రమపై ఆసక్తి పెరుగుతుంది. డిజిటల్ స్టార్టప్స్‌కు అవకాశాలు ఏర్పడతాయి. మిస్ వరల్డ్ పోటీ వేడుకలో పాల్గొన్న యువత, సోషల్ మీడియాలో షేర్ చేసే సందర్భాలు కూడా భవిష్యత్తులో తెలం గాణ ఖ్యాతిని విస్తరిస్తాయి. ఇతర రాష్ట్రాల యువత ఈ కార్యక్రమం కారణంగా హైదరాబాద్‌ను గొప్ప నగరంగా చూస్తారు. ఈ పోటి ద్వారా విదేశీ మీడియా సంస్థలు రాష్ట్రంపై కథనాలు ప్రసారం చేస్తాయి. పెట్టుబడిదారులు రాష్ట్రాన్ని పరిశీలిస్తారు గ్లోబల్ కొలాబొరేషన్‌కు మార్గం సిద్ధమవుతుంది. తెలంగాణ యొక్క చరిత్ర, సంప్రదాయాలు ప్రపంచ ముఖంపై కనిపించడంతో రాష్ట్రానికి ఇది గొప్ప గౌరవంగా నిలుస్తుంది. ఇది జాతి ఐక్యతను, సాంస్కృతిక ఐక్యతను పెంచుతుంది.

ఈ అంతర్జాతీయ పోటీ వల్ల ఇక నుండి తెలంగాణ అంతర్జాతీయ ఈవెంట్లకు వేదికగా మారుతుంది. సినిమా షూటింగ్‌లు, ఆర్ట్ ఫెస్టివల్స్ హైదరాబాదును ఎంచుకుంటాయి. విద్యా, ఆరోగ్య రంగాల్లో పెట్టుబడులు పెరుగుతాయి. దీని తర్వాత విదేశీయులు కూడా హైదరాబాద్‌ను విద్య, సినీ, ఫ్యాషన్ రంగాల్లో అవకాశాల నగరంగా పరిగణిస్తారు. తెలంగాణ విద్యా రంగానికి విదేశీయుల ఆదరణ పెరుగుతుంది. దీనివల్ల విదేశీ విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం.

మిస్ వరల్డ్ పోటీ అంటే కేవలం అందాల ప్రదర్శన మాత్రమే కాదు – ఇది మహిళలలో దాగి ఉన్న ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప వేదిక. తెలంగాణలో ఈ పోటీ జరగడం ద్వారా మహిళలకు ఎన్నో అవ కాశాలు అందుబాటులోకి వస్తాయి. మిస్ వరల్డ్ పోటీ వేదికపై పాల్గొనేవారు కేవలం వారి అందాన్ని కాకుండా, ఆత్మవిశ్వాసం, ప్రజలు, సమస్యలపై అవగాహన, కమ్యూనికేషన్ స్కిల్స్, సోషల్ సర్వీస్ వంటి అంశాలలో కూడా మెరుగ్గా ఉండాలి. ఇది మహిళల్లో లీడర్‌షిప్ లక్షణాలను పెంపొందించడానికి దోహదం చేస్తుంది. తెలంగాణలో ఈ పోటీ జరగడం వల్ల స్థానిక యువతులకు స్ఫూర్తిగా మారుతుంది.

మిస్ వరల్డ్ పోటీ జరిగిన రాష్ట్రాల్లో ఫ్యాషన్, మోడలింగ్, సినిమా, మీడియా రంగాల్లో మహిళలకు అవకాశాలు పెరుగుతాయి. తెలంగాణలో కూడా ఇలాంటి అవకాశాలు పెద్ద సంఖ్యలో ఏర్పడతాయి. ఇది యువతులకి తమ కెరీర్‌ను కొత్త కోణంలో అన్వేషించేందుకు వీలు కల్పిస్తుంది. దీని కోసం హస్తకళలు, డిజైనింగ్, బ్యూటీ ప్రొడక్ట్స్, హ్యాండ్‌లూమ్ వస్తువులు వంటి రంగా ల్లో మహిళలు నడిపే చిన్న పరిశ్రమలకు మార్కెట్ లభిస్తుంది. ఈవెంట్‌ను కేంద్రంగా చేసుకొని మహిళా పారిశ్రామికవాదులు తమ వ్యాపారాన్ని దేశవాప్తంగా విస్తరించవచ్చు.

మిస్ వరల్డ్ పోటీ తెలంగాణ రాష్ట్రానికి ఒక అపూర్వ అవకాశం. ఇది కేవలం ఒక అందాల పోటీ కాదు. ఇది ఆర్థికాభివృద్ధికి, సామాజిక పురోగతికి, సాంస్కృ తిక పరిరక్షణకు, మరియు అంతర్జాతీయ గుర్తింపుకు పునాది. ఈ పోటీ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. తెలంగాణను ప్రపంచంలో ఒక ప్రత్యేక స్థాయికి తీసుకెళ్లే వేదికగా మిస్ వరల్డ్ పోటీ నిలవబోతోంది.

# రాజకీయ అవినీతిపై ధ్వజమెత్తుతున్న న్యాయవ్యవస్థ

తేజస్వి
హైదరాబాద్

**■ రాజ్యాంగంలో న్యాయాన్ని సమర్ధవంతంగా అమలుచేస్తోంది ■ అవినీతితో సంబంధం ఉన్న ప్రముఖులు వత్తిడి పెరుగుతోంది ■ అయినా తలొగ్గని అత్యంత కఠినమైన సమర్థత ■ ప్రపంచంలో అద్భుత శక్తివంతమైన వ్యవస్థ మనదే ■ అనేక మంది రాజకీయ భవిష్యత్తు సందిగ్ధంగా మార్చిన వ్యవస్థ అది**

భారతదేశంలో న్యాయవ్యవస్థ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనదిగా పరిగణించబడుతుంది. భారత రాజ్యాంగంలో న్యాయాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, ముఖ్యంగా రాజకీయ నాయకులు మరియు ప్రముఖ వ్యక్తుల కేసులలో, ఒక పెద్ద సవాలుగా మారింది. రాజకీయ నేతలు, ముఖ్యంగా అవినీతితో సంబంధం ఉన్న ప్రముఖులు, తరచుగా వారి హోదా, ప్రభావం మరియు అధికారంతో న్యాయ వ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా చేస్తారు. కానీ, భారతదేశంలోని న్యాయవ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లను నిర్లక్ష్యం చేసి, సాధారణ ప్రజల విధులను సమర్థంగా, న్యాయ-సహితంగా అమలు చేస్తూ, అత్యంత కఠినమైన మరియు సమర్థతతో తీర్పులు ఇస్తుంది. దీనికి తాజా ఉదాహరణే సెంథిల్ బాలాజీ ఉదంతం. సెంథిల్ బాలాజీ, తమిళనాడు రాష్ట్రంలో ప్రముఖ రాజకీయ నాయకుడిగా, 2011 నుండి 2016 వరకు రవాణా మంత్రిగా పనిచేసాడు. ఆయన రాజకీయ ప్రస్థానం తమిళనాడులో అనేక దశల్లో అభివృద్ధి చెందింది. ఆయన తమిళనాడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక ప్రముఖ నేతగా రాజకీయ రంగంలో అడుగుపెట్టాడు, కానీ బహుళవిధాలుగా మరిం త ప్రభావవంతమైన నాయకుడిగా ఎదిగాడు. తమిళనాడులోని ప్రజలతో బలమైన సంబంధం ఉన్న బాలాజీ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో కూడా చాలా చురుకుగా పాల్గొన్నాడు.

రాజకీయ వ్యూహాలతోపాటు, ఆయనకు సమర్థమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కూడా ఉంది. పలు దశలలో, ఆయన తన రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమైన అధికారిక భూమికలు పోషించాడు, కానీ 2016 లో రవాణా శాఖ మంత్రిగా బోధించిన కాలంలో అవినీతి ఆరోపణలు తెచ్చుకోవడంతో ఆయన రాజకీయ భవిష్యత్తు సందిగ్ధంగా మారింది. ఆయన మీద వచ్చిన అవినీతి ఆరోపణలు, ముఖ్యంగా రవాణా శాఖ మంత్రిగా ఉండగా, ప్రభుత్వ ఉద్యోగాల కోసం బరుసుగా భారీగా లంచాలు తీసుకోవడం మరియు అవినీతిని నిర్వహించడం. ఈ ఆరోపణలు ఒక్కటే కాకుండా, అనేక ప్రజా సంస్థలు, అధికారులు, మరియు పలు వ్యక్తుల సహకారంతో ఒక పెద్ద స్కామ్ ఏర్పడినట్లు ప్రకటించారు. మాజీ మంత్రిగారు మరియు ఆయన సోదరుడు ఉద్యోగాల కోసం డబ్బులు వసూలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ వివాదం ఒక్కో దశలో మరింత తీవ్రమైనది, దీంతో ఆయన మీద ఎఫ్ ఐ ఆర్ లు నమోదయ్యాయి, తద్వారా 2000 కి పైగా వ్యక్తులు మరియు 550 పైగా సాక్షులు ఆ కేసులో ప్రస్తావించబడ్డారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) ఆధ్వర్యంలో ఈ కేసును విచారించటం ప్రారంభమైంది. ఆయనపై భారీగా మనీ లాండరింగ్ ఆరోపణలు ఉంచబడ్డాయి. అంతకుముందు, ఈ కేసులో గణనీయమైన డబ్బు వ్యవహారాల గురించి దర్యాప్తు ప్రారంభమైంది. ఈ దర్యాప్తు కారణంగా, సెంథిల్



బాలాజీ జూన్ 14, 2023 న అరెస్టయ్యాడు, మరియు అతనికి బెయిల్ ఇవ్వడం కూడా తమిళనాడు హై కోర్టు నిరాకరించింది.

తమిళనాడు హై కోర్టు బాలాజీపై ఉన్న అత్యంత తీవ్రమైన ఆరోపణలను దృష్టిలో ఉంచుకుని బెయిల్ దరఖాస్తును నిరాకరించింది. కోర్టు, ఈ ఆరోపణలు తీవ్రమైనవి కావడంతో, విచారణలో సాక్ష్యులను కూడా ఆటను ప్రభావితం చేయవచ్చని సూచించింది. ఆ సమయంలో అసెంబ్లీ సభ్యుడిగా ఉన్న బాలాజీ తన రాజకీయ ప్రమాణాలను ఉపయోగించి విచారణను అవమానపరచవచ్చని కోర్టు భావించింది. ఇది ప్రత్యేకంగా అత్యంత సమర్థవంతమైన రాజకీయ నాయకుడిగా సెంథిల్ ఉన్నప్పటికీ, న్యాయవ్యవస్థ నేరస్థుడి పట్ల వ్యవహరించినట్లే వ్యవహరించింది.

బాలాజీ కోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీం కోర్టుకు అపీల్ దాఖలు చేశాడు. సుప్రీం కోర్టు ఈ కేసులో రెండు పక్షాల అభిప్రాయాలను చక్కగా పరిశీలించి, కేసు వివరణకు ప్రాముఖ్యత ఇచ్చింది. సుప్రీం కోర్టు, పీఎంఎల్‌ఏ కింద ఉన్న అత్యంత తీవ్రమైన ఆరోపణలు మరియు అవినీతి కేసులలో మౌలిక హక్కులు సమర్థంగా రక్షించడానికి హక్కును సమతుల్యం చేయాలని నిర్ణయించుకుంది. అందువల్ల, కోర్టు బైల్ నిరాకరించింది.

ఇక తప్పనిసరి పరిస్థితుల్లో బాలాజీ ఈ మధ్యే మంత్రి పదవికి రాజీనామా చేసాడు. ఈ ఘటన రాజకీయ వ్యవస్థలో ఉండే అవినీతికి న్యాయ వ్యవస్థ ఎలా బదులు చెప్పగలదో నిరూపించే విషయం. ఈ మొత్తం కేసు రాజకీయ నాయకులపై జరిగిన అవినీతి ఆరోపణలతో, న్యాయ వ్యవస్థ పై ఉన్న విశ్వసనీయతను ప్రతిబింబిస్తుంది.

ఈ ఒక్క కేసు విషయంలోనే కాదు గతంలో కూడా వివుధ రాజకీయ అవి నీతి పరులను కోర్ట్ లు కఠినంగానే శిక్షించాయి. లాలూ ప్రసాద్ యాదవ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, తన అవినీతికి సంబంధించిన కేసుల్లో దోషిగా తీర్పు పొందాడు. ఒక అవినీతి కేసు విషయంలో లాలూ ప్రసాద్ యాదవ్ కు 2013లో శిక్ష విధించబడింది. దీనిలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, అక్రమ రవాణా, మరియు కొరప్షన్ ఆరోపణలు ఉన్నాయ. ఈ కేసులో లాలూ ప్రసాద్ తో పాటు అనేక ఇతర ప్రభుత్వ అధి కారులు కూడా ఇబ్బందులకు గురయ్యారు. 2000 కోట్ల రూపాయిల కేటాయింపులు అవినీతికి గురైనట్లు వెలుగులోకి వచ్చాయి. ఇది ఆయన రాజకీయ జీవితం పై తీవ్ర ప్రభావం చూపింది, అంగీకారాన్ని, ప్రజల విశ్వా సాన్ని కోల్పోయాడు. 2017లో, ఆయనపై మరో అవినీతి కేసు రికార్డు చేయబడింది, దీని కారణంగా అతడికి జైలు శిక్షలు ఎదురయ్యాయి.

జయలలిత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అవినీతి కేసు కేసులో కూడా దోషిగా నిరూపితమయ్యారు. ఆమెపై నిర్వహణలో కట్టుబడి ఉన్న భవనాల సేకరణ, అక్రమ ఆర్థిక లావాదేవీలు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలు ఉన్నాయ.

ఈ కేసులో జయలలితకి 4 సంవత్సరాల జైలు శిక్ష విధించబడింది. తర్వాత బయటికి వచ్చినా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికీ కూడా ఎటువంటి సడలింపులు ప్రకటించలేదు న్యాయస్థానం. కరీమ్ లాల్, మణిపూర్ రాజకీయ నాయకుడు, తనను అనుచరులతో కలిసి ప్రభుత్వ నిధులను దోచుకున్నట్లు, అవినీతి మరియు అక్రమ రవాణా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయనకు కూడా జైలు శిక్ష పడింది.

ఈ ఉదాహరణలు భారతదేశంలో అవినీతికి, రాజకీయ నేరాలకు సంబంధించిన వివిధ కేసుల్ని దృష్టిలో ఉంచుకుని న్యాయవ్యవస్థ ఎలా పనిచేస్తున్నదో స్పష్టం చేస్తాయి. రాజకీయ నాయకులపై అవినీతి ఆరోపణలపై న్యాయవ్యవస్థ కఠినంగా వ్యవహరిస్తూ, తమ అధికారాన్ని పరిరక్షించడం చాలా ముఖ్యం.

ఈ తీర్పులను అనేక కోణాల్లో చూడవచ్చు. మొదటగా, భారతీయ న్యాయవ్యవస్థ తన గౌరవాన్ని, విశ్వసనీయతను, సమానతను అనుసరిస్తూ, రాజకీయ ప్రభావాలన్నింటిని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటూ పోగలదు. రెండవ దశలో, రాజకీయ నాయకుల కేసులన్నింటిలోనూ, తుది అధికారం న్యాయ వ్యవస్థదే. న్యాయ వ్యవస్థల నిష్పక్షపాత ధోరణే భారత దేశ ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష.

# వీడీసీల ఆగడాలపై ప్రభుత్వం అడ్డుకట్టు వేయాలి



మన్నారం నాగరాజు
95508 44433

**■ పల్లెల అభివృద్ధి లో పంచాయితీ రాజ్ వ్యవస్థ కీలకం ■ అధికార వికేంద్రీకరణ ఆవశ్యకతను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ■ పంచాయతీలకు ప్రత్యేక విధులు, నిధులుకేటాయింపులు ■ అంబేడ్కర్ అడుగులలో నడుస్తున్న తెలంగాణ సర్కారు ■ అయితే నేటికీ ఆధిపత్యం కొనసాగిస్తున్న విల్లేజ్ డెవలప్మెంట్ కమిటీలు**

గ్రామ స్వరాజ్యం అభివృద్ధి చెందాలంటే దేశం పురోగతిసాధించినట్టని జాతిపిత మహాత్మా గాంధీతో పాటు భారత రత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విశ్వసించేవారు. ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామాలు, పంచాయతీల అభివృద్ధికోసం కృషి చేస్తుంది. గ్రామ వ్యవస్థకు పెట్టిందిపేరైన మన దేశంలో గ్రామాల అభివృద్ధికి పంచాయతీ రాజ్ వ్యవస్థయేసరైనమార్గమనితలచినకాంగ్రెస్ తెలంగాణలో కూడా అదే పంథాను కొనసాగిస్తుంది. గ్రామాలు, పల్లెల అభివృద్ధితో పాటుప్రజలకు సకలసౌకర్యాలు కల్పించేందుకు పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టతకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతోంది. గ్రామాల అభివృద్ధికి స్థానికస్వపరిపాలనఅవసరం. దీని కోసం అధికార వికేంద్రీకరణ ఆవశ్యకతను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆ దశలోచర్యలు తీసుకోవడంతో దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ట స్థితికి చేరుకుంది. భారత దేశంలో దాదాపు 30 లక్షల మంది ప్రజా ప్రతినిధు లతో నడుస్తున్న పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ. దేశానికి వెన్నెముకగా పనిచే స్తున్న పంచాయతీ రాజ్ వ్యవస్థలో భాగంగా దేశ వ్యాప్తంగా సుమారు 797, (నవంబర్ 2023) వరకు జిల్లాలు, దాదాపు 6097 మండలాలు , 2,3805,గ్రామపంచాయతీలు పనిచేస్తున్నాయి. స్వపరిపా లన కోసం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక విధులు, నిధులుకేటాయించారు. వీడీసీల ఆగడాలు ఆధిపత్యపు వ్యవస్థ, ఊరి బహిష్కరణలపై సామాజిక బహిష్కరణ వీడీసీలు (విల్లేజ్ డెవలప్మెంట్ కమిటీలు)గ్రామీణాభివృద్ధికి పనిచేయాల్సిన సంస్థలు. కానీ కొన్ని ప్రాంతాల్లో వీటివల్ల ఆధిపత్యపు వ్యవస్థ ప్రబలుతోంది. ముఖ్యంగా సామాజికంగా బలహీన వర్గాలపై దాడులు, భీషణలు, బహిష్కరణలు పెరుగుతున్నాయి. వీడీసీలు ప్రజాస్వామ్య బద్ధంగా కాకుండా, కొన్ని కులాధిపత్య గుంపుల ఆధీనంలో పనిచేస్తున్నాయి. ఇది గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రవర్తన.

ఊరి బహిష్కరణలు గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతున్న దారుణాలుగా నిలుస్తున్నాయి. వేరే కులానికి చెందిన వారితో సం భాషించినందికో, వివాహం చేసుకున్నందికో, గ్రామపు "అభిప్రా యానికి" వ్యతిరేకంగా మాట్లాడినందికో సామాన్యులను గ్రామం నుండి బహిష్కరిస్తున్నారు. ఇలాంటివి మన రాజ్యాంగ హక్కులకు విరుద్ధం. అయితే వీడీసీలు లేదా గ్రామ పెద్దలు దీనిని "సామాజిక నియమం" పేరుతో అన్యాయంపరుస్తున్నారు. సామాజిక బహిష్కరణ అనేది ఒక్క వ్యక్తిని కాదు, కుటుంబాన్ని, వారి జీవనోపాధిని, బంధాలను మొత్తం నాశనం చేసే చర్య. ఇంట్లో నీరు ఇవ్వకపోవడం, షాపులో సరుకులు అమ్మకపోవడం, పనులు ఇవ్వకపోవడం లాంటి అనేక రూపాల్లో ఇది జరుగుతుంది. దీని వల్ల ఆ వ్యక్తి వలస వెళ్ళాల్సి రావడం, పిల్లల చదువు మధ్యలో ఆగిపోవడం, కుటుంబం మానసిక క్షోభకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. ఇలాంటి చర్యలపై ప్రభుత్వం, న్యాయవ్యవస్థ కఠినంగా స్పందించాల్సిన అవసరం ఉంది. 1955 లో వచ్చిన "ప్రివెన్షన్ ఆఫ్ అట్రా సి టీస్ యాక్ట్", 2015 సవరణలు వంటి చట్టాలు ఉన్నప్పటికీ, వాటి అమలు గ్రామాల్లో చాలా తక్కువగా ఉంది. పోలీసు యంత్రాంగం కూడా ఆధిపత్య వర్గాల ఒత్తిడికి లోనవుతున్న సందర్భాలు ఉన్నాయి. వీడీసీల ఆధిపత్యాన్ని కట్టడి చేయాలి. ప్రతిగ్రామంలోప్రజాస్వామ్య బద్ధం గా ఏర్పడిన కమిటీలు, వారి నిర్ణయాలు రాజ్యాంగ పరిమితులలో ఉండాలి. కుల, మత, లింగ భేదాల ఆధారంగా తీసుకునే ఏ నిర్ణయాన్నైనా తప్పుబట్టే చైతన్యం గ్రామస్తుల్లో పెరగాలి. ఈ సమస్య సామాజికంగా కూడా ఎదుర్కోవాల్సినది. విద్య, చట్ట అవగాహన, ఎస్సీ/బీసీ/మైనారిటీ సంఘాల చైతన్యం ద్వారా ఊరి బహిష్కరణలపై పోరాటం సాగించాలి. గ్రామీణ భారతాన్నిసమానత్వపూరితంగా తీర్చిదిద్దాలంటే వీడీసీల ఆధిపత్యాన్ని అంతం చేయాలి. గ్రామాల్లో చట్టం రాజ్యం కొనసాగాలి, ఆధిపత్యం కాదు. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం జరగగలదు.

**ఇక అసలు విషయానికి వద్దాం.** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్దం దాటినా, గ్రామీణ పాలనలో శాసించే విధానాలు మారలేదు. గ్రామీణ సమాజాల్లో ప్రధానంగా వీడీసీల (విలేజ్ డెవలప్మెంట్ కమిటీలు) ఆధిపత్యం పెరిగిపోయింది. ఇవి అసలుగాంద్రంగాఉండాల్సినగ్రామ-సభను, ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తున్నాయి. వీడి సభ్యులుస్థానిక రాజకీయనాయకుల ఒత్తిడితోనియమితులవుతూ ,గ్రామాల భవితవ్యాన్ని తాము నిర్ణయించుకోవచ్చన్నఉద్దేశంతో అరాచకాలకు పాల్పడుతున్నారు. కుల ఆధిపత్య వ్యవస్థకి చట్టబద్దముద్రవిడిసీలు అధికారికంగాగ్రామ అభివృద్ధి కోసంఏర్పాటు అయినా, వాస్తవంలో ఇవి కొన్ని కులాల ఆధిపత్యాన్ని స్థిరపరిచే మునుసుబు అవుతున్నాయి. ప్రధానంగా ఒకే కులం లేదా మతానికి చెందిన వారు వీడీసీల్లో ఆధిపత్యం సాధించడంతో ఇతర వర్గాలపై వివక్ష, దమన విధానాలు చెలామణి అవుతున్నాయి. దళితుల భూముల ఆక్రమణఅధికారాన్ని అడ్డుపెట్టుకుని వీడీసీ సభ్యులు దళితులకు చెందిన పట్టా భూములను బెదిరిం పులు, అతి తక్కువ ధరలతోకొనుగోలుచేయడం జరుగుతోంది. గ్రామాల్లోని కిరాణా దుకాణాలు,బేకరీలు, వైన్స్, మార్కెట్లు, వడ్డీ వ్యాపారాలు అన్నీ వీడీసీకి చెందిన వ్యక్తులదే కావడం వల్ల ఇతరులుపోటీకిరాలేనిపరిస్థితి ఏర్పడు తోంది. వీడీసీలకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై ఊరి బహిష్కరణ విధించడం, బహిరంగంగా అవమానించడం వంటి తీరుతో ప్రజాస్వామ్య స్వరాన్ని అణచివేస్తున్నారు. చట్టపరంగావీడీసీలకు పరిమితి ఉన్నా, గ్రామ పంచాయతీలపై వీరి ప్రభావం అధికంగా ఉంది. అధికార యంత్రాంగం ఈ వ్యవస్థపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. అధికారులు వీడీసీల ఆధీనంగా పనిచేస్తుండటమే దీనికి నిదర్శనం. తహసీల్దార్, ఎంఇఓ, ఎంపీడీవోలు. స్థానికఅధికారులు వీడీసీలవద్దఒత్తిడి కారణంగాని ష్క్రియ లు అయ్యారు. అసలు గ్రామంలో ఎవరి పక్షంలో ఉన్నారన్న దానిపైనే వారితో వ్యవహార రీతులు మారుతున్నాయి. బెదిరింపులు, భూమి ఆక్రమణ వంటి ఫిర్యాదులు ఉన్నా, పోలీసులు కేసులు నమోదు చేయకుండా పాక్షిక వైఖరి కనబరిచే ఘటనలు విస్తృతంగా ఉన్నాయి. చట్టాల్ని తాము తయారు చేసుకున్నట్టు వ్యవహరిస్తూ, గ్రామంలో న్యాయాన్ని తమ చేతుల కింద పెట్టుకున్నట్లు నడుచుకుంటున్నారు. మేము చెప్పిందే వేదం అంటూ శాసనాలు చేస్తున్నారు. వీడీసీల పై కొన్ని కేసులు వివరాలు. సంఖ్యా గణాంకాలు (2022-2024 మధ్యకాలం): సుమారు రాష్ట్రవ్యాప్తంగా వీడీసీల ఆధిపత్య దుర్వినియోగానికి సంబంధించి 130కి పైగా కేసులు నమోదయ్యాయి

వీటిలో 35% కేసులు ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్) చట్టం కింద నమోదు అయ్యాయి. 25% కేసులు పోలీసు దర్యాప్తు తర్వాత విచారణ దశలో ఉన్నాయి. మిగిలిన కేసుల్లో బాధితులపై సామాజిక ఒత్తిడి కారణంగా ఫిర్యాదులు వెనక్కి తీసుకోవడం గమనార్హం. ఇక సమాజ విభజనకు అవకాశం,ఎలాంటి సమస్య వచ్చినా దానిని కుల, మతరూపంలో విభజించి, కొందరికి తలపట్టించి, మిగిలినవారిని అవమానించే స్థితి. తక్కువ ధరకే భూములు కొట్టేయడం. లక్షల విలువ చేసే భూములను దళితులు, వెనుకబడిన తరగతుల వారి నుంచి బెదిరింపుల ద్వారా తక్కువ ధరకే తీసుకోవడం . ఇక కొంతమంది అధిక వడ్డీ రేట్లతో గ్రామస్తులకు అప్పులు ఇచ్చి అప్పుల ఊబిలోకి నెట్టుతున్నారు. ఇలాంటి వ్యవస్థను ఎదిరిస్తూ కొన్ని దళిత సంఘాలు, బీసీ. ఎంబీసీ. మైనారిటీల సంఘాలు పోరాటానికి దిగుతున్నా, రాజకీయంగా వీరికి పెద్దగా మద్దతు లభించడం లేదు. వాస్తవంగా ఇదే ప్రజాస్వామ్య వ్యవస్థకు శాపంగా మారుతోంది. కొన్ని గ్రామాల్లో దళితులు వీడీసీలకు వ్యతిరేకంగా గ్రామ సభలో ఎదిరిస్తూ, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇక బహిష్కరణలు, బెదిరింపులపై మానవ హక్కుల సంఘాలు స్పందించినా, ప్రభుత్వ స్థాయిలో స్పందన లేదు. ఇలాంటి అన్యాయాలను అరికట్టాలంటే కేవలం ప్రజల ఆక్రోశం చాలదు, చట్టపరమైన చర్యలు అవసరం. విడిసీలపై నియంత్రణ చట్టం. వీడీసీల కార్యకలాపాలను నియంత్రించే ప్రత్యేకచట్టం తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసులకు ప్రత్యేక హోదా. గ్రామీణ హింస, బెదిరింపుల విషయంలో విచారణకు ప్రత్యేక పోలీసు విభాగం ఏర్పాటు చేయాలి. దళిత భూముల కొనుగోలు చట్టబద్ధంగా ఆపేందుకు ప్రత్యేక నిబంధనలు తీసుకురావాలి. ఊరి బహిష్కరణలపై సామాజిక బహిష్కరణ వంటి చర్యలు తీసుకునే వారికి చట్టబద్ధంగా శిక్షలు విధించేలా చట్టాన్ని కఠినతరం చేయాలి. ఒక వ్యక్తిని కుల ఆ ధారంగా అవమానించడం, దూషించడం, బహిష్కరించడం, ఊరు నుంచి తరిమేయడం, "అంటరానివోడవు" అంటూతక్కువచేసిమాట్లాడటం,అత్యాచారాలు, వివక్ష, మరియు మానవ హక్కుల ఉల్లంఘనలు. భారత రాజ్యాంగం మరియు భారత శిక్షాస్మృతి ప్రకారం ఇవి శిక్షార్హమైన నేరాలు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 17, 21. సమానత్వ హక్కు చట్టం ముందు ప్రతి ఒక్కరికి సమాన హక్కు కలదు. కులమూ, మతమూ, జాతీ, లింగమూ ఆధారంగా వివక్ష నిషిద్ధం.

ఆర్టికల్ 15(2): పబ్లిక్ ప్రదేశాల్లో ప్రవేశం, సేవల్లో వివక్ష నిషిద్ధం.

ఆర్టికల్ 17: అంటరానితనానికి వ్యతిరేకంగా స్పష్టమైన నిషేధం. దీనికి అనుగుణంగా "అంటరానితన నిర్మూలన చట్టం – 1955" రూపొందించబడింది.

ఆర్టికల్ 21: ప్రతి ఒక్కరికీ జీవన హక్కు, గౌరవంతో బ్రతికే హక్కు. ఎస్సి, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం, 1989

ఈ చట్టం ముఖ్యంగా దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, అవమానాలు, బహిష్కరణలు వంటివి నిరోధించేందుకు తీసుకువచ్చారు. ఈ చట్టం ప్రకారం కింది చర్యలు నేరంగా పరిగణించబడతాయి ,కుల పరంగా దూషించటం."అంటరాని" అని పిలవడం. ఊరినుంచితరిమి వేయడం. పబ్లిక్,ప్రదేశాల్లోఅవమానించడం. సామాజికంగా బహిష్కరించడం. కనీసం 6 నెలల నుండి జీవిత ఖైదు వరకూ శిక్ష పడవచ్చు. దోషికి జరిమానా కూడా విధించవచ్చు. దీన్ని నాన్-బెయిలబుల్ నేరంగా పరిగణిస్తారు. ఐపిసి సెక్షన్లు(భారతశిక్షాస్మృతి)

ఐపిసి 153ఏ,కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం ు 3 ఏళ్ల వరకు శిక్ష.

ఐపిసి 505(2), సామాజిక గ్రూపుల మధ్య శాంతిని భంగపెట్టే వ్యాఖ్యలు ు 3 ఏళ్ల వరకు శిక్ష.

ఐపిసి 504,ఉద్దేశపూర్వకంగా అవమానించడం, ఘర్షణకు దారి తీయడం ు 2 ఏళ్ల వరకు శిక్ష.

ఐపిసి 506,బెదిరింపులు ు 2 ఏళ్ల వరకు శిక్ష లేదా జరిమానా.

**మరిన్ని నిబంధనలు:** బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు. %ూజ, ూు% కేసుల్లో ప్రత్యేక పోలీసు అధికారుల విచారణ అవసరం. చట్టం ప్రకారం బాధితుడికి న్యాయ సహాయం, భద్రత, నష్టపరిహారం లభించాలి. ఈ చట్టం క్రింద కేసుల విచారణ ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్లో జరగాలి. ఇకతెలంగాణ రాష్ట్రం సమాజ హితాన్ని కోరే శక్తిగా ఎదగాలంటే, గ్రామస్థాయిలోని ఆధిపత్య రాజకీయాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. వీడీసీలకు చట్టంగా ఉన్న హద్దులకంటే ఎక్కువగా ఉన్న అధికారాన్ని వేరే దిశలో మలచాలి. ప్రజలు స్వేచ్ఛగా బతికే హక్కు, అభిప్రాయాన్ని వ్యక్తపరచే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఈ హక్కులను పరిరక్షించాల్సింది మన ప్రభుత్వం, మన సమాజం. లేకపోతే%ొ% ఈ చీకటి పాలన దుర్మార్గమైన వీడీసీల వ్యవస్థపై ప్రభుత్వం నిఘా ఉంచాలని వీడీసీల రక్షణ కవచంగా వ్యవహరించాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు కొంతమంది ప్రభావిత వర్గాలకు ఆయుధంగా మారుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టరేట్లు, మరియు మానవ హక్కుల సంఘాలు ఈ దుర్వినియోగాన్ని అరికట్టే విధంగా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాల్సిన అవసరం ఉంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

# సూచీల రెండ్రోజుల లాభాలకు విరామం

## సెన్సెక్స్ 155 పాయింట్లు, నిఫ్టీ 81 పాయింట్లు చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. మాక్‌డ్రిల్స్ నిర్వహించాలంటూ కేంద్రం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తొచ్చన్న అంచనాలతో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీనికి తోడు తమ దేశంలో ఔషధాల ఉత్పత్తికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ ప్రభావం మన ఫార్మా స్టాక్స్పై పడింది. వడ్డీ రేట్లపై బుధవారం అమెరికా ఫెడరల్ రిజర్వ్ నుంచి నిర్ణయం వెలువడనుండడంతో మదుపర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో రెండ్రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ 24,400 దిగువకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 80,907.24 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,796.84) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,481.03 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 155.77 పాయింట్ల నష్టంతో 80,641.07 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 81.55 పాయింట్ల నష్టంతో 24,379.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, టాటా మోటార్స్, ఎస్బీఐ, అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్టెల్, టాటా స్టీల్, మహీంద్రా %డ% మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61.88 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు మళ్లీ 3,400 డాలర్లకు చేరువవుతోంది. ప్రస్తుతం 3,391 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




# అనిశ్చితి విముక్తిని అధిగమిస్తుందా?



అమెరికా ఏప్రిల్ 2ను విముక్తి దినోత్సవంగా చెబుతూ పరస్పర (రెసిప్రోకల్) సుంకాలను ప్రకటించింది, తరువాత వాటిని 90 రోజులు నిలిపివేసి మినహాయింపులు ఇచ్చింది. అయితే, చైనాతో వాణిజ్యం పెరుగుతూనే ఉంది. విధానపరమైన అనిశ్చితి కారణంగా అమెరికా దీర్ఘకాలిక ట్రెజరీ దిగుబడి పెరగడానికి మరియు యుఎస్ డాలర్ బలహీనపడటానికి కారణమైంది, ఇది చాలా అసాధారణం, ఎందుకంటే అటువంటి రిస్క్-ఆఫ్ పరిస్థితిలో యుఎస్ డాలర్ బలపడుతుందని సాధారణంగా ఆశించారు.

అయితే అది 1) ప్రపంచ ఆస్తి కేటాయింపులో మార్పు, 2) గత కొన్ని సంవత్సాలుగా యుఎస్ డాలర్ వాణిజ్యం చాలా ఎక్కువగా ఉండటం . 3) యుఎస్ విధానం అస్థిరంగా ఉండటం 4) ఇటీవలి మహమ్మారి-ఆధారిత అధిక ద్రవ్యోల్బణ అనుభవం, 5) అధిక మార్జిన్ కాల్స్ మరియు హెడ్జ్ ఫండ్స్ ద్వారా లివరేజ్డ్ 'బేసిస్ ట్రేడ్స్'ను నిలిపివేయడం వంటి సాంకేతిక అంశాలు ట్రెజరీ మార్కెట్లో సమస్యను మరింత జటిలం చేశాయని బంధన్ ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ %డ% ఎకనామిస్ట్ - ఫిక్స్డ్ ఇన్కమ్ శ్రీజిత్ బాలసుబ్రమణియన్ అన్నారు. ప్రస్తుత యుఎస్ డాలర్ బలహీనత కొన సాగితే, భారతదేశం వంటి ఎమర్జింగ్ మార్కెట్ల కరెన్సీ ఆందోళనలు మరియు ఆర్థిక పరిస్థితులను తగ్గిస్తుంది బాలసుబ్రమణియన్ అని జోడించారు.

ఈ సందర్భంలో, వృద్ధి మరియు ద్రవ్యోల్బణం విషయాలపై ఇటీవలి యుఎస్ విధానాల ప్రభావం ముఖ్యం. ద్రవ్యోల్బణంపై ప్రభావం తుది సుంకం రేట్లు, ఎగుమతిదారులు దిగుమతిదారులు భరించే వాటా, దిగుమతిదారులు తక్కువ ధరకు ప్రత్యామ్నాయ వనరులను కనుగొనగలరా లేదా మరియు వినియోగదారులకు ఎంత బదిలీ చేయబడుతుందనే దానిపై ఆధారపడి ఉంటుంది. అమెరికా ఆర్థిక విధానాలు , దాని చుట్టూ ఉన్న గణనీయమైన అనిశ్చితి ఆర్థిక వాతావరణం (వృద్ధి తగ్గుతుందని మరియు ద్రవ్యోల్బణం పెరుగుతుందని అంచనా వేయబడిన చోట) స్తబ్దత వంటి సంభావ్యతను సృష్టిస్తుంది. ఇది అధిక సుంకాల నుండి వచ్చే ఏదైనా ప్రయోజనాన్ని భర్తీ చేయగలదు. అనిశ్చితి స్వేచ్ఛను తుడిచిపెడుతోంది అని బాలసుబ్రమణియన్ ముగించారు.

### పంజాబ్ వేఖ్ కే తో

# కోక్ స్టూడియో భారత్ హ్యాట్రిక్




కోక్ స్టూడియో భారత్, వివిధ సంగీత శైలుల సంగమాన్ని జరుపుకునే ఐకానిక్ వేదిక, దాని మూడవ సీజన్ యొక్క మూడవ ట్రాక్-పంజాబ్ వేఖ్ కే ను ప్రారంభించింది. జస్సా ధిల్లాన్, గులాబ్ సిద్ధూ, రాగిందర్ మరియు థియరాజెక్స్ట్ వంటి శక్తివంతమైన కళాకారుల సమూహం స్వరపరిచిన ఈ గీతం పంజాబ్‌ను ఉత్సాహభరితం చేస్తుంది ం అలుపెరుగని, గర్జించే స్ఫూర్తితో కూడిన నేల. ప్రతి బీట్ మిట్టి ది ఖుష్బూలో మునిగిపోయి, ఈ ట్రాక్ పంజాబ్ యొక్క అమర జజ్బా యొక్క ఆత్మీయ వేడుక - దాని గర్వంలో ధైర్యంగా, దాని సారాంశంలో విశ్వాసంగా మరియు దాని ధైర్యంలో కలకాలం ఉంటుంది.

"పంజాబ్ వేఖ్ కే" అనేది పంజాబ్ ఆత్మ, గర్వం మరియు సంప్రదాయాలకు అంకితమైన గీతాత్మక నివాళి. ఇది దయ, సంకల్పం, మరియు ఐక్యతతో నిండిన ఒక సంగీత ప్రయాణం ం పంజాబీ సంస్కృతి, సమాజం, మరియు వారసత్వాన్ని గౌరవించేందుకు రూపొందించబడిన ఓ కళాత్మక కలయిక. ఈ గీతం, పంజాబ్ గర్వభరిత చరిత్రను శక్తివంతమైన భావోద్వేగాలతో మిళితం చేస్తూ, సంప్రదాయ జానపద గీతాల గొప్పతనాన్ని సమకాలీన లయలతో సమన్వయం చేస్తుంది. పంటపొలాల పరిమళం, గాలిలో ప్రేమ, ధైర్యం, వినయం ం ఈ అన్నీ కలసి ప్రతి శ్రోతను స్పృశించేలా చేస్తాయి. ప్రతి పదం భూమి గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంది, గాలి ఆశను చిగురించిస్తుంది, హృదయాలను ఐక్యతతో అనుసంధానిస్తుంది. కానీ "పంజాబ్ వేఖ్ కే" కేవలం ఓ గీతం మాత్రమే కాదు ం ఇది 'పంజాబీ డి రిట్రిబియర్' అనే నైతికతకు ఓ గౌరవ వందనం. మానవత్వం కోసం నిలబడండి, సమానత్వాన్ని ఆలింగనించండి, భిన్నతల మధ్య ప్రేమను నిర్మించండి ం అనే సందేశాన్ని గట్టిగా వినిపించే సంగీత ప్రస్థానం ఇది.

శంతను గంగానే, ఐఎంఎక్స్ లీడ్, కోకాకోలా ఇండియా మాట్లాడుతూ , "కోక్ స్టూడియో భారత్" ఈ సీజన్‌లో సంప్రదాయాన్ని సమకాలీనతతో ఏకీకృతం చేయాలన్న దృఢనిశ్చయంతో ముందడుగు వేసింది. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని నిజమైన శ్రావ్య దృశ్యంగా తీసుకువస్తూ, అది నేలతో అనుసంధానమై, మన హృదయాలను తాకేలా రూపొందించబడింది. ఈ పాటతో మేము పంజాబ్ ఆత్మలోకి ప్రయాణిస్తాము ం ఇది ఎప్పుడూ బలం, స్ఫూర్తి, మరియు జీవన గాథలతో ప్రతిధ్వనించే పవిత్ర భూమి. గులాబ్ సిద్ధూ, జస్సా ధిల్లాన్, రాగిందర్ మరియు థియరాజ్ టెక్స్ వంటి ప్రతిభావంతులైన కళాకారులకు వేదికను అందించడం ద్వారా, వారసత్వాన్ని కొత్త తరానికి చేరువ చేసేందుకు మేము నూతన స్వరాలకు మార్గం కల్పిస్తున్నాము. అన్నారు.

# వేసవిలో రిఫ్రెష్ గా డాబర్ రియల్ యాక్టివ్

హైదరాబాద్ : ప్రముఖ నేచురల్ హెల్త్ అండ్ ఆయుర్వేద కంపెనీ డాబర్ ఇండియా లిమిటెడ్ నుండి ఇష్టమైన ప్యాకేజ్డ్ ఫ్రూట్ జ్యూస్ బ్రాండ్ రియల్ , రియల్ యాక్టివ్ ఫ్రూట్ జ్యూస్తో బుద్ధిపూర్వక పోషణకు తన నిబద్ధతను బలపరుస్తుంది - అదనపు చక్కెర లేకుండా తయారైన రుచికరమైన, రిఫ్రెషింగ్ పండ్ల రసాల శ్రేణి. వినియోగదారులు ఆరోగ్య కరమైన జీవనశైలి ఎంపికల కోసం ఎక్కువగా చూస్తున్న ఈ యుగంలో, రియల్ యాక్టివ్ భారతదేశం ఎలా హైడ్రేట్‌గా ఉంటుందో పునర్ని ర్వచిస్తోంది. సున్నా జోడించిన చక్కెర మరియు అదనపు ప్రిజర్వేటివ్లతో, రియల్ యాక్టివ్ నిజమైన పండ్ల యొక్క సహజ సుగుణాలను అందిస్తుంది, రోజంతా ఈ వేసవి సీజన్లో అనువైన సహచరిగా మారుతుంది - పోషకమైన అల్పాహారం నుండి స్మార్ట్ మధ్యాహ్న అల్పాహారం వరకు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ, హైడ్రేటెడ్ గా ఉండటం గతంలో కంటే చాలా క్లిష్టంగా మారుతుంది. సోడాస్ మరియు కోలాలు ఫిజ్ను అందించవచ్చు, కానీ అవి 5 క్యూబ్స్ అదనపు చక్కెరను కలిగి ఉంటాయి, పోషకాలు లేవు మరియు అందువల్ల ప్రతి గ్లాసులో ఖాళీ కేలరీలు ఉంటాయి. రీయల్ యాక్టివ్ పండు సుగుణాలతో వేడిని అధిగమించడానికి మీకు సహాయపడుతుంది- ఇవన్నీ అదనపు చక్కెర మరియు సంరక్షణకారులు లేకుండా. దాని సహజ ఆర్ద్రీకరణ లక్షణాలు మరియు అవసరమైన పండ్ల పోషకాలతో, వేడి మరియు తేమతో కూడిన రోజులలో ఆరోగ్యకరమైన ఆర్ద్రీకరణను నిర్ధారించడానికి రీల్ యాక్టివ్ ఒక స్మార్ట్ వేసవి" అని డాబర్ ఇండియా లిమిటెడ్, జిఎం మార్కెటింగ్ - ఫుడ్స్ శ్రీమతి మోనిషా ప్రషర్ అన్నారు.

# ఇష్యూ వేగం పుంజుకున్న రెమెడియం లైఫ్ కేర్ రైట్స్

రెమెడియం లైఫ్ కేర్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ కంపెనీ వృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. రెమెడియం లైఫ్ కేర్ అనేది వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థ, ఇది ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు సరఫరా గొలుసు నిర్వహణలో భాగంగా ముడి పదార్థాల ట్రేడింగ్ మరియు పంపిణీలో ప్రత్యేకత కలిగి ఉంది. ఈ ఇష్యూకు ఇన్వెస్టర్లు, షేర్ హోల్డర్ల నుంచి విశేష స్పందన లభిస్తోందని, రెండో రోజు ముగిసేనాటికి 26.03 శాతం సబ్ స్క్రిప్షన్ లభించిందని తెలిపింది.

సమీకరించిన మూలధనాన్ని వ్యూహాత్మకంగా ప్రపంచ విస్తరణ కార్యక్రమాలను వేగవంతం చేయడానికి, కీలక అంతర్జాతీయ మార్కెట్లలో కంపెనీ పాదముద్రను బలోపేతం చేయడానికి, వర్కింగ్ క్యాపిటల్ను బలోపేతం చేయడానికి, ఆర్ అండ్ డి సామర్థ్యాలలో పెట్టుబడులు, తద్వారా సంస్థ యొక్క మొత్తం ఆర్థిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తన బ్యాలెన్స్ షీట్ ను బలోపేతం చేయడం ద్వారా మరియు కార్యాచరణ సామర్థ్యాలను పెంచడం ద్వారా, రెమెడియం లైఫ్ కేర్ తన పెట్టుబడిదారులకు గణనీయమైన దీర్ఘకాలిక విలువను అన్ లాక్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది, గ్లోబల్ స్పెషాలిటీ కెమికల్స్ మరియు ఫార్మాస్యూటికల్ రంగాలలో ప్రముఖ ఆటగాడిగా నిలదొక్కుకుంటుంది.

రెమెడియం లైఫ్ కేర్ లిమిటెడ్ హోల్ టైమ్ డైరెక్టర్ ఆదర్శ్ ముంజాల్ మాట్లాడుతూ, "ఈ చర్య మా ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే కాకుండా గణనీయమైన వృద్ధికి వేదికను ఏర్పరుస్తుంది. మా ప్రపంచ పాదముద్రను విస్తరించడం మరియు విస్తృత మార్కెట్కు సేవలందించడానికి పరిశోధన మరియు తయారీలో పురోగతి సాధించడంపై మా దృష్టి ఉంది. ఈ విధానం మా దీర్ఘకాలిక సుస్థిరత మరియు విజయాన్ని నిర్ధారిస్తుంది. ఫిబ్రవరి 2025 లో యుకెకు చెందిన ప్రముఖ ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్ నుండి రూ .182.7 కోట్ల బహుళ సంవత్సరాల ఎగుమతి ఆర్డర్ను పొందడంలో కంపెనీ ఇటీవల సాధించిన తరువాత ఈ వ్యూహాత్మక మార్పు జరిగింది.

# డిఫెన్స్ ఇండస్ట్రీస్ కొనుగోలు చేసిన అపోలో




ముంబై, : అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన అపోలో డిఫెన్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఐడిఎల్ ఎక్స్ప్లోజివ్స్ లిమిటెడ్ యొక్క పూర్తి యాజమాన్యాన్ని పూర్తిగా నగదు లావాదేవీలో పొందేందుకు వాటా కొనుగోలు ఒప్పందంపై సంతకం చేసింది.

ఐడిఎల్ ఎక్స్ప్లోజివ్స్ అనేది హిందూజా గ్రూపులో ఒక భాగం - ఇది అనేక రంగాలలో పెట్టుబడులు పెట్టడం మరియు 100 కి పైగా దేశాలలో ఉనికిని కలిగి ఉన్న అతిపెద్ద వైవిధ్యభరితమైన బహుళజాతి సమ్మేళన సంస్థలలో ఒకటి. %×ఙూ% ఎక్స్ప్లోజివ్స్ అనేది మైనింగ్ మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన పూర్తి స్థాయి ప్యాకేజ్డ్ మరియు బల్క్ పేలుడు పదార్థాల బాగా స్థిరపడిన తయారీదారు. అంతేకాకుండా ఇది విస్తృత శ్రేణి కార్ట్రిడ్జ్ పేలుడు పదార్థాలను కూడా అందిస్తుంది.

ఈ కొనుగోలులో 78.65 లక్షల ఈక్విటీ షేర్లు ఒక్కొక్కటి ₹136.04 చొప్పున ₹107 కోట్లు ఉంటాయి. కొనుగోలు పూర్తయిన తర్వాత, అపోలో డిఫెన్స్ఐడిఎల్ ఎక్స్ప్లోజివ్స్ 100% వాటాను కలిగి ఉంటుంది. ఆయుధ వ్యవస్థల కోసం టైర్-1 ఒరిజినల్ ఎక్విప్మెంట్ తయారీదారు గా మారడానికి ఈ సముపార్జన కీలకమైన అడుగు. ఇది అపోలో డిఫెన్స్ సమీకృత రక్షణ పరిష్కారాలను అందించే సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుంది,

అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బి కరుణాకర్ రెడ్డి ఈ ఒప్పందాన్ని గ్రూప్ రక్షణ ఆశయాలకు ఒక మైలురాయి క్షణంగా అభివర్ణించారు. "64 సంవత్సరాలకు పైగా విశిష్ట వారసత్వం కలిగిన భారతదేశపు మొట్టమొదటి పేలుడు సంస్థతో మైలురాయి అమరిక ద్వారా అపోలో గ్రూప్ తన పోర్ట్ఫోలియోలో గణనీయమైన మెరుగుదలను ప్రకటించడానికి గర్వంగా ఉంది. ఈ కొనుగోలు నిలువు ఏకీకరణ మరియు పూర్తి-స్పెక్ట్రం సామర్థ్య ఎనేబుల్మెంట్ వైపు కొత్త మార్గాలను తెరుస్తుంది, ఎలక్ట్రానిక్స్ మరియు ఆయుధ యంత్రాంగాల నుండి పూర్తి ఆయుధ సామగ్రి మరియు ఇంటిగ్రేటెడ్ ప్లాట్ఫామ్ల వరకు మొత్తం ఆయుధ వ్యవస్థ జీవితచక్రంలో ఎండ్-టు-ఎండ్ పరిష్కారాలను అందించడానికి AMS ని అనుమతిస్తుంది. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తిలో తదుపరి అధ్యాయాన్ని ఆవిష్కరించడానికి, ఆవిష్కరణ, బలం మరియు గర్వంతో మన గొప్ప దేశానికి సేవ చేయడానికి మనం కలిసి సిద్ధంగా ఉన్నాము." ని అన్నారు.

# షెల్, రిలయన్స్, ఓఎన్ జిసి బెంచ్ మార్క్




న్యూఢిల్లీ 5: భారతదేశ ఇంధన రంగానికి ఒక మైలురాయి విజయంలో, పన్నా-ముక్తా మరియు తప్తి (%ూమీ%) జాయింట్ వెంచర్ భాగస్వాములు - షెల్ , రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ , మరియు ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ మధ్య మరియు దక్షిణ తప్తి క్షేత్ర సౌకర్యాలను సురక్షితంగా తొలగించడంతో దేశంలోని మొట్టమొదటి ఆఫ్షోర్ సౌకర్యాల డీకమిషన్ ప్రాజెక్ట్ను విజయవంతంగా పూర్తి చేశాయి.

భారత ప్రభుత్వంతో ఉత్పత్తి భాగస్వామ్య ఒప్పందం ప్రకారం తప్తి క్షేత్రాల ఆపరేటర్ అయిన నిఎంటి జెవి , 40% భాగస్వామ్య వాటాతో ఓఎన్ జిసి ని కలిగి ఉంది మరియు ఆర్ఐఎల్ మరియు బిసి ఎక్స్ప్లోరేషన్ %డ% ప్రొడక్షన్ ఇండియా లిమిటెడ్ఒ క్కొక్కటి 30% వాటాతో ఉన్నాయి. ఈ మైలురాయి ప్రాజెక్టులో ఐదు వెల్హెడ్ ప్లాట్ఫారమ్లను తొలగించడం, అనుబంధ ఇన్ఫీల్డ్ పైప్లైన్లు, ఆన్షోర్ డిస్మాంటింగ్ యార్డ్లో లోడ్-ఇన్ మరియు 38 బావులను సురక్షితం గా ప్లగ్ చేయడం మరియు వదిలివేయడం ఉన్నాయి - ఇవన్నీ ఆమోదించబడిన డీకమిషన్ ప్రణాళికకు అనుగుణంగా అమలు చేయబడ్డా యి. తపతి క్షేత్రాల నుండి ఉత్పత్తి మార్చి 2016 లో ఆగిపోయింది మరియు ఈ ప్రాజెక్ట్ అత్యున్నత భద్రత మరియు పర్యావరణ ప్రమా ణా ల ను పాటిస్తూనే అధిక స్థాయి ప్రణాళిక, సమన్వయం మరియు నియంత్రణ చట్రాలకు అనుగుణంగా ఉందని ప్రదర్శిస్తుంది. "తప్తి ఆఫ్షోర్ ప్రాజెక్ట్ను సురక్షితంగా మరియు విజయవంతంగా పూర్తి చేయడం భారతదేశ ఆఫ్షోర్ ఇంధన రంగానికి ఒక మైలురాయి క్షణం" అని బిజిఐఈ పిఐఎల్ మరియు జిఎం షెల్ అప్స్ట్రీమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నిపున్ ప్రధాన్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ బాధ్యతా యుతమైన డీకమిషనింగ్కు కొత్త బెంచ్మార్క్ను నిర్దేశిస్తుంది, ఇది ప్రపంచ నైపుణ్యం, బలమైన సహకారం మరియు భద్రత మరియు స్థిరత్వం పట్ల అచంచలమైన నిబద్ధత ద్వారా సాధ్య మైంది. మా భాగస్వాములైన రిలయన్స్, ONGC భారత ప్రభుత్వంతో కలిసి ఈ చారిత్రాత్మక ప్రయాణంలో భాగం కావడం షెల్ గర్వంగా ఉంది. సురక్షితమైన మరియు బాధ్యతాయుతమైన ఆఫ్షోర్ డీకమిషన్ భారతదేశ ఇంధన రంగానికి ఒక ముఖ్యమైన ముందడుగు. ప్రారంభం నుండి, జెవి భాగస్వాములు స్థానిక సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి మరియు ముఖ్యంగా ఆఫ్షోర్ డీకమిషన్ కార్యకలాపాల కోసం భారతీయ కాంట్రాక్టర్ల సాంకేతిక మరియు భద్రతా సామర్థ్యాలను పెంచడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు. ఈ ప్రాజెక్ట్ 'మేక్ అండ్ బ్రేక్ ఇన్ ఇండియా' అనే భారత ప్రభుత్వ ఆశయాన్ని విజయవంతంగా నెరవేర్చింది," అని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ E&P అధ్యక్షుడు సంజయ్ బర్మాన్ రాయ్ అన్నారు.

# జీ 5వ డైమెన్షన్ అధ్యయనం

ముంబై, : వేగంగా అభివృద్ధి చెందుతున్న మీడియా %డ% వినోద దృశ్యంలో, వినియోగదారుల దృష్టి కోసం ప్లాట్‌ఫారమ్‌లు పోటీ పడుతూనే ఉన్నాయి, టీవీ అధిక-ప్రభావ బ్రాండ్ నిర్మాణం మరియు వినియోగదారులలో కొనుగోలు ఉద్దేశాన్ని నడిపించే మాధ్యమంగా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. ప్రముఖ అప్లైడ్ న్యూరోసైన్స్ కంపెనీలతో జీ ఎంటర్‌టైన్‌మెంట్ నియమించి, 5వ డైమెన్షన్ విశ్లేషించిన బహుళ న్యూరోఅనలిటికల్ అధ్యయనాలు, యుజిసి %జ% వీడియో మరియు సోషల్ ప్లాట్‌ఫామ్‌లతో పోలిస్తే లీనియర్ టీవీలో ప్రకటనలపై వినియోగదారుల శ్రద్ధ 115% కంటే ఎక్కువగా ఉందని వెల్లడించింది. అదేవిధంగా, సోషల్ ప్లాట్‌ఫామ్‌లతో పోలిస్తే లీనియర్ టీవీలో ప్రకటనలను వీక్షిస్తున్నప్పుడు వినియోగదారులలో 15% కంటే ఎక్కువ నిశ్చితార్థ స్థాయిని ఈ ఫలితాలు చూపిస్తున్నాయి. బహుళ ప్లాట్‌ఫామ్‌లలో ప్రకటనలను వీక్షిస్తున్నప్పుడు వినియోగదారులలోని నాడీ ట్రిగ్గర్‌లను విశ్లేషించడానికి దాని ప్రత్యేకమైన న్యూరోఇమేజింగ్ సాంకేతికతను ఉపయోగించుకుని 5వ డైమెన్షన్ ఈ అధ్యయనాన్ని నిర్వహించింది. ఇతర ప్లాట్‌ఫామ్‌లతో పోలిస్తే లీనియర్ టీవీలో ప్రకటనల గ్రహణశక్తి 30% కంటే ఎక్కువగా ఉందని, ఇది మరింత సరైన అభిజ్ఞా ప్రాసెసింగ్‌ను సూచిస్తుందని కీలక పరిశోధనలు వెల్లడించాయి. %+జ% వీడియో ప్లాట్‌ఫారమ్‌ల కంటే కనెక్టెడ్ టీవీలోని యుజిసి వీడియో ప్లాట్‌ఫారమ్‌లపై శ్రద్ధ ఎక్కువగా ఉందని అధ్యయనం పేర్కొంది. ఈ అధ్యయనంపై జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌లోని నెట్‌వర్క్ రీసెర్చ్ %డ% కన్స్యూమర్ ఇన్‌సైట్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రీతుపర్ణ దాస్‌గుప్తా మాట్లాడుతూ, "జీలో, మేము ఎల్లప్పుడూ టీవీ యొక్క మాధ్యమం యొక్క సాటిలేని శక్తిని విశ్వసిస్తున్నాము. జీ నియమించిన 5వ డైమెన్షన్ పరిశోధన, ప్రకటన-వీక్షణ వాతావరణాలుగా ప్లాట్‌ఫారమ్‌ల సాపేక్ష ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి న్యూరోసైన్స్‌ను పరిశోధనా సాంకేతికతగా ప్రత్యేకంగా ఉపయోగించుకుంటుంది మరియు ఈ ఫలితాలు టీవీ నాయకత్వాన్ని మరియు బ్రాండ్‌లను నిర్మించడానికి మరియు ప్రభావవంతమైన వినియోగదారు చర్యను నడిపించడానికి సాటిలేని సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయి. లీనియర్ టీవీ సాటిలేని లీనమయ్యే, పరధ్యానం లేని వాతావరణాన్ని అందిస్తూనే ఉంది, ఇది బ్రాండ్‌లు కొలవగల ప్రభావాన్ని నడిపించడానికి వీలు కల్పిస్తుంది, ఇది మొత్తం మీడియా మిశ్రమంలో టీవీ స్థానాన్ని మరింతగా స్థిరపరుస్తుంది. " అని అన్నారు.



# సాన్‌డిస్క్ డబ్ల్యుడి బ్లూ ఎస్ఎస్‌డి పరిచయం




లీనమయ్యే కథలు, అద్భుతమైన విజువల్స్, అధిక-నాణ్యత వీడియోలతో కంటెంట్ సృష్టికర్తలు తమ ప్లాట్‌ఫామ్‌లలో ప్రేక్షకులను ఆకర్షిస్తున్నారు. ప్రీమియం కంటెంట్‌కు ఉన్న డిమాండ్‌ను కొనసాగించేందుకు, వారికి గణనీయమైన స్టోరేజ్ సామర్థ్యంతో పాటు వేగవంతమైన, మరింత సమర్థవంతమైన వర్క్‌ఫ్లో అవసరం అవుతుంది. కంటెంట్ సృష్టికర్తలు, నిపుణుల అవసరాలను తీర్చేందుకు, సాన్‌డిస్క్ డబ్ల్యూడి బ్లూ ఎస్ ఎన్ 5000 ఎన్ వి ఎంఈ ఎస్ఎస్‌డిని పరిచయం చేస్తోంది. ఈ తదుపరి తరం స్టోరేజ్ బహుళ-స్ట్రీమ్ 4కె వీడియో, చిత్రాలు, ఆడియోతో కూడిన డిమాండ్ వర్క్‌ఫ్లోలతో కంటెంట్ సృష్టికర్తలు, నిపుణుల కోసం తయారు చేశారు.

# ముథూట్ మైక్రోఫిన్ కు కేర్ ఎడ్జ్ - ఈఎస్జి 1 రేటింగ్

కోచి: నిలకడైన మరియు సమ్మిళిత ఫైనాన్సింగ్పై నిబద్ధతకు నిదర్శనం గా ముథూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ సంస్థ అత్యుత్తమమైన 72.2 స్కోరు ను దక్కించు కుంది. సెబీ లైసెన్సు పొందిన ఈఎస్జి రేటింగ్ ప్రొవైడర్ కేర్ ఎడ్జ్ - ఈఎస్జి రేటింగ్స్ లిమిటెడ్ నుంచి అత్యున్నత శ్రేణి కేర్ ఎడ్జ్ - ఈఎస్జి 1 రేటింగ్ రేటింగ్ను కూడా పొందింది. తద్వారా భారతదేశ ఆర్థిక సేవల రంగంలో %జుూ+% దిగ్గజాల సరసన చేరింది. నైతిక గవర్నెన్స్, కమ్యూనిటీ ఆధారిత ఫైనాన్స్, బాధ్యతాయుతమైన వృద్ధి విషయాల్లో కొత్త ప్రమాణాలు నెలకొల్పింది. ఈ రేటింగ్ ద్వారా, అత్యుత్తమ డిస్క్లోజర్లు, విధానాలు, పనితీరుతో ఈఎస్జి రిస్కులను నిర్వహించడంలో 'అగ్రగామి' స్థానాన్ని కంపెనీ దక్కించు కుంది. ఈ పరిశ్రమకు సంబంధించి కేఊర్ ఇచ్చిన అత్యధిక ఈఎస్జి రేటింగ్ ఇదే కావడం విశేషం.

గ్రామీణ భారతదేశంలో మహిళా రుణగ్రహీతలకు సాధికారత కల్పించడం నుంచి క్లైమేట్ రిస్క్ ఇంటిగ్రేషన్ మరియు సమ్మిళిత వర్క్ఫోర్స్ విధానాలు అమలు చేయడం వరకు ప్రధాన కార్యకలాపాల్లో అత్యున్నత పర్యావరణ, సామాజిక, గవర్నెన్స్ ప్రమాణాలను పాటించడంలో ముథూట్ మైక్రోఫిన్ యొక్క అగ్రస్థాయికి ఈ రేటింగ్ నిదర్శనంగా నిలుస్తుంది. "ముథూట్ మైక్రోఫిన్ పెద్ద స్థాయిలో సానుకూల ప్రభావాన్ని చూపడానికి ఈఎస్జి పునాదిరాయి లాంటిది. కమ్యూనిటీలకు సాధికారత కల్పించడంలో, మిగతా వారు అర్థవం తంగా అభివృద్ధి చెందేందుకు మా ఎదుగుదల తోడ్పడేలా చూడటంపై మాకున్న చిత్తశుద్ధిని అత్యుత్తమ ESG రేటింగ్ ప్రతిబింబిస్తుంది. ఏదైనా సంస్థ, పర్యావరణానికి ప్రాధాన్యతనిస్తూ, కమ్యూనిటీలను వృద్ధిలోకి తెస్తూ, పటిష్టమైన నైతిక విలువలను పాటిస్తోందంటే, అది దీర్ఘకాలికంగా విజయవంతమైన కార్యకలాపాలు నిర్వహించేందుకు, నిలకడైన వృద్ధిని సాధించేందుకు పునాది వేసుకున్నట్లే" అని ముథూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ సీఈవో సదాఫ్ సయీద్ తెలిపారు.

# హజ్ యాత్రీకులకు వి గల్ఫ్ ఐఆర్ ప్యాక్ లు

ఈ సంవత్సరం భారతదేశానికి వార్షిక హజ్ తీర్థయాత్ర కోటా 1,75,000 కు సౌదీ అరేబియా పెంచటంతో , దేశవ్యాప్తంగా యాత్రికులు వచ్చే వారం నుండి పవిత్ర తీర్థ యాత్రకు బయలుదేరడానికి సిద్ధమవుతున్నారు. భారతదేశంలోని ప్రముఖ టెలికాం ఆపరేటర్, వి పరిశ్రమలో మొదటిసారిగా ప్రీపెయిడ్ మరియు పోస్ట్‌పెయిడ్ కస్టమర్‌లకు అపరిమిత ఇన్‌కమింగ్ కాల్‌లతో గల్ఫ్ ప్రాంతానికి అంతర్జాతీయ రోమింగ్ ప్యాక్‌లను అందిస్తుంది. అపరిమిత ఇన్‌కమింగ్ కాల్‌లతో పాటు, ఈ ప్యాక్‌లు మెరుగైన డేటా కోటా, ఉచిత అవుట్‌గోయింగ్ నిమిషాలు 20 రోజులు మరియు 40 రోజుల చెల్లుబాటు ఎంపికతో ఎస్ఎంఎస్ ప్రయోజనాలను కూడా అందిస్తాయి. ఈ సుదీర్ఘ చెల్లుబాటు ప్రణాళికలు, యాత్రికులు అధిక అంతర్జాతీయ రోమింగ్ ఛార్జీల గురించి చింతించకుండా కుటుంబం మరియు స్నేహితులతో కనెక్ట్ అయి ఉండేలా చూస్తాయి. తక్కువ వ్యవధి కోరుకునే వారికి , పరిమిత ప్యాక్ ప్రయోజనాలతో 3 రోజులకు కేవలం రూ.495 నుండి ప్రారంభమయ్యే సరసమైన ఐఆర్ ప్యాక్‌ల శ్రేణిని మరియు 1 రోజుకు రూ.749 నుండి ప్రారంభమయ్యే అసలైన అపరిమిత ప్యాక్ ప్రయోజనాలను వి అందిస్తుంది.

### ఏఐ పవర్డ్ వర్చువల్ సెక్యూరిటీ అనలిస్ట్

# ఎస్ఐఏని ప్రవేశపెట్టిన సెక్రైట్

హైదరాబాద్, : ప్రముఖ ప్రపంచ సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన క్విక్ హీల్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఎంటర్‌ప్రైజ్ సెక్యూరిటీ విభాగం సెక్రైట్, ప్రపంచవ్యాప్తంగా సంస్థల కోసం భద్రతా కార్యకలాపాల భవిష్యత్తును పునర్నిర్వచించడానికి రూపొందించిన SIA - సెక్రైట్ ఇంటెలిజెంట్ అసిస్టెంట్‌ను ఆవిష్కరించింది.

భారతదేశంలోని అతిపెద్ద మాల్వేర్ విశ్లేషణ కేంద్రమైన సెక్రైట్ ల్యాబ్స్‌లోని పరిశోధకులు, డెవలపర్ల బృం దం అభివృద్ధి చేసిన జనరేటివ్ ఏఐ సామర్థ్యం, స్వీయ-అవగాహన కలిగిన మాల్వేర్ హంటింగ్ టెక్నాలజీ అయిన GoDeep.AI ద్వారా మరింత శక్తిని పొందుతుంది. సైబర్ బెదిరింపుల నుంచి పెరుగుతున్న సంక్లిష్టతను పరి ష్కరించడానికి నిర్మించబడిన ఎస్ఐఏ , కార్యకలాపాలను సరళీకృతం చేయడం, థ్రెట్ దర్యాప్తులను క్రమబద్ధీక రించడం, వినియోగదారు-స్నేహపూర్వక, సంభాషణాత్మక ఇంటర్‌ఫేస్ ద్వారా తెలివైన నిర్ణయం తీసుకోవడాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సంస్థలు భద్రతను పొందడాన్ని విప్లవాత్మకంగా మారుస్తుంది.

క్విక్ హీల్ టెక్నాలజీస్ లిమిటెడ్ సీఈఓ విశాల్ సాల్వి మాట్లాడుతూ, ఎస్ఐఏ ఆవిష్కరణ సైబర్ భద్రతకు ఒక పరివర్త నాత్మక ముందడుగును సూచిస్తుంది. ఇది మానవ మేధస్సు మరియు జనరేటివ్ ఏఐ శక్తి మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. సంప్రదాయ రక్షణలు స్పందించగల దానికంటే సైబర్ థ్రెట్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయం లో భద్రతా బృందాలకు అపూర్వమైన వేగం, స్పష్టత మరియు ఖచ్చితత్వంతో పనిచేయడానికి సాధికారికతను ఇస్తుంది. సాధారణ పనులను ఆటోమేట్ చేయడం, దర్యాప్తులను వేగవంతం చేయడం, సరళమైన సహజ భాషా ఇంటర్‌ఫేస్ ద్వారా తక్షణ, కార్యాచరణ అంతర్దృష్టులను అందించడం ద్వారా సైబర్ భద్రతను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చే పరివర్తనాత్మక ఉత్పాదనగా ఉద్భవించింది. ఇది థ్రెట్స్ కంటే ముందుండటం గురించి మాత్రమే కాదు - ఇది ఆధునిక భద్రతా కార్యకలాపాలలో సాధ్యమయ్యే వాటిని పునర్నిర్వచించడం మరియు డిజిటల్ యుగంలో స్థితిస్థాపకత కోసం కొత్త ప్రమాణాన్ని సెట్ చేయడం గురించి" అని అన్నారు.

# 100 డ్రోన్లతో మాస్కోపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్

## మాస్కోలో విమానాశ్రయాల మూసివేసిన రష్యా

మాస్కో: యుద్ధం ముగించేందుకు ఓవైపు అమెరికా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రష్యా- ఉక్రెయిన్ పరస్పర దాడులు కొనసాగిస్తున్నాయి. ఉక్రెయిన్పై రష్యా భారీస్థాయిలో విరుచుకుపడడంతో..కీవ్ పెద్ద ఎత్తున ప్రతీకార దాడులు చేస్తోంది. తాజాగా ఉక్రెయిన్ 100కు పైగా డ్రోన్లతో మాస్కోలోని డజనుకు పైగా ప్రాంతాలపై విరుచుకుపడింది. అయితే పలు డ్రోన్లను తాము సమర్థవంతంగా కూల్చేసినట్లు రష్యా పేర్కొంది. డ్రోన్ దాడుల కారణంగా మాస్కోకు సమీపంలోని 4 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఆ దేశ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

మాస్కోలోని ప్రధాన ప్రాంతాల్లో ఉక్రెయిన్ దాడుల వల్ల మరో తొమ్మిది ప్రాంతీయ విమానాశ్రయాలు కూడా స్వల్పంగా ధ్వంసమ య్యాయని..దీంతో వాటిని మూసేయాల్సి వచ్చిందని రష్యా పౌర విమానయాన సంస్థ రోసావియాట్సియా వెల్లడించింది. మరోవైపు రష్యా సరిహద్దు వద్ద ఉన్న ఉక్రెయిన్లోని ఖార్కివ్ నగరంపై రష్యా దళాలు 20కి పైగా డ్రోన్లను ప్రయోగించాయి. ఈ దాడిలో నలుగురు గాయపడగా.. దాదాపు 100 మార్కెట్ స్టాళ్లు ధ్వంసమయ్యాయి. మరో ప్రాంతంలో మాస్కో బాంబులు ప్రయోగించిన ఘటనలో ఏడుగురు పౌరులు గాయపడినట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు.

రెండో ప్రపంచయుద్ధ విజయానికి 80వ వార్షికోత్సవం 'విక్టరీ డే' సందర్భంగా మే 8 నుంచి 10 వరకు మూడు రోజులపాటు రష్యా.. ఉక్రెయిన్పై పోరు విరమణను ప్రకటించింది. వాటికన్లో పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు హాజరైన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ అయి.. శాంతి ఒప్పంద చర్చలు జరిపిన విషయం తెలిసిందే. అనంతరం మాస్కో తన నిర్ణయాన్ని వెలువరించింది. ప్రపంచ దేశాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. చైనా అధ్యక్షుడు జిన్పింగ్ 'విక్టరీ డే'కు ముఖ్య అతిథి అని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇటీవల పేర్కొన్నారు.



# యుద్ధానికి సన్నద్ధత



- నేడు దేశవ్యాప్తంగా సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్
- 3 కేటగిరీలుగా మాక్ డ్రిల్స్ ప్రాంతాలు విభజన
- పాకిస్థాన్ తో సరిహద్దు రాష్ట్రాలు గుజరాత్, పంజాబ్, హరియాణా, జమ్ముకశ్మీర్ కు ప్రత్యేక సూచనలు జారీ
- (ఐఏఎఫ్) తో హాట్లైన్, రేడియో-కమ్యూనికేషన్ లింక్ల కార్యాచరణ
- కంట్రోల్ రూమ్, షాడో కంట్రోల్ రూమ్ సంసిద్ధత
- కేంద్రం హోం శాఖ కార్యదర్శి సమీక్షా సమావేశం
- హాజరైన సివిల్ డిఫెన్స్ డీజీ, ఎన్డీఆర్ఎఫ్ డీజీ

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకునే నిర్ణయాలు పాక్ కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దౌత్యదాడికి దిగిన భారత్ మరో వైపు యుద్ధానికి సన్నద్ధమవుతున్నట్లు సంకేతాలు ఇస్తుండడంతో పాక్ కు వెన్నులో వణుకు పుడుతుంది. ఈ క్రమంలో భారత ప్రభుత్వం 2025 మే 7న దేశవ్యాప్తంగా 244 గుర్తించబడిన పౌర రక్షణ జిల్లాల్లో భారీ మాక్ డ్రిల్ నిర్వహించబోతోంది. క్షిపణి దాడులు లేదా వైమానిక దాడులు వంటి యుద్ధం లాంటి పరిస్థితులలో సాధారణ ప్రజలు ఎంత త్వరగా, సమర్థవంతంగా స్పందించగలరో పరీక్షించడం దీని ఉద్దేశ్యం.

ఈమేరకు యుద్ధ సన్నద్ధతపై కేంద్ర హోంశాఖ కీలక సమీక్ష నిర్వహించింది. హోంశాఖ కార్యదర్శి గోవింద్మోహన్ నేతృత్వంలో ఈ సమీక్ష చేసింది. సుమారు 244 జిల్లాల్లో మాక్డ్రిల్స్కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు సమీక్షిస్తున్నారు. ఈ మేరకు సమీక్షకు సివిల్ డిఫెన్స్ డీజీ, ఎన్డీఆర్ఎఫ్ డీజీ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. బుధవారం అన్ని రాష్ట్రాల్లో సివిల్ మాక్డ్రిల్స్ చేయాలని నిన్న కేంద్రం ఆదేశించింది. కాగా, తాము సన్నద్ధతను సమీక్షించామని సమావేశం అనంతరం జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సభ్యులు ఒకరు చెప్పారు. ఈ నేపథ్యంలో సరిదిద్దాల్సిన అంశాలను గుర్తించామని తెలిపారు.

**మూడు కేటగిరీలుగా మాక్ డ్రిల్స్ ప్రాంతాలు**

బుధవారం మాక్డ్రిల్స్ నిర్వహించే ప్రాంతాలను 3 కేటగిరీలుగా విభజించారు. మొదటి కేటగిరీలో దిల్లీ, ముంబయి, సూరత్, వడోదర, కక్రాపూర్, తారాపూర్, తాల్చేర్, కోట, రావత్, చెన్నై, కల్పక్కం, నరోరా జిల్లాలు ఉన్నాయి. రెండో జాబితాలో హైదరాబాద్, విశాఖపట్నం సహా 201 జిల్లాలు ఉన్నాయి. మూడో జాబితాలో 45 జిల్లాలు ఉన్నాయి. ఇక పాకిస్థాన్తో సరిహద్దు ఉన్న రాష్ట్రాలు గుజరాత్, పంజాబ్, హరియాణా, జమ్ముకశ్మీర్కు ప్రత్యేక సూచనలు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. క్షిపణి దాడులు లేదా వైమానిక దాడులు వంటి యుద్ధం లాంటి పరిస్థితులలో సాధారణ ప్రజలు ఎంత త్వరగా, సమర్థవంతంగా స్పందించగలరో పరీక్షించడం దీని ఉద్దేశ్యం. ఈ మాక్ డ్రిల్ నిజ జీవిత దృశ్యాలను ప్రతిబింబిస్తుంది. వైమానిక దాడుల సైరన్లు మోగడం, నగరాల్లో విద్యుత్తు అంతరాయం, ప్రజలు ఆశ్రయం పొందడంలో ప్రాక్టీస్ చేయడం, అత్యవసర సేవలు త్వరగా స్పందించడం వంటివి ఇందులో ఉంటాయి. ఈ మాక్ డ్రిల్ ఉద్దేశ్యం భయాందోళనలను నివారించడం, గందరగోళాన్ని తగ్గించడం, ప్రాణాలను కాపాడటం. మే 7న జరగనున్న ఈ జాతీయ స్థాయి రిహార్సల్ కోసం, హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మే 2, 2025న సూచనలను జారీ చేసింది.

మే 7న దేశంలోని 244 జిల్లాలో రిహార్సల్ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ స్థాయి నుంచి ఈ మాక్ డ్రిల్స్ చేపట్టాలని ఆదేశించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పౌర రక్షణ యంత్రాంగాల సంసిద్ధతను అంచనా వేయడం కోసమే ఈ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొంది స్థానిక పరిపాలన, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, హోంగార్డ్లు, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ , నేషనల్ సర్వీస్ స్కీమ్ , నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ , పాఠశాల-కళాశాల విద్యార్థులు ఈ మాక్ డ్రిల్లో పాల్గొంటారు.

ఇటువంటి సన్నాహాలు జాతీయ భద్రత కేవలం సైన్యం బాధ్యత కాదని సూచిస్తున్నాయి. సామాన్య పౌరులు ఏమి చేయాలో, ఎప్పుడు చేయాలో, సంయమనం ఎలా పాటించాలో తెలుసుకున్నప్పుడు, మొత్తం దేశం బలం పెరుగుతుంది. ఇది దాడి అనంతర ప్రతిచర్య మాత్రమే కాదు, దాడికి ముందు అవగాహనలో భాగం. సున్నితమైన ప్రాంతాలు, సంస్థలలో సైరన్లను పరీక్షిస్తారు. తద్వారా దాడి జరిగినప్పుడు సాధారణ ప్రజలను అప్రమత్తం చేయవచ్చు. డ్రాప్-అండ్-కవర్, సమీపంలోని షెల్టర్లను గుర్తించడం, ప్రథమ చికిత్స, సైకలాజికల్ మేనేజ్ మెంట్ గురించి ప్రజలకు బోధించడానికి పాఠశాలలు, కార్యాలయాలు, కమ్యూనిటీ సెంటర్లలో వర్క్షాప్లు నిర్వహిస్తారు. ఒక వేళ రాత్రిపూట వైమానిక దాడి జరిగితే నగరాన్ని శత్రువుల దృష్టి నుంచి దాచగలిగేలా విద్యుత్తు అకస్మాత్తుగా ఆపివేయబడుతుంది. ఈ సాంకేతికత చివరిసారిగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో ఉపయోగించబడింది. ఉపగ్రహ లేదా వైమానిక నిఘాను నివారించడానికి సైనిక స్థావరాలు, కమ్యూనికేషన్ టవర్లు, విద్యుత్ ప్లాంట్లు వంటి వ్యూహాత్మక భవనాలను మాస్క్ చేస్తారు. వాస్తవ పరిస్థితుల్లో తలెత్తే అడ్డంకులను గుర్తించగలిగేలా అధిక ప్రమాదకర ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలింపు నిర్వహిస్తారు.

**మాక్ డ్రిల్స్ :** పాకిస్థాన్పై భారత్ ప్రతీకార దాడులు చేయవచ్చనే అంచనాలు నెలకొన్న తరుణంలో కేంద్ర హోంశాఖ రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాక్ కూడా ప్రతిదాడికి దిగితే అందుకు ముందుగానే రాష్ట్రాలను సిద్ధం చేస్తోంది. సమాచార మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, ఎయిర్-రెయిడ్ హెచ్చరిక సైరెన్ల గురించి, ప్రతికూల పరిస్థితుల్లో పౌరులకు వారిని వారు ఎలా కాపాడుకోవాలో ట్రైనింగ్ ఇవ్వడం, బంకర్లు- ట్రెంచ్లను శుభ్రం చేసుకునే సన్నద్ధతపై మాక్ డ్రిల్స్ ఉంటాయి. అంతేకాకుండా క్రాష్ బ్లాకౌట్స్, కీలకమైన ప్లాంట్లు, ఇన్స్టాలేషన్ల వద్ద ముందస్తుగా శత్రువులకు దొరకకుండా జాగ్రత్త పడటం, అత్యవసర సమయంలో మనుషులను తరలించే ప్రణాళికలు గురించి ఈ డ్రిల్స్ ఉంటాయి. ఇక, సైన్యం పరంగా మాక్ డ్రిల్స్లో భాగంగా భారత వైమానిక దళం (ఐఏఎఫ్) తో హాట్లైన్, రేడియో-కమ్యూనికేషన్ లింక్ల కార్యాచరణ, కంట్రోల్ రూమ్లు, షాడో కంట్రోల్ రూమ్ల సంసిద్ధతను పరీక్షిస్తారు.

**హైదరాబాద్, వైజాగ్లపై పాక్ టార్గెట్** ఇక, తెలుగు రాష్ట్రాలకు చెందిన హైదరాబాద్, వైజాగ్లు కేటగిరి 2 లో ఉన్నాయి. అంటే, యుద్ధమే మొదలైతే.. పాకిస్తాన్ ప్రధానంగా టార్గెట్ చేసే ప్రాంతాల్లో.. మన రెండు నగరాలు కూడా ఉంటాయని అంచనా వేస్తోంది. కేంద్ర హోంశాఖ ఆదేశాలతో బుధవారం హైదరాబాద్, విశాఖపట్నంలో వార్ సన్నద్ధతపై మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. మాక్ డ్రిల్ ఎలా చేపట్టాలనే దానిపై రాష్ట్ర అధికారులు, పోలీసులు, ఫైర్ సిబ్బందికి తగు సూచనలు చేసింది కేంద్రం. సిటీ మొత్తం కాకుండా.. నగరంలో ఏయే ప్రాంతాల్లో మాక్ డ్రిల్ చేయాలి.. ఏయే ప్లేసెస్పై అటాక్ జరిగే అవకాశం ఉంది.. అనే జాబితాను కూడా కేంద్ర హోంశాఖ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు అందజేసినట్టు సమాచారం. కేంద్ర ఆదేశాలకు అనుగుణంగా బుధవారం మాక్ డ్రిల్ నిర్వహణు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**మాక్ డ్రిల్ ఎలా చేస్తారంటే..** రియల్ వార్ వస్తే ఎలా రియాక్ట్ అవ్వాలో ప్రాక్టీస్ చేసేందుకే ఈ మాక్ డ్రిల్. ముందుగా కరెంట్ ఆఫ్ చేస్తారు. మొబైల్ సిగ్నల్స్ బ్లాక్ చేస్తారు. ట్రాఫిక్ దారి మళ్లిస్తారు. ప్రజలను అలర్ట్ చేస్తారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారు. బుధవారం యుద్ధం తరహా ఎమర్జెన్సీ క్రియేట్ చేసి.. పోలీసులు, పారా మిలటరీ విభాగాలు ఎలా వ్యవహరించాలో మాక్ డ్రిల్తో చెక్ చేయనున్నారు.

**విశాఖ హాట్ స్పాట్ :** విశాఖలో నావీ బేస్ ఉంది కాబట్టి.. పాక్తో యుద్ధం వస్తే.. వైజాగ్ను కచ్చితంగా టార్గెట్ చేయొచ్చని అంచనా వేస్తున్నారు. ముంబై, చెన్నై, విశాఖ లాంటి సముద్ర తీర నగరాలపై యుద్ధ నౌకలతో అటాక్ చేసే ప్రయత్నం జరగొచ్చు. అటు, హైదరాబాద్లో %ణ=ణూ%, సికింద్రాబాద్ ఆర్మీ రెజిమెంట్, దుండిగల్ ఎయిర్ఫోర్స్ వింగ్ తదితర వ్యవస్థలు ఉన్నాయి కాబట్టి, భాగ్యనగరంపైనా పాక్ కన్నేయవచ్చు. అందుకే, దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 259 ప్రాంతాల్లో విశాఖపట్నం, హైదరాబాద్లను కూడా చేర్చింది కేంద్రం. బుధవారం మాక్ డ్రిల్.. మినీ యుద్ధం మాదిరి ఉండొచ్చని అంటున్నారు. వార్ టైమ్లో మన వివిధ విభాగాల సన్నద్ధత ఎలా ఉందో ఈ మాక్ డ్రిల్తో తేలిపోనుంది. యుద్ధ పరిస్థితుల్లో ప్రజలు ఎలా స్పందించాలో కూడా అవగాహన కల్పించనున్నారు.

**వాటర్ మైన్ టెస్ట్ సక్సెస్ :** మరోవైపు, భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో పోటాపోటీగా యుద్ధ విన్యాసాలు చేస్తున్నాయి. ఇండియా మరో స్వదేశీ గ్రౌండ్ వాటర్ మైన్ను విజయవంతంగా టెస్ట్ చేసింది. దీనిని విశాఖపట్నంలోని నావల్ సైన్స్ అండ్ టెక్నాలజికల్ ల్యాబ్స్ అభివృద్ధి చేశారు. డీఆర్డీఓ, ఇండియన్ నేవీ సంయుక్తంగా.. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో మల్టీ ఇన్ఫ్లుయెన్స్ గ్రౌండ్ మైన్ను రూపొందించింది. అండర్ వాటర్లో తక్కువ శబ్దంతో పేలడం, మూడు సెన్సర్లు కలిగి ఉండటం ఈ మైన్ ప్రత్యేకత. ఇవి వార్ షిప్స్, సబ్మెరైన్ల కదలికలను ఈజీగా గుర్తించేందుకు సాయపడతాయి. అంతేకాకుండా అత్యాధునిక ఎలక్ట్రానిక్ వ్యవస్థతతో తయారుచేసిన ఈ మైన్.. సేకరించిన డేటాను ప్రాసెస్ చేసి, సులభంగా లక్ష్యాన్ని చేరుకోగలుగుతుంది. ఈ పరీక్ష విజయవంతం కావడంతో.. భారత

# సుప్రీంకోర్టు జడ్జీల ఆస్తులు వెల్లడి

## వివరాలను వెబ్ సైట్ లో ఉంచిన సర్వోన్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ : న్యాయ వ్యవస్థలో పారదర్శకతనుపెంపొందించే దిశలో న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు వెల్లడించింది. న్యాయమూర్తులు స్వయంగా ఇచ్చిన ఆస్తుల వివరాలను సర్వోన్నత న్యాయస్థానం తన వెబ్సైట్లో ఉంచినట్లు వివరించింది. త్వరలో రిటైర్ కానున్న చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు 55 లక్షల 75వేల రూపాయల ఫిక్సడ్ డిపాజిట్లు, రూ.14,000 విలువైన షేర్లు ఉన్నట్లు తెలిపింది. దక్షిణ దిల్లీలో మూడు పడక గదుల ఫ్లాట్, కామన్ వెల్త్ విలేజ్లో నాలుగు పడక గదుల ఫ్లాట్, హిమాచల్ ప్రదేశ్లోని డలౌసీలో ఇల్లు ఉన్నట్టు తెలిపింది. 250 గ్రాముల బంగారం, 2 కిలోల వెండి ఆభరణాలు, మారుతి స్విఫ్ట్ కారు ఉన్నట్టు వివరించింది. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్లో కోటి 6 లక్షలు, జీపీఎఫ్లో కోటి 77 లక్షలు, రూ.29,625 %LIC% మనీ బ్యాక్ పాలసీ వార్షిక ప్రీమియం ఉన్నట్టు వెల్లడించింది. ఈ నెల 13న ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న న్యాయమూర్తి జస్టిస్ BR గవాయ్కు బ్యాంకుల్లో 19.63 లక్షలకుపైగా నగదు, రూ.5.25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు వెల్లడించింది. మహారాష్ట్ర అమరావతిలో తన తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఇల్లు, ముంబయి, దిల్లీలో ఫ్లాట్లు ఉన్నట్టు తెలిపింది. ఆయన భార్య వద్ద రూ.29.70 లక్షల విలువైన ఆభరణాలు, రూ.61,320 నగదు డిపాజిట్ ఉన్నాయని వివరించింది.

కాగా, ఈ ఏడాది నవంబర్ 24న భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సూర్యకాంత్కు నాగ్పుర్, అమరావతిలో వ్యవసాయ భూములు ఉన్నట్టు పేర్కొంది. చండీగఢ్ సెక్టార్ 10లో ఇల్లు, పంచకులాలో 13 ఎకరాల వ్యవసాయ భూమి, గురుగ్రామ్లో ఒక ఫ్లాట్ ఉన్నాయని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. రూ.4.11 కోట్ల విలువైన స్థిర డిపాజిట్లు, 100 గ్రాముల విలువైన బంగారు ఆభరణాలు, మూడు విలువైన గడియారాలు ఉన్నాయని చెప్పారు. మరో న్యాయమూర్తి జస్టిస్ కేవీ విశ్వనాథన్కు రూ.120 కోట్లకు పైగా పెట్టుబడులు, దిల్లీలోని సఫ్దర్జంగ్ డెవలప్మెంట్ ఏరియా, గుల్మోహర్ పార్క్లో పలు ఆస్తులు, తమిళనాడులోని కోయంబత్తూరులో ఒక అపార్ట్మెంట్ ఉన్నట్లు తెలిపింది. ఈ వెబ్సైట్లో న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటనే కాకుండా హైకోర్టులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియ, హైకోర్టు కొలీజియానికి అప్పగించిన బాధ్యతల వివరాలు సహా ఇతర సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు సుప్రీం కోర్టు పేర్కొంది. కాగా సుప్రీంకోర్టులోని మొత్తం 33 న్యాయమూర్తుల్లో ఇప్పటివరకు 21 మంది తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఇటీవల దిల్లీ హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహించిన జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ మొత్తంలో నగదు లభ్యమైంది. ఈ ఆరోపణలతో న్యాయవ్యవస్థ విశ్వసనీయతపై అనుమానాలు రేపిన నేపథ్యంలో న్యాయమూర్తులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

### నేడు ప్రధాని మోడీ నేతృత్వంలో

# కేంద్ర కేబినెట్ కీలక భేటీ

**త్రివిధ దళాల అధిపతులు, ఎన్ఎస్ఏ అజిత్ ధోవల్తో ప్రధాని సమావేశాలు**

**భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత నడుమ కీలక నిర్ణయాలకు చాన్స్**

**ఇప్పటికే దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ కి ఆదేశాలు జారీ**



న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు కేంద్ర క్యాబినెట్ కీలక సమావేశం జరగనుంది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షత ఈ సమావేశం జరుగబోతోంది. పాకిస్తాన్పై సైనిక చర్య తీసుకుంటారనే ఊహాగానాల నడుమ ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇప్పటికే, త్రివిధ దళాల అధిపతులు, ఎన్ఎస్ఏ అజిత్ ధోవల్తో ప్రధాని మోడీ కీలక సమావేశాలు నిర్వహించారు. మరోవైపు భారత్ వరస ఆంక్షలతో పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. క్యాబినెట్ సమావేశంలో భారత్, పాక్ ఉద్రిక్తత కీలకం కాబోతోంది. ఈ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఆసక్తిగా మారింది. ఇప్పటికే, బుధవారం దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్కి కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా 259 ప్రదేశాల్లో మాక్ డ్రిల్స్ జరగబోతు న్నాయి. యుద్ధం వస్తే ప్రజలు తమని తాము ఎలా కాపాడుకోవాలనే దానిపై ఈ డ్రిల్స్ జరుగుతున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత వరసగా సమావేశాలతో కేంద్రం బిజీగా ఉంది. రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్తో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షాలతో ప్రధాని కీలక చర్చలు నిర్వహించారు. త్రివిధ దళాలతో ఇటీవల జరిగిన సమావేశంలో సైన్యానికి ప్రధాని పూర్తి స్వేచ్ఛనిచ్చారు. ఈ నేపథ్యంలో రేపు జరిగే క్యాబినెట్ సమావేశంలో పాకిస్తాన్ టార్గెట్గా కీలక నిర్ణయాలు ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

# పీఎం మోడీతో అజిత్ డోభాల్ భేటీ



న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. ఆ దాడికి భారత్ బదులిచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో మంగళవారం మరో కీలక సమావేశం జరిగింది. ప్రధాని నరేంద్రమోడీ )తో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ భేటీ అయ్యారు. ప్రస్తుత భద్రతా పరిస్థితిపై చర్చించారు. వీరిద్దరి మధ్య భేటీ జరగడం 48 గంటల్లో ఇది రెండోసారి కావడం గమనార్హం. ఇదిలాఉంటే.. కేంద్ర హోంశాఖ కూడా కీలక సమావేశం నిర్వహించింది. అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలనే దానిపై పౌరుల్ని సమాయత్తం చేసేందుకు మే 7న (బుధవారం) మాక్డ్రిల్ అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు నిన్న కేంద్రహోం శాఖ ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆ శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడి తప్పిదం చేసినవారికి, ఘోర కుట్రలో భాగస్వాములైన వారికి కనీవినీ ఎరగని చావుదెబ్బ తప్పదని హెచ్చరించిన భారత ప్రధాని నరేంద్రమోదీ.. ఆ దిశగా కీలక నిర్ణయాలు తీసుకునేలా కనిపిస్తున్నారు. ఈ క్రమంలో రేపు నిర్వహించనున్న మాక్ డ్రిల్స్లో అధికారులతో పాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్సీసీ/ ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు/ పాఠశాలల విద్యార్థులను దీనిలో భాగస్వాముల్ని చేయనున్నారు. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతో పాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని హోంశాఖ తెలిపింది.

# మోడీకి ఉగ్రదాడి ముందే తెలుసు..

**దాడి గురించి ఇంటెలిజెన్స్ నివేదికలు ఉన్నాయి.. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే.. సంచలన వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్ పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడి గురించి ప్రధాని నరేంద్రమోడీకి ముందే సమాచారం ఉందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీకి మూడు రోజుల ముందే ఇంటెలిజెన్స్ సమాచారం ఉందని, ఆ తర్వాత ఆయన జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి తన పర్యటనను రద్దు చేసుకున్నారని మంగళవారం ఆరోపించారు. ఏప్రిల్ 22న పహల్గామ్ దాడి జరగడానికి మూడు రోజులు ముందే ప్రధానికి ఇంటెల్ నివేదిక పంపినట్లు ఖర్గే తెలిపారు.

"ఈ దాడిలో ఇంటెలిజెన్స్ వైఫల్యం ఉంది. ప్రభుత్వం దీనిని అంగీకరించింది. వారికి దీని గురించి తెలిస్తే ఎందుకు ఏం చేయలేదు.? దాడికి మూడు రోజుల ముందే ప్రధాని మోడీకి ఇంటెలిజెన్స్ నివేదిక పంపించినట్లు నాకు సమాచారం అందింది. అందువల్లే ఆయన కాశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. దీనిని నేను ఒక న్యూస్ పేపర్లో చదివాను" అని ఖర్గే అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిలో నిఘా వైఫల్యం ఉందని ప్రభుత్వం అంగీకరించిందని ఖర్గే చెప్పారు.

ఏ నిర్ణయం తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ మద్దతు

పార్టీల కన్నా దేశమే ముఖ్యమన్న ఖర్గే, పాకిస్థాన్కు వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని చెప్పారు. ఇందిరా గాంధీ, మహాత్మా గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని, సోనియా గాంధీ దేశం కోసం ఎంతో చేశారని గుర్తు చేశారు. సోనియా గాంధీ రెండు సార్లు ప్రధానమంత్రి పదవిని వదులుకున్నారని అన్నారు.'50శాతం కోటాను తొలగించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలి'ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడమే మోదీ ప్రభుత్వ పాలసీ అని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సామాజిక వర్గాల నుంచి ఉద్యోగాలను లాగేసుకుంటుందని విమర్శించారు. రిజర్వేషన్లపై ఉన్న 50శాతం కోటాను తొలగించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన నాయకులను బెదిరించే చర్యలను మోదీ పాల్పడకూడదని తెలిపారు. తాము పేద ప్రజలు, గిరిజనుల అభివృద్ధి కోసం పోరాడుతున్నామని అన్నారు.

దాడి తర్వాత అన్ని రాజకీయ పార్టీలతో కేంద్రం అఖిల పక్ష భేటీ నిర్వహించింది. ఈ భేటీలో ప్రతిపక్ష నాయకుల ప్రశ్నలకు సమాధానంగా.. పహల్గామ్ సమీపంలోని బైసరన్ ప్రాంతాన్ని తెరవడానికి ముందు స్థానిక అధికారులు భద్రతా సంస్థలకు సమాచారం ఇవ్వలేదని ప్రభుత్వం చెప్పినట్లు తెలుస్తోంది. పహల్గామ్లో ఘోరమైన ఉగ్రవాద దాడికి కొన్ని రోజుల ముందు.. పర్యాటకులను, ముఖ్యంగా జబర్వాన్ శ్రేణి పర్వత ప్రాంతంలోని శ్రీనగర్ శివార్లలోని హోటళ్లలో బసచేసే వారిని ఉగ్రవాదులు టార్గెట్ చేస్తే అవకాశం ఉందని నిఘా వర్గాలు గుర్తించాయి.

# కుల ఆధారిత రిజర్వేషన్లు రైలు బోగీల్లాంటివి

**లోపలి వ్యక్తులు ఇతరులను లోనికి రానివ్వరు : సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ : భారతదేశంలో అమలవుతున్న రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలో కుల ఆధారిత రిజర్వేషన్లు రైలు బోగీల్లాం టివని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఆ కంపార్ట్మెంట్లోకి ప్రవేశించిన వ్యక్తులు ఇతరులను లోపలికి రానివ్వరని పేర్కొంది. మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీ రిజర్వేషన్లపై విచారణలో భాగంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో చివరి సారిగా 2016-17లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ఓబీసీ కోటా విషయంలో జరుగుతోన్న న్యాయ పోరాటం లో ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగు తోంది. ఓబీసీలకు 27 శాతం కోటాను అమలు చేయడం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్సును 2021లో సుప్రీంకోర్టు కొట్టివేసింది.

ఓబీసీలకు సంబంధించిన డేటా ఉన్నప్పటికీ, దానిని ప్రభుత్వం ఉపయోగించడం లేదని తాజాగా పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన అధికారుల ద్వారా స్థానిక సంస్థలను ఏకపక్షంగా నడుపుతోందని ఆరోపించారు. ఈ క్రమంలోనే భారత్లో అమలవుతున్న రిజర్వేషన్లు రైలు కంపార్ట్మెంట్ల మాదిరిగా మారాయని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. అందులోకి ప్రవేశించిన వ్యక్తులు ఇతరులను లోపలికి రానివ్వరని అన్నారు. అయితే ప్రభుత్వాలు మరిన్ని వెనకబడిన తరగతులను గుర్తించాలని ఆయన అన్నారు. దేశంలో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వ్యక్తులు ఉన్నారని, వారు రిజర్వేషన్ ప్రయోజనం ఎందుకు పొందకూడదని ఆయన ప్రశ్నించారు. నాలుగు వారాల్లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని మహారాష్ట్ర ఎన్నికల కమిషన్ను సుప్రీంకోర్ట్ ద్విసభ్య ధర్మాసనం ఆదేశించింది.

కాంగ్రెస్ పార్టీ దేశంలో కుల గణన జరగాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తోంది. అంటోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇప్పటికే ఆ ప్రక్రియను ప్రారంభించింది కూడా. దీనితో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా కుల గణన పట్ల సుముఖత వ్యక్తం చేసింది. తదుపరి జనాభా లెక్కల్లో కుల గణన చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రిజర్వే షన్లపై సుప్రీంకోర్ట్ న్యాయమూర్తి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

### రోడ్డు ప్రమాద బాధితులకు

# రూ.1.5 లక్షల వరకూ ఉచిత వైద్యం..

**కొత్త పథకం ప్రకటించిన కేంద్రం**

**త్వరలో అమల్లోకి వస్తుందన్న కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ**



న్యూఢిల్లీ : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కొత్త పథకం ఉపశమనం కలిగించనుంది. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ పథకం కింద బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు. ఈ పథకం ఎప్పటి నుంచి మే 5, 2025 సోమవారం నుంచే అమల్లోకి వచ్చినట్టు నోటిఫికేషన్లో పేర్కొంది. ఈ పథకానికి 'క్యాష్లెస్ ట్రీట్మెంట్ఆ ఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' గా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేసింది.

రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఎవరైనా మోటారు వాహనం వల్ల రోడ్డు ప్రమాదానికి గురైతే, ఈ పథకం కింద దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వారికి ఉచిత చికిత్స లభిస్తుంది . ప్రమాద బాధితుడు ప్రభుత్వ లేదా నియమిత ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స పొందవచ్చు. డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు.

ఈ పథకం కింద, బాధితుడికి ప్రమాదం జరిగిన తేదీ నుంచి తదుపరి ఏడు రోజుల వరకూ గరిష్ఠంగా రూ. 1,50,000 వరకు ఉచిత చికిత్స అందుతుంది. ప్రభుత్వం ''నియమించిన'' ఆసుపత్రులలో మాత్రమే ఈ సౌకర్యం పూర్తిగా వర్తిస్తుంది. ఒక నివేదిక ప్రకారం, ఈ పథకాన్ని అమలు చేయడానికి జాతీయ ఆరోగ్య అథారిటీ (%చీనూ%) రాష్ట్ర పోలీసులు, ఆసుపత్రులు, రాష్ట్ర ఆరోగ్య సంస్థతో కలిసి పనిచేస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. దాదాపు 4 లక్షల మంది తీవ్రంగా గాయపడుతున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం, రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువగా నష్టపోతోంది ద్విచక్ర వాహనదారులు, పాదచారులే.

# రాష్ట్రంలో 13 ఉమ్మడి జిల్లాల్లో అబ్దుల్ కలాం విగ్రహాలు



వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ ఏర్పాటు చేస్తున్న విగ్రహ ఆకృతులను ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైబ్రంట్స్ ఆఫ్ కలాం అనే సంస్థ రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాలు ఏర్పాటు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంకు చెందిన వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ వ్యవస్థాపకులు విజయ్ కలాం నేతృ ఎత్వంలో ఈ విగ్రహాలు ఏర్పాటు అవుతున్నాయి. రాష్ట్రంలో ఏర్పాటు చేసే ఈ విగ్రహాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు చూపించేందుకు సచివాలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం విగ్రహ ఆకృతిని సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కలాం మాట్లాడుతూ...పదేళ్లుగా దేశ వ్యాప్తంగా అబ్దుల్ కలాం పేరు మీద వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 25 చోట్ల గ్రేట్ ఇండియన్ స్టాట్యూస్ పేరుతో 20 అడుగుల ఎత్తుతో విగ్రహాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా విజయ్ కలాంను సీఎం చంద్రబాబు అభినందించారు. భారతదేశ క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం అని, రాష్ట్రపతిగా దేశానికి అత్యున్నత సేవలు అందించారని కొనియాడారు. అబ్దుల్ కలాంతో తనకున్న అనుబంధాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# దేవాదాయ శాఖలో ఉద్యోగాల భర్తీకి ఆమోదం

**● మరో 200 వైదిక సిబ్బంది కొలువుల నియామకాలకు అంగీకారం ● కొత్తగా 16 ఆలయాల్లో నిత్యాన్నదాన పథకం అమలు ● ఆగమశాస్త్రం ప్రకారమే ఆలయాల అభివృద్ధి పనులు ● దేవాలయ భూముల్లో శాఖాహార హెూటళ్లకు మాత్రమే అనుమతి ● దేవాదాయ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేవాదాయ శాఖలో ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న డిప్యూటీ కమిషనర్, గ్రేడ్ 1, 3 ఈవోతో సహా భారీగా పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. మొత్తం 5 విభాగాల్లో 137 పోస్టులను డైరెక్ట్ రికట్‌మెంట్ విధానంలో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ 6, అసిస్టెంట్ కమిషనర్ 5, గ్రేడ్-1 ఈవో 6, గ్రేడ్-3 ఈవో 104, 16 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. ఈ నియామక ప్రక్రియ త్వరగా పూర్తిచేసి ఆలయాలు సమర్ధవంతంగా నిర్వహించేలా చూడాలన్నారు. అలాగే 200 వరకు ఉన్న వైదిక సిబ్బంది ఖాళీలను కూడా అర్హులైన వారితో భర్తీ చేయాలని ముఖ్య మంత్రి చెప్పారు. మంగళవారం సచివాలయంలో దేవాదాయ శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు.

**ప్రతి భక్తుడికి అన్నప్రసాదం :**
రాష్ట్రంలోని 23 ప్రధాన ఆలయాలు ఉండగా... వీటిలో శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, బెజవాడ దుర్గమ్మ, అన్న వరం, ద్వారకా తిరుమల, సింహాచలం ఇలా 7 ఆలయాల్లో మాత్రమే నిత్యాన్నదానం జరుగుతోంది. అయితే ముఖ్య మంత్రి... మిగిలిన 16 ఆలయాల్లో కూడా భక్తులకు అన్నదాన పథకం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్నప్రసాదం రుచి, నాణ్యత, పరిశుభ్రత ఉండేలా భక్తులకు పవిత్ర భావన కలిగేలా అందించాలి. ఇందుకోసం వాలం టరీగా వచ్చేవారి సేవలను వినియోగించు కోవాలి. అన్నప్రసాద కార్యక్రమానికి ఆదాయం సరిపోని దేవాలయాలకు 7 ప్రధాన ఆలయాల నుంచి నిధులు సమకూర్చేలా చూడాలి. తిరుమల వెంగమాంబ అన్నప్రసాదం తరహాలో ప్రమాణాలు పాటిం చాలి. దేశంలో ఎక్కడా లేనట్టుగా రాష్ట్రంలో అన్నప్రసాద వితరణ జరగాలి. అలాగే ప్రసాదాల నాణ్యతపైనా దృష్టి పెట్టాలి. ఆయా ఆలయాల ప్రసాదాల విశిష్టత కొనసాగేలా చూడాలి. నాణ్యతా పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహించాలి. అని సీఎం అన్నారు.

**దశలవారీగా ప్రముఖ ఆలయాల అభివృద్ధి:**
రాష్ట్రంలోని అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్న ముఖ్యమంత్రి, మొదటి దశలో 23 ఆలయాలకు సంబంధించి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. మాస్టర్ ప్లాన్ ఆగమ శాస్త్రానికి అనుగుణంగా ఉండాలని, టెంపుల్ టూరిజానికి ఇవి గ్రోత్ ఇంజిన్లు అయ్యేలా చూడాలని చెప్పారు. దేవాలయ భూములు ఆక్రమణకు గురవ్వకుండా, ఆస్తులను పరిరక్షించేలా.. వాణిజ్య సంస్థలకు లీజుకు ఇచ్చేందుకు కమిటీ వేసి సమగ్ర విధానాన్ని తీసుకురావాలి. దీంతో వచ్చే ఆదాయాన్ని తిరిగి ఆలయాల అభివృద్ధికి వినియోగించాలి. ఈ క్రమంలో ఎక్కడా భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలి. దేవాదాయ భూములు హోటళ్లకు లీజుకు ఇచ్చి నప్పుడు అక్కడ శాఖాహారం మాత్రమే అందించేలా అనుమతి ఇవ్వాలి. అని ముఖ్యమంత్రి చెప్పారు.

**అన్ని నోటిఫైడ్ ఆలయాల్లో సీసీ కెమెరాలు :**
బాలాజీ ఆలయ నిర్మాణ నిధి ఏర్పాటు చేసి... రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున కొత్త ఆలయం నిర్మాణం చేపట్టాలి. ఆలయాలు నిర్మించి, నిర్వహణ విస్మరించొద్దు... ఆలయ కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా నిత్యం దూపదీప నైవేద్యాలు అందేలా చూడాలి. దేవాలయాలపై దాడు లు చేసిన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం 50 వేలకు పైగా ఆదాయం ఉన్న ఆలయాల్లో మాత్రమే సీసీ కెమేరాలు ఉండగా... 6సీ కేటగిరీ కింద నోటిఫైడ్ అయిన 24,538 ఆలయాల్లోనూ సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**శ్రీశైల క్షేత్రం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి :**
రాష్ట్రంలో ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం రెండూ కొలువైన ఒకే ఒక్క క్షేత్రం శ్రీశైలమని... తిరుమల తిరుపతి స్థాయిలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీశైలంలో దేవాదాయ శాఖ భూములు పరిమితంగా ఉన్నందున ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇకపై ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులకు భూకేటాయింపుల విషయంలో ఆచితూచి వ్యవహరి ంచాలని స్పష్టం చేశారు. శ్రీశైలంలో వసతి గృహాలు ప్రభుత్వమే నిర్మించేలా చూడాలని చెప్పారు.

**పచ్చదనం పెంచేందుకు అధిక ప్రాధాన్యత :**
అన్ని ఆలయాల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకు న్నాం. 6 ఏ కేటగిరి ఆలయాల్లో ఇప్పటికే 19 వేల మొక్కలు నాటాము. అటవీ శాఖతో సమన్వయం చేసుకుని మిగిలిన ఆలయాల్లో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలు చేప డతాం. ఆలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా సెంట్రలైజ్డ్ శానిటేషన్ టెండర్లు పిలిచాం. 175 ఆలయాల్లో ఆన్‌లైన్ దర్శనం, సేవ, వసతి, ఈ హుండీ వంటివి తీసుకు వచ్చాం. రూ.7 కోట్ల ఆదాయం కన్నా ఎక్కువ వచ్చే 22 ఆలయాల్లో వాట్సప్ గవర్నెన్స్ సేవలు ప్రవేశపెట్టాం. కృష్ణా, గోదావరి హారతులు ప్రతినిత్యం కొనసాగిస్తాం. అని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**ఏడాదికి రూ. 1,300 కోట్లకు పైగా ఆదాయం :**
రాష్ట్రంలో మొత్తం నోటిఫైడ్ ఆలయాలకు ఏడాదికి రూ. 1,300 కోట్లకుపైగా ఆదాయం వస్తోంది. అందులో రూ. 850 కోట్లు టాప్ 7 ఆలయాల నుంచి సమకూరుతోంది. రూ. 5 లక్షలు కన్నా ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాల నుంచి 9 శాతం మొత్తాన్ని కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద జమచేస్తు న్నారు. 2024-25లో సీజీఎఫ్‌కు రూ. 149 కోట్లు రాగా... రాష్ట్రంలో వివిధ ఆలయాల్లో రూ. 111 కోట్లతో 48 పనులు జరుగుతున్నాయి. మొత్తం నోటిఫైడ్ ఆలయాలు 25,028 కాగా, వీటిలో ప్రస్తుతం రూ. 50 లక్షల పైన ఆదాయం వచ్చే 6ఏ కేటగిరి ఆలయాలు-169, రూ. 15 లక్షల నుంచి రూ. 50 లక్షలు వరకు ఆదాయం ఆర్జిస్తున్న 6బీ కేటగిరీ ఆలయాలు-321, రూ. 15 లక్షలు కన్నా తక్కువ ఆదాయం వచ్చే 6సీ కేటగిరీ ఆలయాలు-24,538 ఉన్నాయి.

# నేటి నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

**● దగ్గర్లోని గ్రామ వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం ● వారం రోజుల తదుపరి వాట్సాప్ గవర్నెన్సు ద్వారా సేవలు అందుబాటులోకి ● జూన్ మాసంలో స్మార్టు కార్డుల రూపంలో రైస్ కార్డుల జారీకి సన్నాహాలు ● రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నూతన రైస్ కార్డుల జారీతో పాటు మార్పులు చేర్పులకు సంబంధించి మొత్తం ఆరు రకాల సేవల నమోదుకు నేటి (బుధవారం )నుండి అవకాశం కల్పిస్తున్నట్లు రాష్ట్ర ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నూతన రైస్ కార్డుల జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించండం మరియు కార్డులను సరెండర్ చేయడం తదితర ఆరు రకాల సేవలు అందుబాటులోకి తేవడం జరుగుచున్నదన్నారు. ఇందుకై దగ్గర్లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించ బడిందని, వారం రోజుల తుదుపరి వాట్సాప్ గవర్నెన్సు ద్వారా కూడా ఈ సేవలను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. జూన్ మాసంలో స్మార్టు కార్డుల రూపంలో నూతన రైస్ కార్డుల జారీకి సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ 2024 ఎన్నికల నేపథ్యంలో నూతన కార్డుల జారీని నిలిపివేయాల్సినదిగా భారత ఎన్నికల సంఘం గత ఏడాది మార్చిలో ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. తదుపరి ఇకెవైసి తప్పని సరిగా నమోదు చేయాలని సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు నూతన కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇకెవైసి ప్రక్రియ వల్ల నూతన రైస్ కార్డుల జారీ ఆలస్యం అయిందని, అయితే ఇప్పటి వరకు 94.4 శాతం మేర ఇకెవైసి ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో నూతన రైస్ కార్డుల జారీకి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయని, ఈ కార్డుల ద్వారా దాదావు 4,24,59,028 మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు మరియు 80 సంవత్సరాలు పైబడిన వారికి ఇకెవైసి చేయాల్సిన అవసరం లేదనే వెసులుబాటు కల్పించడం తో దాదావు 6,45,765 మందికి ఇకెవైసి చేయడం జరగలేదన్నారు. అదే విధంగా ఇప్పటికే 3,94,08,070 మంది తమ రైస్ కార్డులో మార్పులు చేర్పుల కోసం నమోదు చేసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ఏడాది జూన్ మాసంలో క్యూఆర్ కోడ్ తో స్మార్టు రైస్ కార్డులను జారీ చేస్తామని, ఆ కార్డులపై కుటుంబ సభ్యుల వివరాలు అన్నీ ఉంటాయని, ఆ కార్డును స్కాన్ చేయగానే అన్ని వివరాలు కనిపిస్తాయని, డాటా బేస్ కి ఈ కార్డును లింక్ చేయడం వల్ల సిస్టమ్ లో ఆటో మేటిక్ గా డాటా కూడా అప్డేట్ అవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గత ఆదివారం కురిసిన అకాల వర్షం వల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో దాదావు 7 సెంటీ మీటర్ల వరకూ వర్షపాతం నమోదు అయిందని, పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందని మంత్రి తెలిపారు.

# మ్యాన్ పవర్ ఏజెన్సీల తీరు మారాలి

**● అవకతవకలకు పాల్పడిన కాంట్రాక్టర్‌లపై కఠిన చర్యలు తీసుకుంటాం ● ఇప్పటికే అనేక కంప్లైంట్‌లు నా దృష్టికి వచ్చాయ్ ● ఏజెన్సీల తప్పులను ఏమాత్రం సహించను ● రాష్ట్ర వ్యాప్తంగా ఈ-శ్రమ్ పోర్టల్‌లో కార్మికులను నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి ● హెూల్డర్స్ మరియు - హెూల్డర్స్ సంఖ్యను పెంచాలి ● ప్రతి జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ డిస్పెన్సరీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి ● అమరావతిలో ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్, లేబర్ డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి సుభాష్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మ్యాన్ పవర్ ఏజెన్సీలు అవకతవకలను ఇక ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. అమరావతిలో కార్మిక అండ్ ఫ్యాక్టరీల శాఖల అధికారులతో సమావేశమైన మంత్రి మ్యాన్ పవర్ ఏజెన్సీల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీల కింద పనిచేస్తున్న సిబ్బందికి కనీసం వేతనాలు కూడా చెల్లించకుండా ఇబ్బందులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కొంతమంది కాంట్రాక్టర్లు మ్యాన్ పవర్ కింద పని చేస్తున్న కార్మికులకు పీఎఫ్ లు కూడా కట్టడం లేదని మంత్రి ఆరోపించారు. ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్లో ప్రమాదాలను నివారించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగానే థర్డ్ పార్టీ ఆడిట్లో ఏజెన్సీలకు అనుభవం ఉండి, అర్హతలు ఉండి కంప్యూటర్ ద్వారా కేటాయింపులు చేసి చెప్పే విధంగా ప్రతి ఏజెన్సీ ఉండాలని అధికారులను ఆదేశించారు. ముందుగా లేబర్ డిపార్ట్మెంట్ వెబ్ సైట్ తో పాటు ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ వెబ్ సైట్ ను మంత్రి ప్రారంభించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 86 లక్షల మంది కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని వారి అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉందని చెప్పారు. కష్టజీవులుగా చెప్పబడే కార్మికులను గత ప్రభుత్వం తీవ్రంగా మోసం చేయడంతో పని లేక రోడ్డున పడిన పరిస్థితులు కూడా ఉన్నాయని మంత్రి అన్నారు. ముఖ్యంగా గత సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల్లో కార్మికులను అణచివేతకు గురిచేశారని చెప్పారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడిప్పుడే కార్మికుల జీవనస్థితిగతులు మెరుగుపడు తున్నాయని చెప్పారు. ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులు ఉచిత ఇసుకతో ప్రతిరోజు ఉపాధి పొందుతూ రెట్టింపు ఆనందంతో ఉన్నారనిచెప్పారు. ఇక అధికారులు ప్రభుత్వం కార్మికుల కోసం అందజేస్తున్న ప్రతి పథకాలపై కార్మికులకు అవగాహన పెంచాలన్నారు. చంద్రన్న బీమాలో ప్రతి కార్మికుడు నమోదయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వం తీసుకువచ్చినా అనేక ఆధునిక విధానాలపై అధికారులు కార్మికులకు పూర్తిస్థాయిలో అవగా హన కల్పించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ-శ్రమ్ పోర్టల్ లో కార్మికులను నమోదు ప్రక్రియ వేగవంతం చేయా లన్నారు. హోల్డర్స్ మరియు - హోల్డర్స్ సంఖ్యను పెంచాలని అధికారులని ఆదేశించారు. ప్రతి జిల్లా కేంద్రంలో డిస్పెన్సరీలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. లేబర్ డిపార్ట్మెంట్ మొబైల్ యాప్ ద్వారా ప్రజలు సేవలను మరింత సులభంగా పొందే అవకాశం ఉందని యాప్ పై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన పెంచ లన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లక్ష్యంతో: వాట్సాప్ గవర్నెన్స్, టూల్స్, గ్రీవెన్స్ మేనేజ్‌మెంట్ వంటి ఫీచర్లను యాప్‌లో అనుసంధానం చేసిన ఈ ఆధునిక విధానం కార్మికులకు చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు.

# రాష్ట్ర పర్యాటక రంగంలో 20% వృద్ధే లక్ష్యం

**● సీఎం దిశానిర్దేశం మేరకు వార్షిక, త్రైమాసిక కార్యాచరణ ప్రణాళికలు ● వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు వెళ్లి పర్యాటక ప్రగతి సాధిస్తాం ● సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశానిర్దేశం మేరకు రాష్ట్ర పర్యాటక రంగంలో 20% వృద్ధి సాధించేందుకు అహర్నిశలు శ్రమిస్తామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సీఎం అధ్యక్షతన సచివాలయంలో జరిగిన పర్యాటక రంగ సమీక్షా సమావేశంలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందేలా, అందరినీ ఆకర్షించేలా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలన్న సీఎం సలహాలు సూచనల మేరకు వార్షిక, త్రైమాసిక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. ప్రత్యేకించి టూరిజం ఫెస్టివల్ క్యాలెండర్, నైట్ సఫారీ, డాల్ఫిన్ షోలు, 150 అరకు కాఫీ స్టాల్స్, ఎక్స్ పీరియన్స్ సెంటర్స్ ఏర్పాటు వంటి పలు ప్రణాళికలు రూపొందించేందుకు చర్యలు ప్రారంభించామన్నారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రదేశాల్లోనూ ఆయా ప్రాంతాల ప్రాముఖ్యతను బట్టి కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతి నెలా పర్యాటక ప్రగతికి సంబంధించిన నివేదికను ముఖ్యమంత్రికి అందిస్తామని పేర్కొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యాటక కేంద్రాలను సమగ్రంగా అభివృ ఎద్ధి చేస్తామన్నారు. ఈ విషయమై ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి డీపీఆర్ లు అందించేలా చర్యలు తీసుకుంటా మన్నారు. తద్వారా వాటిని అమలు చేసి రాష్ట్రానికి పర్యాటక శోభ తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అంతేగాక విభిన్న పర్యాటక ప్రక్రియలను ప్రవేశపెట్టి పర్యాటకుడికి మధురానుభూతి కల్పిస్తామన్నారు. కేంద్ర పథకాల ద్వారా వచ్చే నిధులతో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రం నలుమూలలా వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు వెళ్లి పర్యాటక ప్రగతి సాధిస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి త్వరితగతిన అనుమతులు, రాయితీలు అందించి ప్రాజెక్టులు త్వరగా పట్టాలెక్కేలా చర్యలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. భవానీ ఐల్యాండ్, హోప్ ఐల్యాండ్ సహా రాష్ట్రంలోని ఐల్యాండ్‌లన్నింటినీ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అంతేగాక రాష్ట్రంలో అరకు, గండికోట సహా 6 ప్రాంతాల్లో 180 టెంట్‌లతో టెంట్ సిటీస్ ఏర్పాటు చేసే చర్యలు ప్రారంభించామన్నారు. రాజమండ్రి, విజయవాడ, బెరంపార్క్, సూర్యలంకలో పర్యాటకుల కోసం త్వరలోనే హౌస్ బోట్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పర్యాటక రంగానికి చెందిన హోటళ్లు, రిసార్టులను అప్‌గ్రేడ్ చేయడమేగాక కొత్తగా మరికొన్ని హోటళ్లు, రిసార్టులను అభివృద్ధి చేయనున్నామన్నారు. పర్యాటక రంగాన్ని ఆకట్టుకునేలా మెగా ఈవెంట్స్, నేషనల్ ఫెయిర్స్,ఇంటర్నేషనల్ ఫెయిర్స్‌నిర్వహి స్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రోప్‌వేల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించామన్నారు.

# విశాఖ మెట్రోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**● ప్రాజెక్టు ప్లానింగ్ నుంచి పూర్తి చేసే వరకు టెండర్లను ఆహ్వానించింది ● జూన్ 8 న టెండర్లు ● మొత్తం 28 దేశీయ, విదేశీ సంస్థలు హాజరు ● మొదటి దశలో 46.23 కిలోమీటర్ల నిడివి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కీలక మైన విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టులో ఇవాళ మరో అడుగు పడింది. రాష్ట్రంలో ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖలో ప్రజా రవాణా అవసరాల్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇప్పటికే నగరంలో మూడు కారిడార్లుగా మెట్రో ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించింది. దీనికి కొనసాగింపుగా ఇవాళ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు ప్లానింగ్, టెండర్ల ప్రక్రియ, పనుల పర్యవేక్షణ, ప్రాజెక్ట్ పూర్తి కి కన్సల్టెన్సీ ల ఎంపిక కోసం ఏపీ మెట్రో రైల్ కార్పోరేషన్ టెండర్లు పిలిచింది. దీనికి సంబంధించి ప్రీబిడ్ సమావేశం నిర్వహించి వివిధ సంస్థల నుంచి అభిప్రాయాలే తీసుకుంది. మొత్తం 28 దేశీయ, విదేశీ కన్సల్టెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. నేరుగా హాజరైన 14 సంస్థలు, ఆన్లైన్ లో హాజరైన 8 సంస్థల ప్రతినిధులకు ప్రభుత్వం ఆఫర్ ఇచ్చింది. టెండర్లు దాఖలుకు జూన్ 8 వరకూ గడువు ఉంది. జూన్ 9వ తేదీన టెండర్లు ఓపెన్ చేసి కన్సల్టెన్సీని ప్రభుత్వం ఎంపిక చేయనుంది. కన్సల్టెన్సీ ఎంపిక తర్వాత ప్రాజెక్ట్ నిర్మాణం ఊపందుకోనుంది. వచ్చే మూడేళ్లలో విశాఖ మెట్రోరైల్ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. టెండర్ల ప్రక్రియ ఖరారు కాగానే ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల్ని కేంద్రం నుంచి తీసుకుని నిర్మాణాన్ని పరుగులు తీయించబోతోంది. మొత్తం మూడు కారిడార్లతో విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు మొదటి దశ చేపట్టబోతున్నది. మొదటి దశలో మొత్తం 46.23 కిలోమీటర్లు, 42 మెట్రో స్టేషన్లు, మూడు కారిడార్లుగా నిర్మిస్తారు. రెండో దశలో కొమ్మాది నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ వరకు 8 కిలోమీటర్లు నాల్గవ కారిడార్ గా నిర్మిస్తారు. దీనికి రూ. 11,498 కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా వేశారు. కేంద్రం నుంచి 100 శాతం గ్రాంట్ లభిస్తుందని ఏపీ ప్రభుత్వం అంచనా వేస్తోంది.

**తెలంగాణ ప్రభుత్వము**
**రెవెన్యూ (భూసేకరణ) శాఖ**
**సూర్యాపేట జిల్లా**
(కేంద్ర చట్టము 2013/30 యొక్క సెక్షన్ (1)11 రూల్ (1) 19 ననుసరించి కలెక్టర్/అదనపు కలెక్టర్/రాజస్వ మండలాధికారి కోదాడ
**ఫారం - 6**
(ప్రాథమిక ప్రకటన)
**జిల్లా కలెక్టర్ సూర్యాపేట ఫైల్ నెం. G/768/2025 తేది.27-04-2025**
**రెవెన్యూ డివిజనల్ అధికారి**
**ఫైల్ నెం. ఎ/419/2025 తేది.23-04-2025**
**కోదాడ**
**గెజిట్ నెంబర్ 10/2025 తేది.27-04-2025**

తెలంగాణ ప్రభుత్వం, సూర్యాపేట జిల్లా కలెక్టర్, సూర్యాపేట గారు R-9 లిఫ్ట్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ & సి.ఏ డి ఇరిగేషన్ డివిజన్ నెం., 4 కోదాడ, సూర్యాపేట జిల్లా గారు మునగాల గ్రామము మరియు మండలం ఇచ్చిన రిక్విజేషన్ లేఖ సంఖ్య. ఇఇ / ఐడి 4 / కోదాడ / ఏఇఇ(టి)/2024-25/83 యం, తేదీ:29.03.2025 ప్రకారం ఈ దిగువ షెడ్యూల్‌లో నిర్దిష్ట పరచిన సూర్యాపేట జిల్లా, మునగాల గ్రామము మరియు మండలం లోని సర్వే నెంబర్ 93, 102, 286, 288, 289, 306, 307, 308, 325, 326, 324, 323, 322, 359 & 321 లలో విస్తీర్ణం య 3-30.50 గుంటలు భూములు ప్రజా ప్రయోజన నిమిత్తము అనగా మునగాల గ్రామము మరియు మండలం నందు R-9 లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయుట లో భాగముగా హై ప్యాచెస్ ఏరియా ఆయకట్టు కోసం ప్రత్యేక ప్రెజర్ మెయిన్ అవసరమైనదని భావించినందున, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013లోని సెక్షన్ (1)11అనుసరించి భూసేకరణ నిమిత్తము ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

ఇట్టి భూసేకరణ భూములకు భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (తెలంగాణా సవరణ చట్టం 2016 (చట్టం 21 ఆఫ్ (2017)ననుసరించి సదరు భూసేకరణ చట్టం 2013/30(ఛాప్టర్ (2) లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్ 3 ప్రకారం సెక్షన్ 10 - A ఆహారభద్రత పరిరక్షణ మినహాయింపు ఇవ్వనైనది.

కావున సూర్యాపేట జిల్లా, మునగాల గ్రామము & మండలం పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 93, 102, 286, 288, 289, 306, 307, 308, 325, 326, 324, 323, 322, 359 & 321 లలో విస్తీర్ణం య 3-30.50) గుంటలు భూమి R-9 లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు అవసరమైనదని ఈ క్రింద చూపిన విధముగా భూ సేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

**గ్రామం: మునగాల మండలం: మునగాల జిల్లా: సూర్యాపేట**

| క్రమ సంఖ్య | సర్వే నెంబరు | యాజమాన్యపు రకం | భూమి రకము | భూసేకరణకు సేకరించబడు భూమి | పట్టాదారు పేరు /ఆసక్తి గల వ్యక్తుల పేరు/ చిరునామా | అనుభవదారు | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు / నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | | | | 9 |
| 1 | 93 | పట్టా | ఖుష్కి | 0-18.50 | నాగిరెడ్డి సైది రెడ్డి, తండ్రి:రాం రెడ్డి కేతావత్ హరిలాల్, తండ్రి:రాంజి కేతావత్ లక్ష్మనుడు, తండ్రి: వీర్య (0-04.50) | నాగిరెడ్డి సైది రెడ్డి, తండ్రి: రాం రెడ్డి (0-09.50) కేతావత్ హరిలాల్, తండ్రి:రామానుజ (0-04.50) కేతావత్ లక్ష్మనుడు, తండ్రి: వీర్య (0-04.50) | 93 /1 | 93 /3 | 286 /2 | 102 /4బి | |
| 2 | 286 | పట్టా | ఖుష్కి | 1-02 | బేతం మాణిక్యమ్మ, భర్త: సత్యనారాయణ రెడ్డి బేతం లక్ష్మా రెడ్డి, తండ్రి: సత్యనారాయణ రెడ్డి బేతం రామి రెడ్డి,తండ్రి సత్యనారాయణ రెడ్డి బేతం బ్రహ్మా రెడ్డి, తండ్రి: కోటి రెడ్డి బేతం బ్రహ్మా రెడ్డి, తండ్రి: కోటి రెడ్డి చంద అరుణ, భర్త: సైది రెడ్డి బేతం హనుమ రెడ్డి, తండ్రి:సత్యనారాయణ | కేతావత్ లక్ష్మనుడు, తండ్రి: వీర్య (0-01) బేతం మాణిక్యమ్మ, భర్త: సత్యనారాయణ రెడ్డి (0-07) బేతం లక్ష్మా రెడ్డి, తండ్రి: సత్యనారాయణ రెడ్డి (0-08) బేతం రామి రెడ్డి, తండ్రి: సత్యనారాయణ రెడ్డి (0-07) బేతం బ్రహ్మా రెడ్డి, తండ్రి: కోటి రెడ్డి (0-05) బేతం బ్రహ్మా రెడ్డి, తండ్రి: కోటి రెడ్డి (0-04) చంద రమణ, భర్త: సైది రెడ్డి (0-05) బేతం హనుమ రెడ్డి, తండ్రి:సత్యనారాయణ రెడ్డి (0-05) | 286 /1 | 286 /4 | 287 | 285 | |
| 3 | 102 | పట్టా | ఖుష్కి | 0-07 | - | సామి రెడ్డి అక్కమ్మ, భర్త: వెంకయి రెడ్డి (0-07) | 93 /1 | 102 /4 | 93 /2 | 102 /1 | |
| | | | | | బేతం వీరమ్మ, భర్త: వెంకట్ రెడ్డి - | బేతం వీరమ్మ, భర్త: వెంకట్ రెడ్డి 0-06.50) గుండ్లపల్లి శంకర్ కుమార్, తండ్రి: గోపాల్ రెడ్డి (0-03) | | | | | |
| 4 | 288 | పట్టా | ఖుష్కి | 0-20 | - బేతం వీరా రెడ్డి, తండ్రి: లింగా రెడ్డి గుండాలపల్లి గోపాల్ రెడ్డి, తండ్రి: వెంకట్ రెడ్డి | బేతం భద్రమ్మ, భర్త: లింగా రెడ్డి (0-03) బేతం వీరా రెడ్డి, తండ్రి: లింగా రెడ్డి (0-02) సూరగాని వెంకటేశ్వర్లు, తండ్రి: నర్సయ్య (0-01.50) గుండం కృష్ణా రెడ్డి, తండ్రి: రంగా 0 (0-01) గుండాలపల్లి గోపాల్ రెడ్డి, తండ్రి: వెంకట్ రెడ్డి (0-03) | 288 /3 | 288 /1 | 288 /3 | 289 /3 | |
| 5 | 289 | పట్టా | ఖుష్కి | 0-09 | బేతం గోవింద రెడ్డి, తండ్రి: వెంకట్ రెడ్డి | బేతం గోవింద రెడ్డి, తండ్రి: వెంకట్ రెడ్డి (0-05) గుండం కృష్ణా రెడ్డి, తండ్రి: రంగా రెడ్డి (0-04) | 289 /3 | 289 /1 | 288 /2 | 290 | |
| 6 | 289 | పట్టా | ఖుష్కి | 0-11 | గుండ్లపల్లి శంకర కుమారి, భర్త: గోపాల్ రెడ్డి | గుండ్లపల్లి శంకర కుమారి, భర్త: గోపాల్ రెడ్డి (0-11) | 306 /3 | 306 /1 | 306 /3 | 306 /1 | |
| 7 | 307 | పట్టా | ఖుష్కి | 0-03.50 | గుండ్లపల్లి నాగమణి 50భర్త: గురువ రెడ్డి | గుండ్లపల్లి నాగమ్మ, భర్త: గురువ రెడ్డి (0-03.50) | 307 /3 | 307 /1 | 308 /1 | 307 /1 | |
| 8 | 308 | పట్టా | ఖుష్కి | 0-08 | తొగరు సీతా రాములు, తండ్రి: సైదయ్య బేతం నర్సమ్మ, భర్త: వెంకట్ రెడ్డి | గోపి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, తండ్రి: లక్ష్మా రెడ్డి (0-01) తొగరు సీతా రాములు, తండ్రి: సైదయ్య (0-04) బేతం నర్సమ్మ, భర్త: వెంకట్ రెడ్డి (0-03) | 308 /1 | 308 /3 | 308 /1 | 307 /1 | |
| 9 | 325 | పట్టా | ఖుష్కి | 0-01 | ప్రభుత్వ భూమి | ప్రభుత్వ భూమి (డొంక) | 308 /1 | 324 /1 | 325 /1 | 326 /1 | |
| 10 | 326 | ప్రభుత్వ భూమి | ఖుష్కి | 0-00.50 | ప్రభుత్వ భూమి | ప్రభుత్వ భూమి (డొంక) | 308 /1 | 324 /3 | 325 /1 | 326 /1 | |
| 11 | 321 | ప్రభుత్వ భూమి | ఖుష్కి | 0-03 | (ప్రభుత్వ భూమి) | R&B రోడ్డు (ప్రభుత్వ భూమి) | 321 /1 | 321 /2 | 317 | 359 /1 | |
| 12 | 322 | పట్టా | ఖుష్కి | 0-08.50 | కాసర్ల దీప్తి, భర్త: సుజిత్ కుమార్ రెడ్డి | కాసర్ల దీప్తి, భర్త: సుజిత్ కుమార్ రెడ్డి (0-06) ముసుకుల సావిత్రమ్మ, భర్త: పుల్లా రెడ్డి (0-02.50) | 323 | 322 /1 | 322 /3 | 322 /1 | |
| 13 | 323 | పట్టా | ఖుష్కి | 0-08.50 | ఉప్పుల సుశీల, భర్త: ప్రతాప్ రెడ్డి దేవరం వెంకట్ రెడ్డి, తండ్రి: రామయ్య యలక నాగి రెడ్డి, తండ్రి లచ్చయ్య | ఉప్పుల సుశీల, భర్త: ప్రతాప్ రెడ్డి (0-04) దేవరం వెంకట్ రెడ్డి, తండ్రి : నాగిరెడ్డి (0-02.50) యలక నాగి రెడ్డి, తండ్రి: లచ్చి రెడ్డి (0-02) | 324 /1 | 322 | 320 | 328 | |
| 14 | 324 | పట్టా | ఖుష్కి | 0-10 | గుండ్లపల్లి వెంకట నారాయణ రెడ్డి, తండ్రి: బుచ్చి రెడ్డి గూగులోతు రామకోటి, తండ్రి: మన్య | గుండ్లపల్లి వెంకట నారాయణ రెడ్డి, తండ్రి: బుచ్చి రెడ్డి (0-07) గూగులోతు రామకోటి, తండ్రి: మంగ్య (0-03) | 325 /1 | 324 /3 | 324 /1 | 324 /3 | |
| | **మొత్తము** | | | **3-30.50** | | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం) 2013 నెం (2013/30లోని నియమంలోని సెక్షన్ (1)11 ప్రకారం సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్ట పరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండల అధికారి, కోదాడ గారి కార్యాలయంలో ఉంచనైనది . సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు రాజస్వ మండల అధికారి, కోదాడ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారము పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశంలోకి ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ (4) 11 ప్రకారం భూ సేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, సూర్యాపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకము, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూ సేకరణ విషయంలో సంబంధించిన భూ యజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు రాజస్వ మండల అధికారి, కోదాడ గార్లకు లిఖిత పూర్వకముగా తెలియజేయవలసి యున్నది. ఇట్టి ప్రకటన జారీ చేసిన (60)దినముల లోపల ఏమైన అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు రాజస్వ మండల అధికారి, కోదాడగార్లకు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసియున్నది.

సం/ **భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, కోదాడ** | సం/ **అదనపు కలెక్టర్ సూర్యాపేట** | సం/ **జిల్లా కలెక్టర్ సూర్యాపేట**

**DIPR.Ro.No.68/LA-PP/ADVT/PUB/2025-26**



# సమయం లేదు మిత్రమా...

# యుద్ధమే శరణ్యం

## సంధి వద్దంటూ దేశ వ్యాప్తంగా వినిపిస్తున్న వాదనలు

## పిఓకె స్వాధీనమే వివాదాలకు అంతం

**సమయం లేదు.. సంధీ లేదూ..! ఉన్నది ఒక్కటే మార్గం.. యుద్ధం! ఇక ఇంతకుమించి మరో ఆలోచన చేస్తే.. ఇంకెన్ని ప్రాణాలు పోతాయో లెక్కపెట్టుకుంటూ ఉండాల్సిందే! కశ్మీర్ కోసం మొదటి యుద్ధం జరిగి 75 సంవత్సరాలు దాటింది.. మధ్యలో పాకిస్తాన్ ఎన్నోసార్లు నియంత్రణ రేఖ దాటింది. రెండు సార్లు యుద్ధం కూడా జరిగింది.. ఇన్ని జరిగినా.. ఎల్ఓసి గురించి ఆలోచిస్తూ కూర్చోవాల్సిందేనా..? POKని తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిందే..! ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు..?**

**తమ దేశంలోకి వచ్చి దాడి చేసినందుకు గాజాలోకి వెళ్లి మరీ ఉగ్రవాదులను ఏరేస్తోంది ఇజ్రాయెల్. మరి, పాకిస్తాన్ ఆక్రమించుకున్న POKలోకి ఇండియా వెళ్లలేదా..? విరిగిన కశ్మీర్ కోసం 'ఆపరేషన్ విజయ కశ్మీర్' చేపట్టాఇలన్న డిమాండ్ దేశంలో వినిపిస్తోందిల మరిన్ని వివరాలలోకి వెళితే....**

కశ్మీర్ వ్యవహారం ఫైనల్ స్టేజ్కు చేరుకోబోతుందా? పరిస్థితులు చూస్తుంటే.. అలాగే కనిపిస్తోంది. త్వరలోనే పాక్ ఆక్రమిత కశ్మీర్తో సహా కశ్మీర్ అంశంలో పాకిస్తాన్కు భారత్ బుద్ధి చెప్పే తరుణం ఆసన్నమయ్యింది. ఎందుకంటే, ఎంతో కాలంగా భారతీయులు గుండెల్లో రగులుతున్న మంట ఇది. మన భూభాగాన్ని మనం స్వాధీనం చేసుకోలేని పరిస్థితి ఎందుకొచ్చిందో తెలియని ప్రశ్న ఇది. ప్రపంచంలో రెండు యుద్ధాలు సరిగ్గా ఇదే కారణం కోసం జరుగుతున్నాయి.

### పాక్ ఉగ్రవాదానికి అడ్డాగా మారిన పాకిస్తాన్ ఆక్యుపైడ్ కశ్మీర్

హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్లోకి వచ్చి దాడి చేసినందుకు గాజాలోకి వెళ్లి మరీ ఉగ్రవాదులను ఏరేస్తోంది ఇజ్రాయెల్. రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ చేస్తున్న వ్యూహాలను తిప్పికొట్టడానికి రష్యా యుద్ధం చేస్తుంది. ఈ యుద్ధాలకు అగ్ర రాజ్యం అమెరికా సైతం ఏదో ఒక సైడ్ తీసుకోవాల్సి వచ్చింది. చివరికి యుద్ధం ఎవరు మొదలుపెట్టారో వారికే సపోర్ట్ చేస్తోంది కూడా. ఈ రెండు యుద్ధాల్లోనూ స్పష్టంగా కనిపిస్తున్న అంశం.. తమ సార్వభౌమత్వానికి ప్రమాదం వస్తుందనే భావనే.

### కశ్మీర్ను భారత్ చట్టవిరుద్ధంగా ఆక్రమిస్తుందన్న పాక్

ఇక, ఇప్పుడు భారత్ పరిస్థితి కూడా అంతే ఉంది. భారతదేశ సార్వభౌత్వానికి పదే పదే ప్రమాదం ఏర్పడుతోంది. కశ్మీర్ కేంద్రంగా రెచ్చిపోతున్న ఉగ్రవాదం భారతదేశ సామర్థ్యానికి సవాలుగా మారింది. పాక్ ఆక్రమిత కశ్మీర్లో పాక్ ఉగ్రవాదం కొత్త ఊపిరి పోసుకుంటోంది. అందులో భాగమే తాజాగా పహల్గామ్లో టిఆర్ ఎఫ్ ఉగ్రవాదులు చేసిన దాడి. 28 మంది పర్యాటకుల ప్రాణాలు బలిగొన్న అత్యంత పాశవికమైన ఉగ్రవాద చర్య. దీన్ని రూపుమాపడానికి ఉన్న ఒకే ఒక్క మార్గం యుద్ధం. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు నిండినా.. ఇంకా, భారత్ నుండి వేరుపడిన భూభాగాన్ని తెచ్చుకోలేని పరిస్థితుల్లో ఇండియా తత్సారం చేస్తోంది. పాక్ ఉగ్రవాదానికి అడ్డాగా మారిన పాకిస్తాన్ ఆక్యుపైడ్ కశ్మీర్ను స్వాధీనం చేసుకోడానికి మీనమేషాలు లెక్కిస్తోంది. అయితే, ఇప్పుడు చూస్తూ కూర్చేనే టైమ్ ముగిసిపోయింది. లైన్ ఆఫ్ కంట్రోల్ లెక్కలు పక్కన పెట్టి.. పీఓకేని స్వాధీనం చేసుకునే సమయం వచ్చింది.

### కశ్మీర్ విషయంలో భారత్ మంచి చేసిందన్న జైశంకర్

నిజానికి, పిఓకె కేంద్రంగా భారత్ను ఇబ్బందిపెట్టడానికి అంతర్జాతీయ వేదికలను పాకిస్తాన్ ఎక్కువగా ఉపయోగిస్తోంది. కశ్మీర్ అంశాన్ని శాంతి చర్చలతో పరిష్కారించాలని పాక్ ప్రధాని ఇటీవల భారత్కు పిలుపునిచ్చారు. కశ్మీర్ అంశంలో ఇప్పుడు భారత్ ఆలోచన ఏంటీ అనేది తెలుసుకోవాలని అనుకున్నారో ఏమో గానీ.. పాక్ ప్రధాని వ్యాఖ్యల తర్వాత.. భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ లండన్లో ఓ కార్యక్రమానికి అటెండ్ అవ్వగా.. అక్కడ ఒక పాకిస్తాన్ జర్నలిస్టు%% మంత్రి జైశంకర్ని ఉద్దేశించి ప్రశ్న అడిగారు.

### పీఓకేని భారత్కు తిరిగిస్తే కాశ్మీర్ సమస్య తీరినట్లేనని వెల్లడి

అయితే, ఈ ప్రశ్నలో పాక్ జర్నలిస్ట్ విచిత్రమైన వాదన చేశారు. కశ్మీర్ను భారత్ చట్టవిరుద్ధంగా ఆక్రమిస్తుందని అన్నారు. అందుకే, కశ్మీరీలు భారత్కు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక, "కశ్మీర్పై శాంతి ఒప్పందం కోసం అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సహాయం తీసుకుంటారా..? ప్రధాని మోడీ.. ట్రంప్కు మంచి స్నేహితుడే కాబట్టి, ఆ దిశాగా ఏదైనా ప్రయత్నాలు జరగొచ్చా..?" అంటూ పాకిస్తాన్ టోన్లో సదరు జర్నలిస్ట్ ఆసక్తికర ప్రశ్నను లేవనెత్తారు. అయితే, జర్నలిస్ట్ ఉద్దేశం అర్థమైన మంత్రి జైశంకర్ అంతే స్పష్టంగా ఆన్సర్ ఇచ్చారు.

### మొదటి అడుగు ఆర్టికల్ 370ని తొలగించడం

లండన్కు చెందిన థింక్ ట్యాంక్ 'చాథమ్ హౌస్'లో జరిగిన ఈ కార్యక్రమంలో.. కశ్మీర్ సమస్యకు పరిష్కారం ఏంటనే అంశంలో మంత్రి జైశంకర్ 'టిట్ ఫర్ ట్యాట్'లా సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం ఇప్పటి వరకూ కాశ్మీర్ విషయంలో చాలా మంచి పనులే చేసిందని అన్నారు. అలాగే, కశ్మీర్లో ఇప్పటికే చాలా సమస్యలు పరిష్కరించామని తెలిపారు. అందులో మొదటి అడుగు ఆర్టికల్ 370ని తొలగించడమనీ.. కాశ్మీర్లో వృద్ధి, ఆర్థిక కార్యకలాపాలు, సామాజిక న్యాయాన్ని పునరుద్ధరించడం రెండవ అడుగనీ.. భారీగా పెరిగిన ఓటింగ్తో ఇటీవల ఎన్నికలు నిర్వహించడం మూడవ అడుగని అన్నారు. ఇక, చట్టవిరుద్ధంగా పాకిస్తాన్ ఆక్రమించిన 'కాశ్మీర్లోని దొంగిలించిన భాగాన్ని' భారతదేశానికి తిరిగి ఇచ్చిన తర్వాత కాశ్మీర్ సమస్య "పరిష్కరించబడినట్లే" అని జైశంకర్ స్పష్టం చేశారు. " దీని కోసమే అంతా ఎదురుచూస్తున్నారనీ.. పీఓకే భారత్ ఆధీనంలోకి వచ్చేస్తే.. కశ్మీర్ సమస్య పరిష్కరం అయినట్లేనని.." అన్నారు.

### "పాకిస్తాన్ ఆక్యుపైడ్ కశ్మీర్ భారతదేశంలో భాగం..

అయితే, పీఓకే భారత్ ఆధీనంలోకి ఎప్పుడొస్తుందనేదే ఇప్పుడు బిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ గురించి గతంలో భారత్ కూడా పలుమార్లు స్పందించింది. ప్రధాని మోడీతో సహా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పలువురు బడా నేతలు.. " భారతదేశంలో భాగమనీ.. భారత్ దానిని తీసుకొని తీరుతుందని" అన్నారు. జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకోవడం మాత్రమే కశ్మీర్ అంశంలో పరిష్కరించాల్సిన ఏకైక సమస్య అని భారత్ పలు సందర్భాల్లో చెప్పింది.

### జమ్మూ కశ్మీర్, లడఖ్ మొత్తం భూభాగం భారత్లో అంతర్భాగం

జమ్మూ కాశ్మీర్లోని దాదాపు 78 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకుందన్న మాటను పదే పదే చెబుతోంది. 1994 పార్లమెంటు తీర్మానం కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో భారత్ వైఖరి స్పష్టంగా తెలియజేశారు. "జమ్మూ కశ్మీర్, లడఖ్కు సంబంధించినంత వరకూ మొత్తం భూభాగం భారతదేశంలో అంతర్భాగంగా ఉండేవి, ఉన్నాయి, ఉంటాయి అని" పేర్కొన్నారు. అలాగే "పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న అన్ని ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని" ఈ తీర్మానం పిలుపునిచ్చింది.



### 1999 మే-జూలై మధ్య కార్గిల్ యుద్ధం

1994 తీర్మానం తర్వాత కూడా పాకిస్తాన్ లైన్ ఆఫ్ కంట్రోల్ను అతిక్రమించింది. ఇది, 1999లో కార్గిల్ యుద్ధానికి దారి తీసింది. కార్గిల్ యుద్ధం 1999 మే-జూలై మధ్య జమ్మూ కశ్మీర్లోని కార్గిల్ జిల్లాలో, నియంత్రణ రేఖ వెంబడి భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన సైనిక సంఘర్షణ. 1998లో భారత్, పాకిస్తాన్ అణు పరీక్షల తర్వాత.. 1999 ఫిబ్రవరిలో ఇరు దేశాల ప్రధానులైన వాజ్పేయి, షరీఫ్లు శాంతి ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే, ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ, పాకిస్తాన్ సైన్యం, ముజాహిదీన్ ఉగ్రవాద సమూహాలు 1998-99 శీతాకాలంలో కార్గిల్ నేషనల్ హైవే -1 వెంబడి ఉన్న భారత భూభాగంలోకి చొరబడ్డాయి.

### టైగర్ హిల్, తోలోలింగ్, పాయింట్ 4875 ఆక్రమణ

ఇందులో భాగంగా.. శ్రీనగర్-లేహ్ రహదారిని నియంత్రించడం, భారత సైనిక సరఫరా మార్గాలను నాశనం చేయడం, కశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయంగా లేవనెత్తడమే లక్ష్యంగా పాక్ కుట్రలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో.. 1999 మే నెలలో.. అంటే, ఇప్పటికి సరిగ్గా.. పాతికేళ్ల క్రితం.. స్థానిక గొర్రెల కాపరులు భారత సైన్యానికి చొరబాటు గురించి సమాచారం ఇచ్చారు. పాక్ సైనికులు, ఉగ్రవాదులు ఎత్తైన కొండల్లో స్థావరాలు ఏర్పాటు చేసినట్లు భారత సైన్యం గస్తీ సమయంలో గుర్తించింది. సుమారు 5 వేల మంది పాక్ సైనికులు, ఉగ్రవాదులు 200 చ.కి.మీ. భారత భూభాగంలోకి చొచ్చుకొని, టైగర్ హిల్, తోలోలింగ్, పాయింట్ 4875 వంటి కీలక స్థానాలను ఆక్రమించారు.

### 30 వేల మంది భారత సైనికులతో యుద్ధం ఆరంభం

ఇక, పాక్ చొరబాటుకు స్పందనగా భారత్ 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించింది. 30 వేల మంది భారత సైనికులతో చొరబాటుదారులను తరిమికొట్టేందుకు భారీ ఆపరేషన్ చేపట్టింది. శీతాకాలంలో పాక్ సైనికులు బాగా బలపడ్డారు. భారత సైన్యానికి ఆకస్మిక దాడి, సరఫరా సమస్యలు ఎదురయ్యాయి. అయినప్పటికీ.. భారత వైమానిక దళం "ఆపరేషన్ సఫెద్ సాగర్"లో భాగంగా మిగ్-27, మిరాజ్ 2000 యుద్ధ విమానాలతో బాంబు దాడులు చేసింది. అయితే, అప్పుడు భారత్ చేసిన తప్పు.. %ాశీజ% దాటకుండా దాడులు నిర్వహించడమే. అదే టైమ్లో మొత్తం పిఓకె ని స్వాధీనం చేసుకోవాల్సింది. కానీ అలా జరగలేదు. 1999 జూన్లో భారత సైన్యం తోలోలింగ్ వద్ద తొలి విజయం సాధించింది.



### జులైలో టైగర్ హిల్ వద్ద జరిగిన భీకర యుద్ధం

ఇక, జులైలో.. టైగర్ హిల్ వద్ద జరిగిన భీకర యుద్ధం తర్వాత కార్గిల్ స్వాధీనం అయ్యింది. అయితే, అప్పుడు, పాశ్చాత్య దేశాలైన అమెరికా, బ్రిటన్, ఇతర దేశాలు పాకిస్తాన్ను చొరబాటుదారులను వెనక్కి పంపాలని ఒత్తిడి చేశాయి. పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్, అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్తో భేటీ తర్వాత, దళాలను ఉపసంహరించుకోవాలని ప్రకటించారు. ఈ క్రమంలో.. భారత సైన్యం చివరి చొరబాటుదారులను తరిమికొట్టి, అన్ని స్థానాలను తిరిగి స్వాధీనం చేసుకుంది. ఈ రోజును భారత్లో "కార్గిల్ విజయ్ దివస్"గా జరుపుకుంటారు.

### భారత సైన్యం ధైర్యానికి, త్యాగానికి ప్రసంశలు

కశ్మీర్ వివాదంలో కార్గిల్ యుద్ధం ఒక ముఖ్య ఘట్టంగా నిలవగా.. అది భారత్-పాక్ సంబంధాలను మరింత దిగజార్చింది. కార్గిల్ యుద్ధం తర్వాత భారత్ సరిహద్దు రక్షణ, గస్తీ, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను బలోపేతం చేసింది. భారత సైన్యం ధైర్యానికి, త్యాగానికి దేశవ్యాప్తంగా ప్రసంశలు అందాయి. ఈ యుద్ధం ఆధునిక యుద్ధ చరిత్రలో ఎత్తైన ప్రాంతంలో జరిగిన అరుదైన సంఘర్షణలలో ఒకటిగా నిలిచింది. అయితే, ఇప్పుడు కూడా ఆ సమయం వచ్చింది. కార్గిల్ యుద్ధం తర్వాత పాక్ తన కుట్రల రూపం మార్చింది. %ాశీజ% దగ్గర ప్రత్యక్ష చర్యలకు దిగకుండా.. కశ్మీర్లో ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతోంది.

### పహల్గామ్ దాడి చేసిన టిఆర్ఎఫ్ వంటి కొత్త సంస్థల సృష్టి

లష్కర్-ఎ-తొయిబా వంటి ఉగ్రవాద సంస్థలతో చేయి కలిపి.. తాజాగా పహల్గామ్లో దాడికి దిగిన %ు=ఖీ% వంటి కొత్త సంస్థలను సృష్టిస్తూ.. భారత్ను అస్థిర పరచడానికి ప్లాన్లు గీస్తుంది. ఇప్పుడు, వీటిన్నింటినీ అడ్డుకోవాలంటే కనిపిస్తున్న మార్గం ఒక్కటే.. పాక్ ఆక్రమిత కశ్మీర్ను తిరిగి భారత్ స్వాధీనం చేసుకోవడం. లేకపోతే.. కార్గిల్ యుద్ధం తర్వాత ఉగ్రవాద దాడుల్లో ఇప్పటి వరకూ 25 వేల మంది పౌరులు, భద్రతా సిబ్బందీ ప్రాణాలు కోల్పోయారు. ఇది ఇలాగే కొనసాగితే ఇంకెన్ని వేలమంది ఉగ్రదాడులు బలికావాల్సి వస్తుందో..?

### పాకిస్తాన్కు బుద్ధి చెప్పడానికి క్లైమాక్స్ వచ్చేసినట్లే

%ూాఖ%లో ఊపిరి పోసుకుంటున్న పాక్ ఉగ్రవాదులే లక్ష్యంగా చర్యలు తీసుకున్నప్పుడే.. కశ్మీర్లో శాంతి నెలకొంటుందని చాలామంది భావిస్తున్నారు. కశ్మీర్ అంశంలో ఇటీవల పలువురు నేతలు చేసిన వ్యాఖ్యలు, గతంలో జరిగిన యుద్ధాలు%% సర్జికల్ స్ట్రైక్స్ అనుభవాలను గుర్తుచేసుకుంటూ.. ఉగ్రవాద వ్యతిరేక దాడులు పూర్తి స్థాయిలో ఉండాలని అంటున్నారు. ప్రస్తుత పరిణామాలను చూస్తుంటే ఈ పరిస్థితి రావడానికి ఎంతో సమయం లేదని అనిపిస్తోంది. కశ్మీర్ చరిత్రను తవ్వి చూస్తుంటే.. పాకిస్తాన్కు బుద్ధి చెప్పడానికి క్లైమాక్స్ వచ్చేసినట్లే కనిపిస్తోంది.

### అగస్టు 2019లో కశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భారతదేశంలో భాగమని.. %ూాఖ% భారతదేశానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోడానికి ప్రతి భారతీయ రాజకీయ పార్టీ కట్టుబడి ఉంది. %ూాఖ% గురించి భారత పార్లమెంటు తీర్మానమే దీనికి నిదర్శనం. ఇక, ఆగస్టు 2019లో కశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు.. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య గురించి యావత్ భారతదేశం చర్చించింది. %ూాఖ% భారతదేశంలో భాగమనే విషయాన్ని ప్రజలు "మరచిపోయేలా" చేయడానికి చాలా ప్రయత్నాలు జరిగినప్పటికీ.. దాన్ని భారత్ ఎప్పుడూ గుర్తుచేసుకుంటూనే ఉంది.

### POKని ఖాళీ చేయమని పాక్కి చెప్పకపోవడం వల్లే ఈ పరిస్థితి

POK తిరిగి స్వాధీనం చేసుకునే ముందు భారత ప్రజలకు దాన్ని మళ్లీ మళ్లీ గుర్తుచేస్తూనే ఉంటామని భారతదేశ నేతలు చెప్పారు. అయితే, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో%% అంటే, కశ్మీర్ గురించి 1947-48లో భారత్-పాక్ మొదటి యుద్ధం సమయంలోనే.. POKని ఖాళీ చేయమని పాకిస్తాన్కు చెప్పలేకపోవడమే పరిస్థితిని ఇక్కడి వరకూ తెచ్చిందన్నది స్పష్టం. అయితే, ఈ పొరపాటును ఇప్పుడు సరిదిద్దు కోవాల్సిన సమయం వచ్చిందన్నది దేశమంతా చెబుతున్న మాట.

### 1947 భారత విభజన తర్వాత కశ్మీర్ రాజు అయోమయం

స్వతంత్ర భారతదేశం నుండి విడిపోయి, స్వతంత్ర దేశంగా ఏర్పడిందే పాకిస్తాన్. 1947 భారత విభజన తర్వాత, కశ్మీర్ లాంటి మిగిలిన రాజ్యాలకు భారత్లో ఉండాలా పాకిస్తాన్లో చేరాలే అనే ఎంపిక ఎదు-రయ్యింది. అయితే, జమ్మూ కశ్మీర్ రాజ్యం.. నాడు, హిందూ రాజైన మహారాజా హరి సింగ్ నేతృత్వంలో%% ముస్లిం బహుళ జనాభాతో ఉంది. హరి సింగ్ మొదట స్వాతంత్ర్యం కోరుకున్నారు. కానీ, చివరికి రెండు దేశాలతో స్టాండ్స్టిల్ ఒప్పందం కుదుర్చుకున్నారు.

### ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ అక్సెషన్పై కశ్మీర్ రాజు సంతకం

అయితే, 1947 అక్టోబర్లో పాకిస్తాన్ మద్దతు గల లష్కర్ అనే పష్తూన్ గిరిజన దళాలు.. కశ్మీర్లోకి చొరబడ్డాయి. శ్రీనగర్ వైపు ముందుకు సాగాయి. ఇది పాకిస్తాన్ "ఆపరేషన్ గుల్మార్గ్"లో భాగంగా ఉంది. గిరిజన దాడులతో ఒత్తిడికి గురై, మహారాజా హరి సింగ్ అక్టోబర్ 26, 1947న భారత్లో చేరడానికి ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ అక్సెషన్పై సంతకం చేశారు. భారత సైన్యం శ్రీనగర్లో దిగిన తర్వాత.. మారువేషంలో మొదట గిరిజన దళాలుగా, తర్వాత బహిరంగంగానే పాకిస్తాన్ సైన్యం యుద్ధం ప్రారంభించింది.

### శ్రీనగర్, బారాముల్లా, ఉరిలను భారత సైన్యం స్వాధీనం

అయితే, ఈ యుద్ధంలో.. భారత సైన్యం శ్రీనగర్, బారాముల్లా, ఉరి ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకుంది. కానీ పాక్-మద్దతు దళాలు పశ్చిమ కశ్మీర్లో బలం చూపించాయి. 1948 మధ్యలో యుద్ధం తీవ్రతరం అయింది. ముజఫరాబాద్, మీర్పూర్, గిల్గిట్-బాల్టిస్తాన్ ప్రాంతాలను పాకిస్తాన్ నియంత్రించింది. లడఖ్, కార్గిల్, జోజిలా పాస్ను భారత్ సురక్షితంగా కాపాడింది. అయితే, శీతాకాలం కారణంగా కొన్ని ప్రాంతాల్లో భారత్ పురోగతి నిలిచిపోయింది. చివరిగా.. జనవరి 1, 1949న ఐక్యరాజ్య సమితి మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రకటించారు.

### మొత్తం కశ్మీర్లో మూడులో ఒక వంతు భాగం పాక్ ఆక్రమణ

ఇక్కడ, నియంత్రణ రేఖ-%ాశీజ% ఏర్పడి, కశ్మీర్ విభజనకు కారణం అయ్యింది. ఇక, జమ్మూ, కశ్మీర్ లోయ, లడఖ్లతో సుమారు మూడులో రెండొంతుల భూభాగం భారత నియంత్రణలోకి రాగా.. పాకిస్తాన్ నియంత్రణలోకి పాక్ పిలుస్తున్న 'ఆజాద్ కశ్మీర్', గిల్గిట్-బాల్టిస్తాన్లు చేరాయి. అంటే, మొత్తం కశ్మీర్లో మూడులో ఒక వంతు భాగం పాకిస్తాన్ ఆక్రమించుకుంది. ఇక, 1948లో ఐరాస ఓటు ద్వారా రూపొందించిన రెజ్యూషన్లో.. డీ-మిలిటరైజేషన్, ప్లెబిసైట్ను సూచించింది. అయితే, కశ్మీర్ భూభాగంలో ఇది ఎప్పుడూ అమలు కాలేదు. ఎందుకంటే, రెండు దేశాలు ఈ షరతులపై ఏకీభవించలేదు.

### కశ్మీర్ వ్యవహారంలో భారత్-పాక్ యుద్ధం మరోసారి అనివార్యం

అయితే, ఇప్పుడు భారతదేశం ముందున్న కశ్మీర్ సవాలులో పీఓకేను తిరిగి స్వాధీనం చేసుకోవడం మొదటి దశ కాగా ప్రస్తుతం చైనా నియంత్రణలో ఉన్న లడఖ్ భూభాగాన్ని కూడా తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే, కశ్మీర్ వ్యవహారంలో భారత్-పాక్ యుద్ధం మరోసారి అనివార్యమవుతుందని మోడీ ప్రభుత్వానికి ముందుగానే తెలుసు. అందుకే, జమ్మూ కశ్మీర్ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించి.. పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశం పాక్తో డీల్ చేస్తే.. లడఖ్ కేంద్రపాలిత ప్రాంత అంశం చైనాతో తర్వాత డీల్ చేయొచ్చున్నట్లు వ్యూహం పన్నారు. అయితే, ఇప్పుడు అత్యంత ఆవశ్యకంగా తీసుకోవాల్సిన నిర్ణయం %ూాఖ%ను ఎప్పుడు స్వాధీనం చేసుకుంటారనేదానిపై ఆధారపడి ఉంది.

### పుల్వామా దాడికి ప్రతిస్పందనగా బాలాకోట్ ఎయిర్స్ట్రైక్

2016 జరిగిన ఉరి దాడులుకు.. 2019లో జరిగిన పుల్వామా దాడులకు కూడా %ూాఖ% కేంద్రంగా మారింది. రెండు దాడులూ జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాద సంస్థ చేసిందే. అయితే, ఇక్కడ ఉగ్రవాదులు వాడిన ఆయుధాలపై పాకిస్తాన్ గుర్తులు ఉండటమే ఈ కుట్రల వెనుక పాక్ హస్తం ఉందనడానికి నిదర్శనంగా నిలిచింది. అయితే, ఉరి దాడులకు ప్రతిస్పందనగా భారత్.. %ూశీఖ%లోని ఉగ్రవాద లాంచ్ప్యాడ్లపై సర్జికల్ స్ట్రైక్లు నిర్వహించింది. అలాగే, పుల్వామా దాడికి ప్రతిస్పందనగా బాలాకోట్ ఎయిర్స్ట్రైక్ నిర్వహించింది. ఇలా, ఏదో ఒక పెద్ద సంఘటనా.. భారీ ప్రాణనష్టాల తర్వాత తక్షణ ప్రతిస్పందనలు తప్ప.. పూర్తి స్థాయిలో సమస్యను పరిష్కరించకపోవడమే ఇప్పుడు పహల్గామ్ లాంటి దాడులకు మళ్లీ మళ్లీ కారణం అవుతూనే ఉంది.

### కొత్త మార్గాల్లో కశ్మీర్లోకి చొరబడుతున్న ఉగ్రవాదం

ఇటీవల కాలంలో.. జమ్మూ కశ్మీర్లో పెరుగుతున్న ఉగ్రవాదులు ఉనికిపై భారత్ ఆర్మీ, కశ్మీర్ పోలీసులతో కలిసి సంయుక్త ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయి. అయితే, భద్రతా బలగాలు ఎంతగా కష్టపడుతున్నా%% ఉగ్రవాదులు తమ ప్లాన్లు మారుస్తూ.. కొత్త మార్గాల్లో కశ్మీర్లోకి చొరబడటం నేర్చుకున్నారు. తాజా పహల్గామ్ దాడిలో కూడా స్థానిక ప్రజల వేషంలో ఉండి పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఇందులో హిందువులనే టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. నిజానికి, జమ్మూ కశ్మీర్లో మతపరమైన విధ్వంసాలను ప్రేరేపించడానికి పాకిస్థాన్ ప్రయత్నిస్తోందని, అందుకే ఉగ్రవాదులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నది ఎప్పటి నుండో చర్చల్లో ఉంది.

### పిఓకె ని స్వాధీనం చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు

ఈ ప్రాంతంలో పూర్తిగా సాధారణ పరిస్థితులు నెలకొనకుండా పాకిస్తాన్ తరచుగా ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోంది. కశ్మీర్లో స్థానిక ఉగ్రవాద రిక్రూట్మెంట్లు తగ్గడం వల్ల, %ూాఖ% నుండి ఉగ్రవాదులను తయారుచేస్తోంది. అందుకే, పాక్ను నియంత్రించాలంటే.. %ూాఖ%ని స్వాధీనం చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు. గతంలో సర్జికల్ స్ట్రైక్స్ మాదిరి చర్యలు తీసుకొని%% ఉద్రిక్తతలు యుద్ధంగా మారకుండా చూస్తామంటే సరిపోదు. మరోసారి పాకిస్తాన్కు ఇలాంటి అవకాశం ఇవ్వకుండా.. అంతర్జాతీయ ఒత్తిడికి తలొగ్గకుండా.. భారతదేశ సార్వభౌమత్వానికి ప్రమాదం ఏర్పడితే%% భారత్ ఎలా స్పందిస్తుందో ప్రత్యక్షంగా చూపించాలి. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఇకపై భారత్ భూభాగంలో శాశ్వత రాష్ట్రంగా నిలవాలి.

**బి.వి.రమణ**
**94407 40015**





## అరవీర భయంకర హిట్టర్లు

# టార్గెట్ 2027 వరల్డ్ కప్!



గత వన్డే ప్రపంచకప్ కు అర్హత కోల్పోయిన వెస్టిండీస్ 2027 వరల్డ్ కప్ కోసం సిద్ధమవుతుంది. వెస్టిండీస్ త్వరలో యూరప్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో భాగంగా ఐర్లాండ్ , ఇంగ్లాండ్తో మూడు మ్యాచ్ల వన్డే సిరీస్ ఆడనుంది. ఇందుకోసం తాజాగా 15 మంది సభ్యులతో కూడిన వెస్టిండీస్ జట్టును ప్రకటించారు. వికెట్ కీపర్ కమ్ బ్యాట్స్మన్ షాయ్ హోప్ జట్టు కెప్టెన్గా వ్యవహరిస్తాడు. ఈ సిరీస్ గెలవడం వెస్టిండీస్ కు చాలా అవసరం. 2027 ఐసిసి వన్డే ప్రపంచ కప్ కోసం తమ సన్నాహాల్లో భాగంగానే ఈ సిరీస్ జరగనుంది. ఈ నేపథ్యంలో భారీ హిట్టర్లను బరిలోకి దింపుతోంది.

బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్, కేసీ కార్టీ వంటి అనుభవజ్ఞులైన బ్యాట్స్మెన్లను జట్టులో చేర్చగా, 19 ఏళ్ల జ్యువెల్ ఆండ్రూ తొలిసారి వన్డే జట్టులో చోటు సంపాదించాడు. ఇక రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న షిమ్రాన్ హెట్మెయర్ను ఈ సిరీస్కు ఎంపిక చేయలేదు. గత ఏడాది చివర్లో బంగ్లాదేశ్పై మూడు సున్నాతో సిరీస్ను గెలుచుకున్న జట్టులో భాగమైన ఆటగాళ్లకే తాజా జట్టులో చోటు దక్కింది. బంగ్లాదేశ్ సిరీస్ తర్వాత స్వదేశంలో ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్ లోనూ విండీస్ దే విజయం. ఈ విజయాల్లో కీలక పాత్ర పోషించిన ఆటగాళ్లతోనే వెస్టిండీస్ ను బలమైన జట్టుగా మార్చాలనుకుంటున్నాడు ప్రధాన కోచ్ డారెన్ సామీ. వెస్టిండీస్ మునుముందు కఠిన సవాళ్ళను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా, భారత్ లాంటి బలమైన జట్లను ఎదుర్కోవాలంటే వెస్టిండీస్ మరింత చమటోడ్చాల్సిందే. కాగా తాజాగా ప్రకటించిన విండీస్ జట్టులో షాయ్ హోప్ , జ్యువెల్ ఆండ్రూ, కేసీ కార్టీ, రోస్టన్ చేజ్, మాథ్యూ ఫోర్డ్, జస్టిన్ గ్రీవ్స్, అమీర్ జాంగూ, అల్జారి జోసెఫ్, షామర్ జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్, గుడాకేష్ మోటీ, షెర్ఫేన్ రూథర్ఫోర్డ్, జేడెన్ సీల్స్, రొమారియో షెపర్డ్ ఉన్నారు.

## చరిత్ర సృష్టించిన సూర్య భాయ్



ముంబై ఇండియన్స్ స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్లో ముంబై ఇండియన్స్ తరఫున అత్యధిక సీజన్లు 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఆటగాడిగా అవతరించాడు. ఈ ఐపీఎల్ సీజన్లో కలుపుకుని సూర్య ఇప్పటివరకు మూడు సార్లు (2025 (510ి), 2023 (605), 2018 (512)) ఓ సీజన్లో 500 ప్లస్ పరుగులు చేశాడు. సూర్య తర్వాత ముంబై ఇండియన్స్ తరఫున అత్యధిక సీజన్లు 500 ప్లస్ పరుగులు చేసిన ఘనత సచిన్ టెండూల్కర్ (2010, 2011), క్వింటన్ డికాక్కు (2019, 2020) దక్కుతుంది. వీరిద్దరు తలో రెండు సార్లు ఈ ఘనత సాధించారు.

మే 6 గుజరాత్తో జరుగుతున్న మ్యాచ్లో సూర్య ఈ సీజన్లో 500 పరుగుల మార్కును తాకాడు. ఈ మ్యాచ్లో సూర్య సీజన్ లీడింగ్ రన్ స్కోరర్గానూ అవతరించాడు. ఈ మ్యాచ్లో 24 బంతుల్లో 5 ఫోర్ల సాయంతో 35 పరుగులు చేసిన సూర్య సాయి కిషోర్ బౌలింగ్లో షారుక్ ఖాన్కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఈ సీజన్లో సూర్య 12 మ్యాచ్లో 510 పరుగులు చేసి లీడింగ్ రన్ స్కోరర్గా కొనసాగుతున్నాడు. ఆరెంజ్ క్యాప్ సాధించే క్రమంలో సూర్య విరాట్ను (505) అధిగమించాడు.

**ఈ సీజన్లో సూర్య చేసిన స్కోర్లు..** 29(26), 48(28), 27ి(9), 67(43), 28(26), 40(28), 26(15), 68ి(30), 40ి(19), 54(28), 48ి(23) %ఢ 35(24)

**ఈ సీజన్లో టాప్-6 లీడింగ్ రన్ స్కోరర్లు..** సూర్యకుమార్ యాదవ్-510/ విరాట్ కోహ్లి- 505/ సాయి సుదర్శన్- 504/ యశస్వి జైస్వాల్- 473/ జోస్ బట్లర్- 470/ శుభ్మన్ గిల్- 465

# భారత క్రికెట్లో నయా సంచలనం ప్రతీక



ప్రతీక రావల్.. ప్రస్తుతం భారత మహిళల క్రికెట్లో మార్మోగుతున్న పేరు. అంతర్జాతీయ క్రికెట్లోకి ఈ అమ్మాయి అడుగుపెట్టి ఈ నాలుగు నెలలే అవుతోంది. కానీ, నిలకడగా రాణిస్తూ జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోంది. మిథాలీ రాజ్, హర్మన్ ప్రీత్, స్మృతి మంధాన, షెఫాలి వర్మల బాటలో మరో స్టార్ బ్యాటర్ తయారవుతోందనే అంచనాలు ఈ అమ్మాయిపై కలుగుతున్నాయి.

ఢిల్లీకి చెందిన 24 ఏళ్ల ప్రతీక రావల్ (%ఞతీఖఅఎఖ ఞఖఖశ్రీ%).. గతేడాది డిసెంబరు 22న అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టింది. దేశవాళీల్లో సత్తా చాటి భారత మహిళల వన్డే జట్టులో చోటు సంపాదించిన ప్రతీక.. వెస్టిండీస్తో తన తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడింది. ఓపెనింగ్ బ్యాటర్ అయిన ప్రతీక.. తొలి మ్యాచ్లోనే ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేస్తూ 69 బంతుల్లో 40 పరుగులు సాధించి బలమైన పునాది వేసింది. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. 76, 18, 89, 67, 154, 50 నాటౌట్.. తర్వాతి ఆరు వన్డే ఇన్నింగ్స్లో ప్రతీక స్కోర్లు ఇవి. ఏడు మ్యాచ్లో 82.33 సగటుతో ఆమె 494 పరుగులు సాధించింది. అందులో ఒక శతకం, నాలుగు అర్ధశతకాలు ఉన్నాయి.

వన్డే కెరీర్ తొలి పది మ్యాచ్లోపు ఇంత గొప్ప గణాంకాలు నమోదు చేసిన భారత బ్యాటర్ మరొకరు లేరు. స్మృతి మంధానతో కలసి జట్టుకు అద్భుత ఆరంభాలందిస్తూ తక్కువ సమయంలోనే వన్డే జట్టులో కీలక బ్యాటర్గా ఎదిగింది. గత మ్యాచ్లో ఐర్లాండ్పై భారీ శతకం బాదిన ఆమె.. తాజాగా శ్రీలంకలో ఆరంభమైన ముక్కోణపు వన్డే సిరీస్లో ఆతిథ్య జట్టుపై అజేయ అర్ధశతకంతో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఏడు వన్డేల్లో ప్రతీకకిది మూడో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు కావడం విశేషం. కుడిచేతి వాటం బ్యాటర్ అయిన ఆమెకు మంచి టెక్నిక్ ఉంది. అవసరమైతే దూకుడుగానూ ఆడగలదు. చక్కటి టైమింగ్తో షాట్లు కొడుతుంది. ఓపిగ్గా క్రీజులో నిలిచి సుదీర్ఘ ఇన్నింగ్స్లు ఆడగల నైపుణ్యంతో విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. ప్రతీక ఉపయుక్తమైన ఆఫ్ స్పిన్నర్ కూడా. వెస్టిండీస్పై ఓ మ్యాచ్లో 2 వికెట్లు తీసింది. చక్కటి ఫీల్డింగ్తోనూ ఆకట్టుకుంటోంది. ఇదే నిలకడను కొనసాగిస్తే మేటి ఆల్రౌండర్గా పేరు తెచ్చుకునే అవకాశముంది. ఇదే దూకుడు కొనసాగిస్తే, త్వరలోనే ఆమెను టీ20 జట్టులోనూ చూడొచ్చు. వచ్చే ఏడాది మహిళల ప్రీమియర్ లీగ్లోకి ప్రతీక రావడం కూడా లాంఛనమే. గత వేలం సమయానికి ఆమె గురించి ఫ్రాంచైజీలకు తెలియదు. అందుకే ఈ సీజన్లో ఆడలేదు. ప్రస్తుతం ఆమె నిలకడను చూస్తున్న ఫ్రాంఛైజీలు వచ్చే ఏడాది తన కోసం పోటీ పడితే ఆశ్చర్యమేమీ లేదు.

**ఆమె స్థానానికి ఎసరు** ప్రతీక నిలకడగా రాణించడం వన్డే జట్టులో ఓ స్టార్ బ్యాటర్ స్థానానికి ఎసరు పెట్టింది. కొన్నేళ్లుగా వన్డే, టీ20 జట్లలో షెఫాలి వర్మనే రెగ్యులర్ ఓపెనర్. కానీ ఈ మధ్య ఆమె నిలకడ తప్పింది. దీంతో వన్డే జట్టు నుంచి తప్పించారు. ఆమె స్థానంలోకే ప్రతీక వచ్చింది. ఈ అవకాశాన్ని రెండు చేతులా ఉపయోగించుకుని చాలా వేగంగా జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోంది. అయితే, కెరీర్ ఆరంభంలో మెరుపులు మెరిపించిన తర్వాత కనుమరుగైన బ్యాటర్లు చాలామందే ఉన్నారు. ప్రతీక అలా అవ్వకుండా జాగ్రత్త పడాలి. తన టెక్నిక్ చూస్తే సుదీర్ఘ కాలం జట్టులో నిలిచే స్థాయి ఉన్నట్లే కనిపిస్తోంది. స్టైలిష్ బ్యాటర్గానూ గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. నిలకడగా రాణిస్తే స్మృతి మంధాన తరహాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించగలదనే అంచనాలున్నాయి.

## టోబియాస్ ఎబ్స్టర్ రైడర్ లైనప్ లోకి

# స్వాగతించిన హీరో మోటో స్పోర్ట్స్

ప్రపంచంలోనే అతిపెద్ద మోటార్ సైకిళ్ళు మరియు స్కూటర్ల తయారీదారు – హీరో మోటోకార్ప్ – మోటార్ స్పోర్ట్స్ జట్టు అయిన హీరో మోటోస్పోర్ట్స్ టీమ్ ర్యాలీ, అత్యంత విజయవంతమైన 2024 సీజన్ తర్వాత, ఆశాజనకమైన యువ ప్రతిభ కలిగిన టోబియాస్ ఎబ్స్టర్ను దాని అంతర్జాతీయ రైడర్ లైనప్లోకి చేర్చింది. ఆస్ట్రియాలోని జిల్లెర్టల్కు చెందిన 27 ఏళ్ల టోబియాస్ ఎబ్స్టర్, ర్యాలీ రేసింగ్లో అత్యంత ఆశాజనకంగా పెరుగుతున్న స్టార్లలో ఒకరిగా విస్తృతంగా గుర్తింపు పొందాడు. మోటోక్రాస్ మరియు ఎండ్యూరోలలో దృఢమైన నేపథ్యాన్ని ఏర్పరచుకున్న తర్వాత, అతను నాలుగు సంవత్సరాల క్రితం తన మొదటి ర్యాలీలో ప్రవేశించాడు – హెల్లాస్ ర్యాలీ రైడ్. 2022లో దుబాయ్లో జరిగిన ప్రతిష్టాత్మక ఎఫ్ఐఎం బజాస్ ప్రపంచ కప్పు గెలుచుకోవడంతో అతని పురోగతి వచ్చింది. అబుదాబి డెజర్ట్ ఛాలెంజ్లో ర్యాలీ 2 విభాగంలో విజయం సాధించడం ద్వారా అతను ఆకట్టుకోవడం కొనసాగించాడు, అనుభవజ్ఞులైన పోటీదారుల కంటే ముందంజలో ఉన్నాడు. శిక్షణ పొందిన మెకానికల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్ అయిన టోబియాస్, తన తీవ్రమైన శిక్షణ మరియు రేసింగ్ నిబద్ధతలకు మద్దతు ఇచ్చే సౌకర్యవంతమైన షెడ్యూల్ను నిర్వహించడానికి ల్యాండ్స్కేపర్, టాక్సీ డ్రైవర్, ప్లంబర్, పిజ్జా డెలివరీ రైడర్ మరియు కార్పెంటర్ వంటి అనేక రకాల ఫ్రీలాన్స్ ఉద్యోగాలను చేపట్టాడు. గత సంవత్సరం తన తొలి డకార్ ర్యాలీలో › టోబియాస్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. అసాధారణమైన ధైర్యం మరియు ఓర్పును ప్రదర్శించి,

అతను ఎటువంటి సహాయం లేకుండానే "ఒరిజినల్ బై మోతుల్" విభాగంలో విజయం సాధించాడు మరియు మొత్తం మీద 20వ స్థానంలో నిలిచాడు, బెస్ట్ రూకీ అనే గౌరవనీయమైన బిరుదును సంపాదించాడు. అతని దృఢ సంకల్పం మరియు ప్రతిభ "రోడ్ టు డకార్" కార్యక్రమం ద్వారా అతనికి డకార్ ప్రవేశాన్ని కూడా పొందాయి, గణనీయమైన ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నప్పటికీ అతను ఆ కలనే కొనసాగించి సాధించాడు. 2025 డకార్లో, మరోసారి ప్రైవేట్గా పోటీ పడ్డాడు – కానీ ఈసారి సహాయంతో – టోబియాస్ బార్ను మరింత పెంచాడు. అతను మొత్తం మీద ఆశ్చర్యకరంగా 9వ స్థానంలో నిలిచాడు, ఈ రంగంలో అగ్రశ్రేణి ప్రైవేట్ వ్యక్తిగా ఎదిగాడు. టోబియాస్ ఈ నెల చివర్లో జరిగే దక్షిణాఫ్రికా సఫారీ ర్యాలీలో హీరో మోటోస్పోర్ట్స్తో తన తొలి రేసులో పాల్గొనబోతున్నాడు. ప్రపంచ ర్యాలీ-రైడ్ ఛాంపియన్షిప్ క్యాలెండర్లో తొలిసారిగా



కనిపించిన ఈ ఈవెంట్, 2025 సీజన్లో మూడవ రౌండ్గా పనిచేస్తుంది. ర్యాలీకి టోబియాస్ తన సహచరులు రాస్ బ్రాంచ్ మరియు నాచో కార్నెజోలతో కలిసి వరుసలో ఉంటాడు.

హీరో మోటోస్పోర్ట్స్ టీమ్ ర్యాలీ టీమ్ మేనేజర్ వోల్ఫ్గ్యాంగ్ ఫిషర్ మాట్లాడుతూ:"టోబియాస్ ఎబ్స్టర్ను హీరో మోటోస్పోర్ట్స్ కుటుంబంలోకి స్వాగతించడానికి మేము చాలా సంతోషిస్తున్నాము! మా స్టార్ రైడర్ రాస్ బ్రాంచ్ నేతృత్వంలోని మా చారిత్రాత్మక ప్రపంచ ఛాంపియన్షిప్ విజయం తర్వాత, మాకు నిజంగా ఉత్తేజకరమైన సమయంలో అతని చేరిక జరిగింది. కేవలం తొమ్మిది సంవత్సరాలలో, హీరో మోటోస్పోర్ట్స్ ర్యాలీ రేసింగ్లో అగ్రశ్రేణి జట్లలో స్థిరపడింది మరియు ర్యాలీ2 ఛాంపియన్షిప్లో ప్రస్తుత నాయకుడు అయిన టోబియాస్ వంటి ప్రపంచ స్థాయి ప్రతిభావంతుడు రాక మా ప్రయాణంలో మరో ప్రధాన మైలురాయిని సూచిస్తుంది." "టోబియాస్ ఇప్పటికే మా రైడర్లలో చాలా మందితో బలమైన బంధాన్ని పంచుకున్నాడు మరియు హీరో మోటోస్పోర్ట్స్ బ్యానర్ కింద ఆ స్నేహం మరోసారి ప్రాణం పోసుకోవడం చూసి మేము సంతోషిస్తున్నాము. తన కెరీర్ను ఇప్పుడు ఉన్న స్థితికి తీసుకురావాలనే అతని అద్భుతమైన సంకల్పం మరియు నిజమైన క్రీడా స్ఫూర్తి మా జట్టు విలువలు మరియు ఆశయాలకు సరిగ్గా సరిపోతాయి. ఈ సీజన్లో మరియు అంతకు మించి మా పనితీరును మరింతగా పెంచడంలో టోబియాస్ ముఖ్యమైన పాత్ర పోషిస్తారని మేము విశ్వసిస్తున్నాము. కొత్త శక్తి, పునరుద్ధరించబడిన సంకల్పం మరియు ఉత్తేజకరమైన కొత్త ప్రతిభతో, రాబోయే అద్భుతమైన సీజన్ కోసం మేము ఎదురుచూస్తున్నాము!" అని అన్నారు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా



టాలీవుడ్ నుంచి వచ్చి అతి పెద్ద సక్సెస్ సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచిన చిత్రం 'జగదేకవీరుడు అతిలోక సుందరి'. అంతేకాదు మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచిన సినిమా ఇది. 1990వ సంవత్సరం మే నెల 9వ తేదీన విడుదలైన ఈ సినిమా అప్పట్లో ఓ సంచలనమే. అయితే ఈ ఏడాది ఈ సినిమా 35వ

## సరికొత్తగా 'జగదేకవీరుడు అతిలోక సుందరి'

వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మే 9న మళ్లీ థియేటర్లలో విడుదలకు సిద్ధం చేశారు. అది కూడా 2డి అండ్ 3డి ఫార్మాట్లలో. ఈ సోషియో-ఫాంటసీ డ్రామాకు విజనరీ దర్శకుడు కే. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించగా.. వైజయంతి మూవీస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ నిర్మించారు. ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ బ్యానర్‌కి ఒక గేమ్‌చేంజర్‌గా ఆయన ఇప్పటికీ భావిస్తుంటారు. ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవికి జోడిగా శ్రీదేవి నటించి ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. అమ్రిష్ పురి, అల్లు రామలింగయ్య, కన్నడ ప్రభాకర్, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, రామిరెడ్డి, బేబీ శాలిని, బేబీ షామ్లీ వంటి ప్రతిభావంతులైన నటీనటులు కీలక పాత్రలు పోషించారు. అయితే ఈ క్లాసిక్ చిత్రాన్ని లేటెస్ట్ ప్రింట్ తో నేటితరం ప్రేక్షకుల ముందు పెట్టాలనే సవాలుతో చిత్ర బృందం ఎంతో కష్టపడింది. మూడు సంవత్సరాల పాటు ఎన్నో చోట్ల, ఎంత వెతికినా కూడా అసలైన నెగటివ్ దొరకలేదు. చివరికి దొరికిన కాపీ కూడా చాలా దెబ్బతిని ఉంది. అయినప్పటికీ, ప్రసాద్ కార్పొరేషన్ సహకారంతో చిత్రబృందం అవిశ్రాంతంగా శ్రమించి ప్రైమ్ ఫోకస్ సాయంతో 3డి రూపానికి తీసుకురావడంలో విజయవంతమయ్యారు. 2018లో 'జగదేకవీరుడు అతిలోక సుందరి' నెగటివ్ రీల్ కోసం వెతుకులాట మొదలుపెట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రతి మూలకు ఫోన్ చేసి, చిన్న థియేటర్లలోనూ ఉపయోగపడే రీల్ ఉందేమో అడిగి తెలుసుకుంది చిత్రబృందం.

## విడుదలకు సిద్ధమవుతున్న 'షష్టి పూర్తి'

రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం ద్వారా పవన్ ప్రభ దర్శకునిగా పరిచయమవుతున్నారు. 'మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్' పతాకం పై రూపేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 30 న విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలు పవన్ ప్రభ , రూపేష్ మాట్లాడుతూ " ఈ సినిమాకి ఎందరో హేమాహేమీలు పని చేశారు.



అభినయంలో ఆరితేరిన రాజేంద్రప్రసాద్, అర్చన ఈ సినిమాకు మెయిన్ అస్సెట్. ఇక ఇళయరాజా స్వరాల వల్ల మా చిత్రానికి ప్రేక్షకుల్లో గొప్ప అటెన్షన్ వచ్చింది. ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలు టాప్ లిస్ట్ లో ఉన్నాయి. మళ్లీ వి%శీ%టేజ్ ఇళయరాజాను వింటున్నామని అందరూ ప్రశంసిస్తున్నారు. 'ఏదో ఏ జన్మలోదో ..' పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి సాహిత్యం అందించడం మా అదృష్టం. రెహమాన్ రచించిన 'ఇరు కనులు కనులు కలిసి మురిసె' పాటను ఎస్పి చరణ్ , విభావరి ఆలపించారు. ఎక్కడ విన్నా ఈ పాటలే వినిపిస్తున్నాయి. ఈ పాటల కారణంగా ప్రేక్షకుల్లోనే కాకుండా, బిజినెస్ సర్కిల్స్ లో కూడా మా సినిమాపై స్పెషల్ అటెన్షన్ వచ్చింది. అలాగే ఇటీవల రిలీజ్ చేసిన టీజర్ కి కూడా సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అవుట్ పుట్ కూడా అద్భుతంగా వచ్చింది. కచ్చితంగా ఈ సమ్మర్ కి మంచి ఫీల్ గుడ్ మూవీ తో వీడ్కోలు చెప్పవచ్చు. మిగిలిన 3 పాటలను, ట్రైలర్ ను త్వరలోనే విడుదల చేస్తాం " అని తెలిపారు.

## తెలుగు సినిమాలపై 100శాతం ట్యాక్స్ విధించిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిన్న ఒక జీవో జారీ చేసినట్లు న్యూస్ లో చూడడం జరిగింది. ఇండియన్ సినిమాలు, అమెరికాయేతర సినిమాలపై 100 శాతం టాక్స్ విధిస్తున్నట్లు ట్రంప్ తీసుకున్న నిర్ణయం చాలా అన్యాయం అని తెలంగాణా ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ అన్నారు. ఫిల్మ్ ఇండస్ట్రీ అనేది ఒక కంపెనీ కాదు. 24 క్రాఫ్ట్ లలో కొన్ని లక్షల మంది కార్మికుల జీవనాధారం ఫిల్మ్ ఇండస్ట్రీ. మన సౌత్ ఇండియన్ సినిమాలు వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి తీస్తున్నారు. ఇక్కడ ఎంత కలెక్షన్స్ వస్తాయో, అమెరికాలో కూడా అదే విధంగా కలెక్షన్స్ వస్తున్నాయి. అలాగే అమెరికాలో మన ఇండియన్స్ కూడా లక్షల మంది ఉన్నారు. కాబట్టి ఇండియన్ సినిమాలకు కూడా అక్కడ కలెక్షన్స్ బాగా వస్తున్నాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే భారీ బడ్జెట్లో సినిమాలు తీస్తున్నారు. సక్సెస్ అయిన సినిమాలు చిన్నా పెద్దా తేడా లేకుండా అమెరికాలో కూడా కలెక్షన్ రాబడుతున్నారు. కానీ ఇప్పుడు 100 శాతం టాక్స్ విధానం అంటే మన సినిమాలను అక్కడ డిస్ట్రిబ్యూట్ చెయ్యడానికి ఎవ్వరూ సాహసించరు. ఇలాంటి పరిస్థితుల్లో ట్రంప్‌కి మా తెలంగాణా ఫిల్మ్ ఛాంబర్ విజ్ఞప్తి. పెంచిన 100 శాతం టాక్స్ విధానాన్ని వెనక్కి తీసుకుని ఇది వరకు లాగా ఉంచాలని కోరుతున్నాము. ఎందుకంటే అమెరికా ప్రెసిడెంట్ అంటే ప్రపంచ దేశాలన్నింటికి పెద్దన్నలా భావిస్తాం. కాబట్టి మీ తమ్ముళ్ళుగా వుండే ఈ దేశాలను, రాష్ట్రాలను అన్నింటిని దృష్టిలో ఉంచుకుని అన్ని దేశాల ఫిల్మ్ ఇండస్ట్రీలకు మంచి జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. ఇంగ్లీష్ మూవీస్ కూడా ఇండియా లో అన్ని రాష్ట్రాల్లో సక్సెస్ ఫుల్‌గా ప్రదర్శించబడుతున్నాయి. కానీ టాక్స్ విధానంలో ఏ మాత్రం వ్యత్యాసం ఉండదు. అది మీరు దృష్టిలో ఉంచుకుని టాక్స్ విధానాన్ని మునుపటిలా యధావిధంగా ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.



## ఎన్టీఆర్ బర్త్‌డే సర్‌ప్రైజ్

సంవత్సరం మొత్తంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎంతగానో వెయిట్ చేసే నెల ఏదంటే మే నెలే. దానికి కారణం లేకపోలేదు. మే నెలలో సీనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజుతో పాటూ జూనియర్ పుట్టినరోజు కూడా ఉంది. మే నెల వస్తే తమ అభిమాన హీరోని రెండు సార్లు చూడొచ్చని ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆశ. ఎన్టీఆర్ బర్త్ డే రోజున హైదరాబాద్‌లోనే ఉంటే తన ఇంటిపైకి వచ్చి ఫ్యాన్స్ కు కనిపిస్తాడు. తన తాత ఎన్టీఆర్ పుట్టినరోజు నాడు ఎన్టీఆర్ ఘాట్ కు వెళ్తాడు. అలా రెండుసార్లు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు దర్శనమిస్తాడు. ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా తన ఫ్యాన్స్‌కు ఆయన పని చేస్తున్న సినిమాల నుంచి ఏదొక కంటెంట్ ను రిలీజ్ చేసి ట్రీట్ ఇస్తూ ఉంటాడు. ఈసారి కూడా ఎన్టీఆర్ తన ఫ్యాన్స్ కోసం బర్త్ డే సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ చేతిలో రెండు సినిమాలున్నాయి. అవి వార్2 తో పాటూ ప్రశాంత్ నీల్ తో చేస్తున్న సినిమా. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేస్తున్న వార్2 షూటింగ్ ఆల్మోస్ట్ ఫినిష్ అయింది. ప్రశాంత్ నీల్ సినిమా రీసెంట్ గానే మొదలైంది. ఈ రెండు సినిమాల నుంచి ఎన్టీఆర్ బర్త్ డేకు విషెస్ తెలియచేస్తూ ఫ్యాన్స్ కు ట్రీట్ ఇవ్వడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్-నీల్ సినిమా నుంచి ఓ చిన్న గ్లింప్స్ ను ఆల్రెడీ రెడీ చేశారట. టైటిల్ ను అనౌన్స్ చేస్తూ ఓ స్పెషల్ పోస్టర్ తో పాటూ చిన్న వీడియో గ్లింప్స్ ను రిలీజ్ చేయబోతున్నారట. వార్2 సినిమా నుంచి కూడా ఎన్టీఆర్ బర్త్ డే కు సర్‌ప్రైజ్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది.

## మే 9న ఇంద్రజ, అజయ్ జంటగా నటించిన 'CM పెళ్లాం'

ప్రముఖ నటుడు అజయ్, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం CM పెళ్లాం'. రమణారెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను బీఆర్‌కే నిర్మించారు. ఈ సినిమా మే 9న విడుదల కానుంది. ఈ సినిమా ప్రెస్‌మీట్‌ను నేడు చిత్ర యూనిట్ హైదరా




బాద్‌లో నిర్వహించింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ.. "ఎమ్మెల్యే.. సీఎం అవుతాడు. ఎలక్షన్లు రాగానే ఎమ్మెల్యేగా కంటెస్ట్ చేసే వ్యక్తే కాకుండా ఆయన సతీమణి ఓట్లు అడగడం తెలిసిందే. కానీ గెలిచాక ఎంతమంది తమ ఇంటికి వచ్చిన ఓటర్లను కలుస్తున్నారు? సినిమా ద్వారా ఈ ప్రశ్నను నేను అడుగుతున్నా. కనీసం ఈ సినిమా తర్వాత అయినా అది ప్రారంభమవుతుందని నేను ఆశిస్తున్నా. ఎమ్మెల్యే కాస్త బిజీగా ఉండి బయట తిరుగుతున్న సమయంలో ఇంటికి పెద్ద సంఖ్యలో తమ సమస్యల పరిష్కారానికి వచ్చిన వ్యక్తులను ఎమ్మెల్యే పెళ్లాం ఒక రెండు లేదంటే మూడు గంటల పాటు కలిస్తే చాలా మార్పులొస్తాయని నమ్మాను. ఏదో చేయాల్సిన అవసరం లేదు కానీ కలిస్తే చాలు మార్పొస్తుందని ఈ సినిమాలో చూపించా. ఇక యంగ్‌స్టర్స్ గురించి కూడా ఈ సినిమాలో చూపించాను. గత ప్రెస్‌మీట్‌లో నేను పాటలో 'హైడ్రాబాడ్ సిటీ' అన్నానని కాంట్రవర్సీ చేశారు. నేను అన్నది హైదరాబాద్ బ్యాడ్ అని కాదు. సీఎం రేవంత్ రెడ్డి 'హైడ్రా'అనేది బయట పెట్టారు. అది సక్సెస్ అయితే వర్షాలొచ్చినప్పుడు సిటీ మునిగిపోకుండా ఉంటుంది. మొన్న వైరస్ టైంలో మాస్క్ చూశాం. ఇప్పుడు రాజకీయ వ్యవస్థలో వైరస్ వ్యాధి కన్నా మించింది బురీతు. మీడియా ముందుకు వచ్చి రాజకీయ నాయకులు బురీతులు మాట్లాడకూడదన్న పాయింట్‌ను ఈ సినిమా ద్వారా బయటపెడుతున్నా. గవర్నమెంట్ జీవోలను ఆపిన హైకోర్టు.



ప్రముఖ నటి సమంత నిర్మాతగా ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద నిర్మిస్తున్న చిత్రం 'శుభం'. ఈ సినిమాకు ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీకి వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు సమంత మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..

నటిగా ఓ శుక్రవారం ఎలా ఉంటుందో నాకు అనుభవం ఉంది. కానీ నిర్మాతగా ఇది నాకు మొదటి శుక్రవారం. ఎంతో నర్వెస్‌గా ఉన్నాను. నిర్మాతకు ఎన్ని కష్టాలు ఉంటాయో నాకు

## 'శుభం'కి మంచి డేట్ దొరికింది.. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం



ఇప్పుడు అర్థం అవుతోంది. గత వారం రోజులుగా నిద్రలేని రాత్రులే గడుపుతున్నాను. పోస్ట్ ప్రొడక్షన్ టీం, మిక్సింగ్ టీం, ఎడిటింగ్ ఇలా అందరూ నిద్ర లేకుండా పని చేస్తున్నారు. నాకు నా టీం మీద మరింత గౌరవం పెరిగింది. 'శుభం' చిత్రం చాలా బాగా వచ్చింది. మంచి కథ. సినిమాపై నాకు చాలా నమ్మకం ఉంది.

నటిగా నేను ఎంతో చూశాను. ఎంతో అభిమానం లభించింది. కానీ ఇంకా ఏదో చేయాలనే తపన, కోరిక మాత్రం ఉంటూ వచ్చింది. నేను తీసుకున్న ఆ బ్రేక్ టైంలో చాలా ఆలోచించాను. హీరోయిన్‌గా నేను ఏ సినిమాలు చేయలేకపోయాను. అసలు ఇక సినిమాల్లో నటిస్తానో కూడా తెలియని సమయంలో నిర్మాతగా మారాలనే ఆలోచన వచ్చింది. నటించకపోతేనేం సినిమాలు నిర్మించొచ్చు కదా అని అనుకున్నాను. కెరీర్ మొదలు పెట్టి దాదాపు 15 ఏళ్లు అయింది. నాకు ఇంత అనుభవం ఉంది కదా అని ప్రొడక్షన్ కంపెనీ స్టార్ట్ చేశాను. ఎలాంటి హడావిడి లేకుండా సినిమాను ప్రారంభించాం. 8 నెలల్లోనే చిత్రాన్ని పూర్తి చేశాం. ఇప్పుడు ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తున్నాం.

'శుభం' అనే టైటిల్ పెట్టడానికి కారణం ఉంది. ఈ చిత్రంలో ఎక్కువగా సీరియల్ గురించి ఉంటుంది.. ఆ సీరియల్‌లో శుభం కార్డ్ ఎప్పుడు పడుతుందా? అని అంతా ఎదురుచూస్తుంటారు. అందుకే ఆ టైటిల్ పెట్టాం. ఇక నా ప్రొడక్షన్ కంపెనీకి ట్రా లా లా అని పెట్టడానికి కూడా కారణం ఉంది. చిన్నప్పుడు 'బ్రౌన్ గర్ల్ ఇన్ ది రెయిన్' అనే పద్యం ఉండేది. అందుకే ట్రా లా లా అని పెట్టాం.

గౌతమ్ మీనన్ గారు నాకు మొదటి ఛాన్స్ ఇచ్చారు. ఆయన తల్చుకుంటే ఆ టైంలో ఏ టాప్ హీరోయిన్ అయినా నటించేవారు. కానీ ఆయన నాలాంటి కొత్త వారికి అవకాశం ఇచ్చారు. నేను కూడా నిర్మాతగా కొత్త వారిని ఎంకరేజ్ చేయాలనే లక్ష్యంతోనే ఉన్నాను.

ఎన్నో కలలు కంటూ సినిమా పరిశ్రమలోకి వస్తారు. మా చిత్రం కోసం శ్రియా, శ్రావణి, షాలినీలు ఎంతో కష్టపడ్డారు. నా సినిమాలో నటించిన వారందరినీ చూస్తే నా పాత రోజులన్నీ గుర్తుకు వచ్చాయి.



## 'కాంత' నుంచి భాగ్యశ్రీ బోర్సే క్లాసిక్ బర్త్ డే పోస్టర్



దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ మూవీ'కాంత' అద్భుతమైన స్టార్ కాస్ట్, ఇంట్రస్టింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టిస్తూనే ఉంది. లీడ్ పెయిర్ దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సేల స్టన్నింగ్ ఫస్ట్ లుక్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. హీరోయిన్ భాగ్యశ్రీ బర్త్డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ని రిలీజ్ చేశారు. భాగ్యశ్రీని క్లాసిక్ లుక్ లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తారు. కాంత గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో మస్ట్ వాచ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. సినిమా విడుదల తేదీని త్వరలో అనౌన్స్ చేయనున్నారు.

## # సింగిల్ సమ్మర్ రొమాంటిక్ కామెడీ ఆఫ్ ద ఇయర్

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ చసింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. #సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ కేతిక శర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు ? గీతా ఆర్ట్స్ లో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?

గీతాఆర్ట్స్ సంస్థలో వర్క్ చేయాలని ఎప్పటినుంచో నా కోరిక. అల్లు అరవింద్ ఒక సినిమాని ప్రజెంట్ చేస్తుం టారంటే కచ్చితంగా ఆ సినిమాలో అద్భుతమైనటువంటి కంటెంట్ ఉంటుంది. ఈ సినిమా గురించి నాకు కాల్ వచ్చినప్పుడు ఫైనల్‌గా గీత ఆర్ట్స్‌లో వర్క్ చేస్తున్నాననే ఆనందం కలిగింది. కథ విన్నప్పుడు చాలా ఎం జాయ్ చేశాను. ఇది వెరీ ఫన్ ఫిల్డ్ ఫిలిం. పర్ఫెక్ట్ స్టార్ కాస్ట్ తో వస్తున్న వెరీగుడ్ ఎంటర్‌టైనర్.

ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?

ఈ సినిమాలో పూర్వా అనే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను వెరీ ఇండిపెండెంట్, ప్రాక్టికల్ గర్ల్. ఈ కథలో ఎమోషన్ నా క్యారెక్టర్ ద్వారానే వస్తుంది. కొన్ని సీరియస్ ఎలిమెంట్స్ ఉన్నప్పటికీ ఇది అవుట్ అండ్ అవుట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్. ఈ సినిమా లవ్ స్టోరీ కూడా చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. నా క్యారెక్టర్ వెరీ రిలేటబుల్ గా ఉంటుంది.

శ్రీ విష్ణుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

శ్రీ విష్ణు వండర్‌ఫుల్ పర్సన్ చాలా సింపుల్, చాలా హంబుల్‌గా ఉంటారు. యాక్టింగ్ లో కూడా చాలా సపోర్ట్ చేశారు. శ్రీ విష్ణు కామెడీ టైమింగ్ చాలా యూనిక్‌గా ఉంటుంది. ఆయన స్పాట్లో డైలాగ్స్ ఇంప్రవైజ్ చేసే స్తుంటారు. ఆయన పర్ఫార్మెన్స్ చాలా స్పాంటేనియస్‌గా ఉంటుంది. ఆయనతో వర్క్ చేయడం రియల్లీ గ్రేట్ ఎక్స్‌పీరియన్స్.

ఇవానాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

ఇవానా వెరీ బ్యూటిఫుల్ అండ్ గర్ల్. ఆన్ స్క్రీన్ లో మా మధ్య ఒకటి రెండు సీన్స్ ఉన్నాయి. అయితే ఆఫ్ స్క్రీన్ లో మేము చాలా మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తను చాలా పాజిటివ్ పర్సన్.

రాబిన్ వుడ్ లో మీరు చేసిన అదిదా సర్‌ప్రైజ్ పాట వైరల్ అయింది.. మరి ఇందులో అలాంటి డాన్స్ నెంబరు ఉందా ?

అదిదా సర్‌ప్రైజ్ పాట వైరల్ కావడం చాలా హ్యాపీనెస్ ని ఇచ్చింది. సింగిల్ లో అలాంటి డాన్సింగ్ నెంబర్ ఏమీ లేదు. ఇది అవుట్ అండ్ అవుట్ ఫన్ ఫిల్డ్ ఎంటర్‌టైనర్. వెల్ ప్యాకెజ్ సూపర్ ఎంటర్‌టైనింగ్ ఫిలిం. సినిమా చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.